అమెరికా వృద్ధికి ట్రంప్ దెబ్బ

- ఈ ఏడాది 1.6 శాతమే
- టారిఫ్‌లతో జిడిపి పతనమే..!
- ప్రపంచ పురోగతిపైనా ప్రభావం
- ఒఇసిడి రిపోర్ట్ 3

PRAJASAKTI Regd.No. 15795/68

ప్రజాశక్తి

సిటీ

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 302 | విజయవాడ, బుధవారం 4 జూన్ 2025 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Wednesday 4 June 2025 | Rs

ఆర్‌సిబికి ఐపిఎల్ కిరీటం

- 18ఏళ్ల నిరీక్షణకు తెర
- ఫైనల్లో పంజాబ్‌పై 6 పరుగుల తేడాతో గెలుపు 8

పహల్గాం అనంతర పరిణామాలపై

తక్షణమే పార్లమెంటు

మోడీకి 16 ప్రతిపక్ష పార్టీల నేతల లేఖ

ప్రజలను చీకటిలో ఉంచొద్దని విజ్ఞప్తి

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఇండియా బ్లాక్ నేతలు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

పహల్గాంలో ఉగ్రవాదుల దాడి, అనంతర పరిణామాలపై పూర్తిస్థాయిలో చర్చించేందుకు తక్షణమే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించాలని ఇండియా బ్లాక్ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ బ్లాక్‌లోని 16 ప్రతిపక్ష పార్టీల నేతలు ప్రధనమంత్రి నరేంద్రమోడీకి మంగళవారం లేఖ రాశారు. అంతకుముందు ప్రత్యేకంగా సమావేశమైన ఇండియా బ్లాక్ నేతలు మీడియా సమావేశంలో దేశ ప్రజలను చీకటిలో ఉంచొద్దని కేంద్రాన్ని కోరారు.

లేఖలో ఏముంది?

'తక్షణమే పార్లమెంటు ప్రత్యేక సమావేశం జరపాలన్నది మా సమిష్టి డిమాండ్, దీనిని అత్యవసరమైన అభ్యర్ధనగా పరిగణించాలని మేం మరోసారి కోరుతున్నాం. పహల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడి, పూంచ్, ఉరి, రాజౌరిలలో చోటుచేసుకున్న పౌరుల హత్యలు. కాల్పుల విరమణ ప్రకటన, జాతీయ భద్రత, కేంద్రం అనుసరిస్తున్న విదేశీ విధాంగ విధానం, దేశంపై అది చూపతున్న తీవ్ర ప్రభావం తదితర అంశాలపై తీవ్రమైన సందేహాలు ఉన్నాయి. ఉగ్రదాడి అనంతరం చోటుచేసుకున్న పరిణామాలపై అంతర్జాతీయ సమాజంతో చర్చించడానికి, మన దేశ వైఖరిని వివరించడానికి మేం మద్దతు ఇచ్చాం. కానీ, ప్రభుత్వం పార్లమెంటును విస్మరిస్తోంది. దేశ ప్రజలను, వారు ఎన్నుకున్న ప్రతినిధులను చీకటిలో ఉంచింది. ఇది, ప్రజాస్వామ్య వ్యవస్థకు మంచిది కాదు. అఖిలపక్ష ప్రతినిధులు విదేశాల నుండి వచ్చిన వెంటనే ప్రత్యేక పార్లమెంటు సమా వేశాన్ని నిర్వహించాలి. అన్ని విషయాలను చర్చిం చాలని మేం కోరుతున్నాం. దీనికి మీరు సానుకూలంగా, సత్వరమే స్పందిస్తారని విశ్వసిస్తున్నాం' అని ప్రతిపక్ష నేతలు లేఖలో పేర్కొన్నారు.

ఎవరెవరు సంతకాలు చేశారు?

ప్రధానమంత్రికి రాసిన ఈ లేఖలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా, కె.సివేణు గోపాల్ (కాంగ్రెస్), అఖిలేష్ యాదవ్ (ఎస్పి), అభిషేక్ బెనర్జీ (టిఎంసి), టి.ఆర్ బాలు (డిఎంకె), కె.రాధాకృష్ణన్ (సిపిఎం), అరవింద్ గణపతి సావంత్ (శివసేన-ఠాక్రే), అభయ్ కుమార్ సిన్హా (ఆర్‌జెడి), మియాన్ అల్తాఫ్ అహ్మద్ (నేషనల్ కాన్ఫరెన్స్), ఇటి మహ్మద్ బషీర్ (ఐయుఎంఎల్), కె.సుబ్బరాయన్ (సిపిఐ), ఎన్.కె ప్రేమచంద్రన్ (ఆర్‌ఎస్‌పి), జోబా మాఝీ, విజయ్ కుమార్ హన్స్‌దక్ (జెఎంఎం), తిరుమావళవన్ (విసికె), కె.ఫ్రాన్సిస్ జార్జ్ (కేరళ కాంగ్రెస్), దురై వైకో (ఎండిఎంకె), రాజా రామ్ సింగ్ (సిపిఐ(ఎంఎల్) ఎల్) తదితరులు సంతకాలు చేశారు.

మైనర్ పోర్టులుగా ఫిషింగ్ హార్బర్లు

సిఎం చంద్రబాబు ఆదేశం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలోని ఫిషింగ్ హార్బర్లను మైనర్ పోర్టులుగా మార్చే అంశాన్ని పరిశీలించాలని అధికారులను సిఎం చంద్రబాబు ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పోర్టులు, వాటి అభివృద్ధి తదితర అంశాలపై ఆయన ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఫిషింగ్ హార్బర్ల అంశాన్ని ప్రస్తావించారు. జువ్వలదిన్నె నిజాంపట్నం, ఉప్పాడ హార్బర్ల మొదటి దశ పూర్తిచేయాలని చెప్పారు. అదేసమయంలో ఫిషింగ్ హార్బర్లను మైనరు పోర్టులుగా అభివృద్ధి చేసే అంశాన్ని కూడా పరిశీలించాలన్నారు. రాష్ట్రంలో పోర్టులు, ఫిషింగ్ హార్బర్లు 20కి తగ్గకుండా చూడాలని చెప్పారు. వచ్చే ఏడాదికి నాలుగు పోర్టులు, నాలుగు పిషింగ్ హార్బర్లను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలోనే ఎయిర్‌పోర్టుల అంశాన్ని కూడా ప్రస్తావించిన సిఎం కొత్తగా నిర్మించతలపెట్టిన కుప్పం, దగదర్తి, అమరావతి, శ్రీకాకుళం ఎయిర్‌పోర్టుల నిర్మాణం ముందుగా చేపట్టాలని నిర్దేశించారు. రాష్ట్రంలో 14 ఎయిర్‌పోర్టులు ఉండేలా చూడాలని చెప్పారు. ట్రాఫిక్ రద్దీకి అనుగుణంగా రాష్ట్ర రహదారుల విస్తరణ చేపట్టాలని, వాటిని జాతీయ రహదారులతో అనుసంధానించడంతో పాటు పిపిపి విధానంలో అభివృద్ధి చేయాలన్నారు. త్వరలో ఎపి లాజిస్టిక్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో టూరిజం అభివృద్ధికి హెలీ పోర్టుల ఏర్పాటుకు ప్రణాళిక రూపొందించాలన్నారు. మచిలీపట్నం పోర్టు పనులు వచ్చే ఏడాది నవంబరు నాటికి పూర్తికానున్నాయని అధికారులు సిఎంకు వివరించారు. రామాయపట్నం పోర్టు మొదటిదశ పనులు 63.89, మూలపేట 46.59, కాకినాడ గేట్ పోర్టు పనులు 29.92 శాతం పూర్తయ్యాయని అధికారులు సిఎంకు తెలిపారు.

'బనకచర్ల'ను బహిరంగపర్చండి

- **సిపిఎం డిమాండ్**

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

బనకచర్ల ప్రాజెక్టు పూర్తి వివరాలు బహిరంగ పర్చాలని సిపిఎం డిమాండ్ చేసింది ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో పోలవరం-బనకచర్ల ప్రాజెక్టును స్వీయ ఆర్థిక ప్రాజెక్టుగా ముఖ్యమంత్రి చెప్పినట్లు అధికారులు ప్రకటించారని, దీని అర్థం ఏమిటో చెప్పాలని కోరారు. ఇది ఎలా అమలవు తుంది, ప్రజలపై భారాలు వేస్తారా? తదితర పూర్తి వివరాలు బహిరంగ పర్చాలని కోరారు. ఆచరణ సాధ్యం కాని ఈ భారీ ప్రాజెక్టు చుట్టూ తిప్పి తక్షణం పూర్తి చేసుకోగలిగిన వెనుకబడిన ప్రాంతాలకు ఉపయోగపడే నీటి ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేయడం తగునా? అని ప్రశ్నించారు. వెనుక బడిన ప్రాంతాల ప్రాజెక్టులకు తక్షణం నిధులు కేటాయించి పూర్తి చేసేటట్లు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రీకరించి పనిచేయాలని సూచించారు.

కొట్టే హక్కు ఎవరిచ్చారు?

- **పోలీసుల దాడి బాధిత కుటుంబాలకు జగన్ పరామర్శ**

ప్రజాశక్తి - తెనాలి

కేసులో నిందితులను తేల్చాల్సింది కోర్టులని, వారిపై దాడి చేసే హక్కు పోలీసులకు ఎవరిచ్చారని ప్రభుత్వాన్ని వైసిపి అధినేత, మాజీ సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రశ్నించారు. సిఎం చంద్రబాబుపై 24 కేసులున్నాయని, అలాగని ఆయనను నడిరోడ్డుపై తన్నటం ధర్మమేనా అంటూ పోలీసుల తీరుపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. గుంటూరు జిల్లా తెనాలిలో ముగ్గురు యువకులను రోడ్డుపై పోలీసులు బహిరంగంగా కొట్టడాన్ని నిరసిస్తూ, బాధితులైన స్థానిక ఐతానగర్‌లో చేబ్రోలు జాన్‌విక్టర్, దోమ రాకేష్ కుటుంబాలను పరామర్శించారు. అనంతరం విలేకరులతో జగన్ మాట్లాడుతూ.. 25, 26, 27 తేదీల్లో యువకులను పోలీసులు కస్టడీలో వేధించారన్నారు. వారి కుటుంబాల పరువు దిగజారేంతగా నడిరోడ్డుపై రెండు ప్రాంతాల్లో త్రీ టౌన్, టూ టౌన్ సిఐలు దాడి చేసి, కోర్టుకు అప్పగిం చారని చెప్పారు. బాధితుల్లో ఇద్దరు యువకులు దళితులు కాగా, మరొకరు మైనారిటీకి చెందిన వారని తెలిపారు. ప్రభుత్వమే పోలీసులను అడ్డుపెట్టుకొని హింసలకు పాల్పడుతోందని ఆరోపించారు.

సుప్రీం తీర్పుతో దిగివచ్చిన తమిళనాడు గవర్నర్

- **స్థానిక సంస్థల్లో నామినేటెడ్ సభ్యులుగా వికలాంగులు బిల్లుకు ఆమోదముద్ర 7**

తుని కేసులో అప్పీల్ లేదు : ప్రభుత్వం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కాపు రిజర్వేషన్ల ఉద్యమ సమయంలో తుని వద్ద రత్నాచల్ ఎక్స్‌ప్రెస్‌కు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పుపెట్టిన కేసులో తిరిగి అప్పీల్‌కు వెళ్లడం లేదని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత నిచ్చింది. 2016 జనవరి 31న జరిగిన ఈ ఘటనపై కేసును 2023 మే1న విజయవాడ రైల్వే కోర్టు కొట్టి వేసింది. దీనిపై అప్పీల్‌కు వెళ్లాలని ఆదేశిస్తూ హోంశాఖ సోమవారం జారీచేసిన ఉత్తర్వులు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయంకావడంతో ఆ ఉత్తర్వులను వెనక్కి తీసుకుంటూ, హోంశాఖ మంగళవారం జిఒ ఆర్‌టి నెంబరు 869ని విడుదల చేసింది. ప్రభుత్వానికి తెలియకుండా అప్పీల్ ఉత్తర్వులు వచ్చాయని, ఆ వ్యవహారంలో ఎవరున్నారో విచారణ జరిపిస్తున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి.



ఎంట్రప్రెన్యూర్లుగా వీర నారీమణులు

- బ్రిగేడియర్ వెంకటరెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వీర రత్న ఫౌండేషన్ సహకారంతో వీర నారీమణులను మహిళా ఎంట్రప్రెన్యూర్లుగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర సైనిక్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ డైరెక్టర్ బ్రిగేడియర్ వి వెంకటరెడ్డి తెలిపారు. సైనిక్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యాన వీర నారీమణులకు అవగాహన కార్యక్రమాన్ని విజయవాడలోని ఒక హోటల్‌లో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ.. దేశ రక్షణలో వీరమరణం పొందిన సైనిక కుటుంబాల్లోని మహిళలే వీర నారీమణులని, వారిలో చైతన్యం తీసుకురావడంతోపాటు వారి కుటుంబాలకు ఆదరణ కల్పించడమే ఈ కార్యక్రమం ఉద్దేశమన్నారు. ఇందుకు కర్ణాటకలో ఏర్పాటుచేసిన వీర రత్న ఫౌండేషన్ కృషి చేస్తుందని తెలిపారు. దేశ రక్షణ కోసం ప్రాణాలర్పించిన సైనికులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.50 లక్షల ఆర్థిక సహాయం, 300 గజాల ఇంటి స్థలం, రెండున్నర ఎకరాల మాగాణి లేనిపక్షంలో ఐదు ఎకరాల మెట్ట భూమి ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కుటుంబాల నుంచి మహిళా పోలీసులుగా 25 నుంచి 35 ఏళ్ల వయసున్న వీర నారీమణులకు అవకాశాలు కల్పించారన్నారు. వీర రత్న ఫౌండేషన్ సిఇఒ అర్చన చక్రవర్తి మాట్లాడుతూ.. దేశ వ్యాప్తంగా ఫౌండేషన్ సేవలు విస్తరించాలని ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. మరణించిన సైనికుల కుటుంబాల్లోని పిల్లల చదువు, ఆరోగ్యం, తదితర విషయాల్లో సేవలను అందిస్తున్నట్లు చెప్పారు.

గీత కార్మికుడి మృతిపై దర్యాప్తు

ప్రజాశక్తి - కలిగిరి (నెల్లూరు జిల్లా)

ఫైనాన్స్ సంస్థ ప్రతినిధుల వేధింపులు తాళలేక నెల్లూరు జిల్లా కలిగిరి మండలంలో కల్లుగీత కార్మికుడు మృతి చెందిన ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సంఘటనపై వివరాలు సేకరించి పోలీసులు కేసు నమోదు చేశారు. వారు తెలిపిన వివరాల మేరకు... బొట్టువారిపాలెం గ్రామానికి చెందిన కొమరం రత్తయ్య (35) అవసరాల నిమిత్తం ఫైవ్ స్టార్ ఫైనాన్స్ సంస్థ నుండి రుణం తీసుకున్నారు. గత రెండు నెలలుగా ఆర్థిక ఇబ్బందుల కారణంగా వాయిదా చెల్లించలేకపోయారు. దీంతో ఫైనాన్స్ నిర్వాహకులు వారి ఇంటి గోడలపై నలుపు రంగుతో లోన్ ఉందని రాసి అవమానపరిచారు. ఈ చర్యతో మనస్తాపానికి గురైన రత్తయ్య ఓ మహిళ వద్ద రూ.ఆరు వేలు అప్పుగా తీసుకొని ఫైనాన్స్ సంస్థకు చెల్లించారు. అయినా, ఫైనాన్స్ నిర్వాహకులు వేధిస్తుండడంతో ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. ఆయనకు భార్య మాధురి, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుని భార్యకు మతిస్థిమితం లేకపోవడంతో ఇద్దరు పిల్లలతో ఆ కుటుంబం రోడ్డునపడింది.

ప్రాణం పోయేలా ఉంది.. బెయిల్ ఇవ్వండి

- వల్లభనేని వంశీ పిటీషన్

ప్రజాశక్తి-అమరావతి

జైలులో తన ఆరోగ్యం బాగా క్షీణించిన కారణంగా బెయిల్ ఇవ్వాలంటూ మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. వ్యక్తిగత వైద్యులు సూచించిన ఆస్పత్రిలో వైద్య సాయం పొందేందుకు వీలుగా మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కోరారు. లేకపోతే తన ప్రాణాలకు ముప్పు ఏర్పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల హైకోర్టు, తనకు విజయవాడ, ఆయుష్ ఆస్పత్రిలో చికిత్సను అందించాలని ఆదేశించిందని, ఆరోగ్య నివేదిక ఈ నెల 5న ఇవ్వాలని ఆదేశించిందని, అయితే పోలీసులు ఒత్తిడి చేసి తనను ఆస్పత్రి నుంచి డిశ్చార్చి చేసేశారని తెలిపారు. వైద్య పరీక్షలు చేయాలని కుటుంబ సభ్యులు కోరినప్పటికీ తనకు ఎలాంటి వైద్య పరీక్షలు నిర్వహించలేదని అన్నారు. గత 110 రోజులుగా జైల్లో ఉండటం వల్ల అరోగ్యం దారుణంగా క్షీణించిందన్నారు. బెయిల్ ఇచ్చి వైద్యం చేయించుకునేందుకు వీలు కల్పించాలన్న పిటిషన్‌ను హైకోర్టు ఈ నెల 5న విచారణ చేయనుంది.

గజమాల దెబ్బను రాయిదాడిగా చిత్రీకరించారు

- జగన్‌పై దాడి ఘటనపై ఎబి వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి - విజయవాడ

గజమాల దెబ్బను జగన్‌పై రాయిదాడిగా చిత్రీకరించారని రిటైర్డ్ డిజి ఎబి.వెంకటేశ్వరరావు విమర్శించారు. గత ఎన్నికల ప్రచార సమయంలో మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధినేత వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిపై జరిగిన గులకరాయి దాడి కేసును ఎదుర్కొంటున్న బాధితుడు వడ్డెర సతీష్, అతని కుటుంబాన్ని ఎబి వెంకటేశ్వరరావు పరామర్శించారు. విజయవాడ సింగ్‌నగర్ డాబాకొట్లు సెంటర్‌లో ఉన్న వారి నివాసానికి ఆయన మంగళవారం వెళ్లారు. ఈ సందర్భంగా ఎబి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. గజమాల వేసినప్పుడు తగిలిన దెబ్బను జగన్‌మోహన్‌రెడ్డి అప్పటికప్పుడు రాయి దాడిగా చిత్రీకరించి రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకున్నారని విమర్శించారు. ఈ కేసులో బలహీనుడైన సతీష్‌ను బలి చేశారని, 45 రోజులు జైల్లో పెట్టి థర్డ్ డిగ్రీ ప్రయోగించారని తెలిపారు. "ఒక వడ్డెర కులస్తుడి జీవితాన్ని, అతడి కుటుంబాన్ని నాశనం చేశారు. ఇవాళ్టికీ ఈ కేసులో ఎలాంటి పురోగతి లేదు. బాధితుడికి రూ.2 లక్షలు ఇస్తామని మభ్యపెట్టారు, సతీష్ నేటికీ చేత్తో అన్నం తినలేని పరిస్థితిలో ఉన్నాడు' అని అన్నారు. మనుషుల జీవితాలను తొక్కుకుంటూ రాజకీయాలు చేసే వ్యక్తి జగన్‌మోహన్‌రెడ్డి అని విమర్శించారు. అక్రమ కేసు పెట్టి సతీష్‌ను హింసించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని, తక్షణమే కేసును మూసివేయాలని డిమాండ్ చేశారు. బెయిల్ బాండ్స్ రద్దు చేసి కట్టిన డబ్బులు తిరిగి ఇవ్వాలని, ప్రభుత్వం బాధితుడికి నష్టపరిహారం చెల్లించాలని కోరారు.

యోగాకు మంచి స్పందన

- 7న రాష్ట్ర వ్యాప్తంగా అవగాహన ర్యాలీలు
- 14న లక్ష ప్రాంతాల్లో యోగా ప్రాక్టీస్
- సమీక్షలో సిఎం చంద్రబాబు

ప్రధాని పర్యటన ఏర్పాట్లపై అధికారులతో సమీక్షిస్తున్న సిఎం చంద్రబాబు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఈ నెల 21న నిర్వహించనున్న అంతర్జాతీయ యోగా డే కార్యక్రమానికి ప్రజల నుంచి వస్తున్న స్పందన ఎంతో ఉత్సాహాన్నిస్తోందని సిఎం చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు జరిగిన రిజిస్ట్రేషన్లు, జిల్లాల్లో జరుగుతున్న యోగా సాధన కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం సంతృప్తికరంగా ఉందన్నారు. ఈ నెల 21న విశాఖకు ప్రధాని వస్తున్న సందర్భంగా ఏర్పాట్లు, ట్రాఫిక్ పరిస్థితిపై సిఎం ఉండవల్లిలోని క్యాంప్ కార్యాలయంలో మంగళవారం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ.. 21న విశాఖలో 5 లక్షల మంది పాల్గొనేందుకు అవసరమైన ఏర్పాట్లు పక్కాగా జరగాలన్నారు. ట్రాఫిక్ పరంగా ఆంక్షలు ఉంటాయని, వీటిని దృష్టిలో పెట్టుకుని ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. అన్ని ప్రాంతాల నుంచి ప్రజలు యోగా డే కార్యక్రమానికి వస్తారని, ఎవరు ఎటు వెళ్ళాలి, ఎక్కడ కార్యక్రమంలో పాల్గొనాలనే విషయంలో ముందుగానే గైడ్ చేయాలని అధికారులకు సూచించారు. ట్రాఫిక్ సహా ఎటువంటి ఇబ్బంది రాకూడదని, అందరూ నిర్దేశించిన ప్రాంతానికి సమయానికి చేరుకునేలా చూడాలన్నారు. యోగా డే కంటే ముందుగా రెండు సార్లు రాష్ట్ర స్థాయిలో భారీగా ఫ్రీ ఈవెంట్ కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. 7న ప్రతి గ్రామం, ప్రతి ప్రాంతంలో యోగా డే అవగాహన ర్యాలీలు నిర్వహించాలని, 14న రాష్ట్ర వ్యాప్తంగా లక్ష ప్రాంతాల్లో యోగా ప్రాక్టీస్ చేస్తారన్నారు. ప్రతి విద్యాసంస్థతోపాటు అవకాశం ఉన్న అన్ని సంస్థలు, తీర ప్రాంతాల్లో 14న యోగా నిర్వహించి 21న యోగా డేకు ప్రజలను సిద్ధం చేయాలన్నారు.

వైద్యారోగ్యశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎమ్‌టి కృష్ణబాబు మాట్లాడుతూ.. విశాఖలో జరిగే కార్యక్రమంలో పెద్దయెత్తున విద్యార్థులు, మహిళలు, డ్వాక్రా సంఘాలు, సామాన్య ప్రజలు పాల్గొంటున్నారని ముఖ్యమంత్రికి వివరించారు. యోగాకు సంబంధించి రెండు కోట్ల మందికి రిజిస్ట్రేషన్స్ చేయాలని లక్ష్యంగా పెట్టుకోగా, ఇప్పటి వరకు 1.77 కోట్ల మంది రిజిస్ట్రేషన్లు చేసుకున్నారన్నారు. ప్రతి గ్రామం నుంచి యోగాలో పాల్గొనేందుకు రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయన్నారు. యోగా కార్యక్రమంలో మూడు రోజులు పాల్గొనే వారికి సర్టిఫికెట్లు ఇస్తున్నట్లు తెలిపారు.

ఇప్పటి వరకు యోగా డే నిర్వహణకు తీసుకుంటున్న చర్యలను ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. అధికారుల చర్యల పట్ల సిఎం చంద్రబాబు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ నెల 21న విశాఖలో వర్షం వచ్చినా ఇబ్బంది లేకుండా చేసేందుకు జర్మన్ హ్యాంగర్లతో మరో వేదిక సిద్ధం చేసినట్లు అధికారులు వివరించారు. ఈ సమీక్షలో మంత్రులు నారా లోకేష్, కందుల దుర్గేష్, వంగలపూడి అనిత, డోలా బాలవీరాంజనేయస్వామి, సత్యకుమార్ యాదవ్, సిఎస్ విజయానంద్, డిజిపి హరీష్‌కుమార్ గుప్తా హాజరయ్యారు

వక్ఫ్ చట్ట సవరణను రద్దు చేయాలని నిరసన ప్రదర్శన చేపట్టిన మహిళలు

వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలంటూ మహిళల నిరసన

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

వక్ఫ్ భూములను బడా పెట్టుబడిదారులకు కట్టబెట్టాలన్న ఉద్దేశంతోనే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వక్ఫ్ సవరణ చట్టాన్ని తీసుకొచ్చిందని ముస్లిం పర్సనల్ లా బోర్డు, జాయింట్ యాక్షన్ కమిటీ తీవ్రంగా విమర్శించింది. వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ముస్లిం పర్సనల్ లా బోర్డు, జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యాన కర్నూలు మెరీడియన్ ఫంక్షన్ హాల్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు మహిళలు మంగళవారం నిరసన ప్రదర్శన చేపట్టారు. అక్కడ గాంధీ విగ్రహం ఎదుట నిరసన తెలిపి కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. అంతకు ముందు మెరీడియన్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన సభలో ముస్లిం పర్సనల్ లా బోర్డు రాష్ట్ర కమిటీ సభ్యులు జలీసా సుల్తానా యాసీన్, శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ పి.నిర్మల, డాక్టర్ కుద్దుసా, జమాతే ఇస్లామియా ఎ హింద్ జిల్లా సభ్యులు నాశిర ఖానం మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఇష్టానుసారంగా చట్టాలను చేస్తూ ప్రజలకు వ్యతిరేకంగా పరిపాలన చేస్తోందన్నారు. అందులో భాగంగానే వక్ఫ్ సవరణ చట్టాన్ని తెచ్చిందని తెలిపారు. వక్ఫ్ చట్ట సవరణ ద్వారా ముస్లిముల మత, సాంస్కృతిక, రాజకీయ, ఆర్థిక, గుర్తింపును బలహీన పరిచే అవకాశం ఉందని పేర్కొన్నారు. మైనార్టీల మతపరమైన హక్కులకు ముప్పు కలిగిస్తుందని తెలిపారు. బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ నల్ల చట్టం రద్దయ్యే వరకు ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.అలివేలు, జిల్లా నాయకులు, మహిళలు పెద్ద సం.ఖ్యలో పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ లెక్చరర్ల కాంట్రాక్టు పునరుద్ధరణ

- వేతనాలు పెంపు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో ప్రస్తుత విద్యా సంవత్సరానికి లెక్చరర్స్, వర్కుషాప్ స్టాఫ్ కాంట్రాక్టును పునరుద్ధరిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు నైపుణ్యాభివృద్ధి, శిక్షణ శాఖ కార్యదర్శి కోన శశిధర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. కాంట్రాక్టు లెక్చరర్లకు 2025 జూన్ ఒకటి నుంచి 2026 మే 21 వరకూ కాంట్రాక్టును పొడిగించారు. అదేవిధంగా చెల్లించే వేతనాన్ని రూ.54,060 నుంచి రూ.61,960 పెంచుతున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. వర్కుషాప్ స్టాఫ్ కాంట్రాక్టును 2025 జూన్ ఒకటి నుంచి 2026 ఏప్రిల్ 30 వరకూ 11 నెలల పాటు పునరుద్ధరించారు. సాంకేతిక విద్యాశాఖ సంచాలకుల ప్రతిపాదనలను పరిశీలించిన అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

మరోవైపు పిఆర్‌సి బుక్‌లో ఉన్న తప్పిదాన్ని సవరించి 309 మంది పాలిటెక్నిక్ కాంట్రాక్టు లెక్చరర్లకు ప్రభుత్వం వేతనాన్ని పెంచుతూ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల ఎపి పాలిటెక్నిక్ ఆల్ కాంట్రాక్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ హర్షం వ్యక్తం చేసింది. ఈ మేరకు అసోసియేషన్ అధ్యక్షులు ఎఆర్ గోవర్ధన్ నాయుడు, బి కృష్ణ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

సత్వరం ప్రాజెక్టులు పూర్తి

- ఆలోచనాపరులు, సామాజిక ఉద్యమకారుల సూచన
- బనకచర్లలో బొల్లాపల్లి భాగాన్ని విరమించుకోవాలని విజ్ఞప్తి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులకు నిధులు కేటాయించి వాటిని సత్వరం పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆలోచనాపరులు, సామాజిక ఉద్యమకారులు ప్రభుత్వానికి సూచించారు. మంగళవారం ఉదయం విజయవాడలో జరిగిన వీరి సమావేశంలో మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు, విశ్రాంత అధికారులు ఎ.బి.వెంకటేశ్వరరావు, బండ్ల శ్రీనివాసరావు, సాగునీటి రంగ విశ్రాంత ఇంజనీర్లు కంభంపాటి పాపారావు, ఎం.వి.కృష్ణారావు, ఎం.వెంకటేశ్వరరావు, ఎపి సమగ్రాభివృద్ధి అధ్యయన వేదిక సమన్వయకర్త టి.లక్ష్మీనారాయణ, రైతు సంఘం సీనియర్ నాయకులు వై.కేశవరావు, అధ్యక్షులు వి.కృష్ణయ్య, కెవివి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర నీటిపారుదల రంగం ఎదుర్కొంటున్న పలు సమస్యలపై ఈ సమావేశంలో చర్చించారు. అనంతరం ప్రభుత్వానికి పలు సూచనలు చేశారు. కృష్ణా జలాల్లో రాష్ట్ర వాటాను సాధించుకుని, నికర జలాల్లో హక్కులను కాపాడుకునేందుకు అవసరమైన విధంగా కోర్టులో వాదనలు వినిపించాలని ప్రభుత్వాన్ని కోరాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. గోదావరి నికర జలాల వినియోగంపై ట్రిబ్యునల్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేయడం అవసరమని ఈ సమావేశం సూచించింది.

సమావేశానికి హాజరైన ఆలోచనాపరులు, సామాజిక ఉద్యమకారులు

ఒడిస్సా, చత్తీస్‌ఘర్ రాష్ట్రాల్లో బిజెపి ప్రభుత్వం, ఎపిలో టిడిపి కూటమి ప్రభుత్వం ఉన్న నేపథ్యంలో వంశధార జలాల వివాదాలను చర్చల ద్వారా పరిష్కరించుకునేలా చూడాలని సూచించారు. కృష్ణానదిపై ఉన్న ప్రాజెక్టులకు విభజన చట్టం మిగులు జలాలపై హక్కు కలిగించిందని, దీనిని దృష్టిలో ఉంచుకుని నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులకు నిధులు కేటాయించి, సత్వరమే పూర్తి చేయాలని సూచించారు. శ్రీశైలం కుడి బ్రాంచీ కాలువ, తెలుగుగంగ, గాలేరునగరి ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలని కోరారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్, బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్ ద్వారా సహజ ప్రవాహ పద్ధతిలో నీటిని అందించేందుకు ప్రధాన కాలువలు రిజర్వాయర్లు నిర్మించారని, వాటికి పంట కాలువలు నిర్మించి నీటిని అందించాలని కోరారు. గోదావరి వరద నీటిని భారీ ఎత్తిపోతల పథకం ద్వారా అందజేస్తామనడం అభ్యంతరకరమని, దీనివల్ల కృష్ణాజలాల హక్కులకు ప్రమాదం వస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన బనకచర్ల పథకంలో బొల్లాపల్లి నుండి బనకచర్ల భాగాన్ని ప్రభుత్వం విరమించుకోవాలని, దీనివల్ల రాయలసీమ ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న తెలుగు గంగ, గాలేరు, నగరి వినియోగంలో ఉన్న శ్రీశైలం కుడి బ్రాంచీ కాలువకు తీవ్రనష్టం వాటిల్లుతుందని తెలిపారు. వైకుంఠపురం వద్ద రిజర్వాయర్ నిర్మించి కృష్ణాడెల్టా ఎన్‌ఎస్‌పి ఆయకట్టు స్థిరీకరణకు నీటిని వినియోగించుకోవాలని సూచించారు. పోలవరాన్ని గరిష్టంగా 45.72 మీటర్ల ఎత్తుకు నిర్మించాలని సూచించారు. ప్రాజెక్టు నిర్వాసితులకు పునరావాసం పథకం పూర్తి చేయాలని కోరారు. పోలవరం ఎత్తిపోతల పథకాన్ని ప్రభుత్వం తక్షణం రద్దు చేయాలని కోరారు. వంశధార ఎడమకాలువకు మరమ్మతులు చేయాలని, నేరడి ప్రాజెక్టు ఒడిస్సా అభ్యంతరంతో నిలిచిపోయిందని, రెండోదశ రెండో ఫేజ్‌ను పూర్తి చేయాలని కోరారు. నాగావళి వంశధార నదుల అనుసంధాన పథకాన్ని, అలాగే నిలిచిపోయిన ప్రాజెక్టులకు నిధులు విడుదల చేయాలని సూచించారు. రిపేర్లు చేయాల్సిన అన్ని ప్రాజెక్టులకు వెంటనే నిధులు కేటాయించి పనులు పూర్తి చేయాలని సమావేశంలో ప్రభుత్వాన్ని కోరుతూ నిర్ణయం చేశారు.

'కోవిడ్' నేపథ్యంలో సామూహిక యోగా కార్యక్రమాన్ని రద్దు చేయాలి

- ప్రజారోగ్య వేదిక డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పెరుగుతోన్న కరోనా వైరస్ కేసులను దృష్టిలో ఉంచుకుని ఈ నెల 21న విశాఖపట్నంలో జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవ సామూహిక కార్యక్రమాన్ని రద్దు చేయాలని ప్రజారోగ్య వేదిక రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు వేదిక రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎంవి రమణయ్య, టి కామేశ్వరరావు మంగళవారం లేఖ రాశారు. విశాఖపట్నంలో, దేశ వ్యాప్తంగానూ యాక్టివ్ కేసుల సంఖ్య పెరుగుతున్న సందర్భంగా సుమారు 2 లక్షల మంది పాల్గొనే అవకాశం ఉన్న ఈ కార్యక్రమం కోవిడ్-19 సూపర్ స్ప్రెడర్ ఈవెంట్‌గా మారే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. తాజాగా దేశంలో 3,961 యాక్టివ్ కేసులు ఉన్నాయని, గత 24 గంటల్లో 685 కొత్త కేసులు, 4 మరణాలు నమోదైనట్లు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ వెల్లడిచిందని తెలిపారు. లక్షలాది మరణాలకు దారి తీసిన కోవిడ్-19 రెండవ దశ నుంచి మనకు గతంలో చేదు అనుభవం ఉందని, అప్పటి సామూహిక సమావేశాలు కోవిడ్ విపత్కర పరిస్థితికి దారి తీశాయని తెలిపారు. ఎపి ఐ అండ్ పిఆర్ మంత్రి ఇటీవల ఒక ప్రకటనలో కోవిడ్ పట్ల నిర్లక్ష్యం వహించవద్దని హెచ్చరించిన విషయాన్ని గుర్తుచేశారు. కర్ణాటక ప్రభుత్వం ఇప్పటికే లక్షణాలతో ఉన్న పిల్లలను పాఠశాలలకు పంపొద్దని సూచించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, యోగా దినోత్సవ వేడుకల్లో సామూహిక సమావేశ భాగాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వర్చువల్‌గా చిన్న తరహా కార్యక్రమం నిర్వహిస్తే ప్రజారోగ్యానికి హాని కలిగించకుండా, యోగాను ప్రోత్సహించడం సాధ్యమవుతుందన్నారు. కోవిడ్-19 వ్యాప్తిని నివారించడానికి, ప్రజల్లో అవగాహన పెంచడానికి, జిల్లాలను అప్రమత్తం చేయడానికి, వ్యాధిని వ్యాప్తిని నివారించడానికి ఆస్పత్రులకు తగిన మార్గదర్శకాలిచ్చి తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు.

'ఆశా'పై హత్యాచారం కేసులో ముగ్గురికి 20 ఏళ్ల జైలుశిక్ష

ప్రజాశక్తి - గుంటూరు లీగల్

ఆశా వర్కర్‌పై సామూహిక హత్యాచారం కేసులో ముగ్గురికి 20 ఏళ్ల జైలు శిక్ష, ఒక్కొక్కరికి రూ.70 వేల చొప్పున జరిమానా విధిస్తూ గుంటూరు 5వ అదనపు జిల్లా జడ్జి నీలిమ మంగళవారం తీర్పునిచ్చారు. అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లపు కృష్ణ కథనం ప్రకారం.. పల్నాడు జిల్లా మాచర్ల మండలం అనుపు చెంచు కాలనీకి చెందిన ఆశా వర్కర్ (46) పోయిన తన సెల్‌ఫోన్‌ను వెదుకుతుండగా నాగులవరం గ్రామానికి చెందిన మందిలి ముత్తయ్యను ఫోనును కనిపెట్టడంలో సహాయం చేయాలని 2022 సెప్టెంబర్ 16న కోరారు. ముత్తయ్య వద్ద కూలి పనులు చేసే పల్నాడు జిల్లా మాచర్ల మండలంలోని బెల్లంకొండవారిపాలెం చెంచు కాలనీకి చెందిన శీలం చిన్న ఆంజనేయులు, సావిటి చిన్న అంజి, శీలం బైస్వామి కలిసి ముత్తయ్యకు మాయమాటలు చెప్పారు. తమ గ్రామానికి చెందిన శీలం వెంకన్న అనే వ్యక్తి సెల్‌ఫోన్లు బాగు చేయడం, పోయిన ఫోన్లు ఎక్కడుందో కనుక్కోవడం చేస్తుంటాడని చెప్పారు. రాత్రి 9.45కు ఆమెను వెంట తీసుకుని సేలం వెంకన్న వద్దకు వెళ్లారు. ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి ఉండటంతో తాను సహాయం చేయలేనని పోలీసులకు రిపోర్ట్ ఇవ్వమని వెంకన్న చెప్పగా ఆమె గ్రామానికి తిరుగు ప్రయాణమయ్యారు. దుండగులు ముగ్గురు ఆమెను అనుసరించి చింతగండి వాగు వద్ద అత్యాచారం చేశారు. ఘర్షణలో ఆమె మరణించారు.

మర్నాడు ఉదయం ఇంటికి చేరిన ఆమె భర్త, కుటుంబ సభ్యులు ఆమె గురించి గ్రామంలో విచారించగా దుండగులు ముగ్గురుతో కలిసి వెంకన్న వద్దకు వెళ్లారని తెలిసింది. దాంతో గ్రామస్తులు నిందితులు ముగ్గురిని పట్టుకొని నిలదీయగా వారు నేరం ఒప్పుకున్నారు. నాగార్జునసాగర్ పోలీసులకు సమాచారం అందించగా నిందితులను అదుపులోకి తీసుకున్నారు. నరసరావుపేట డివిజన్ దిశ పోలీస్ స్టేషన్ డిఎస్‌పి యు.రవిచంద్ర ఈ కేసు దర్యాప్తు చేసి కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. విచారణ అనంతరం నేరం రుజువు కావడంతో జైలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు.

నల్లబర్లీ పొగాకును ప్రభుత్వమే కొనాలి

- రైతుల ఆందోళనకు సిపిఎం మద్దతు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

నల్లబర్లీ పొగాకును కొనుగోలు చేయాలని ఈ నెల 5న గుంటూరులోని జిపిఐ కంపెనీ ఎదుట పొగాకు రైతులు చేసే ఆందోళనకు సిపిఎం సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ మేరకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సంవత్సరం నల్లబర్లీ పొగాకు వేయాలని కంపెనీలు ఊరూరా తిరిగి రైతులను ప్రోత్సహించాయని తెలిపారు. గత సంవత్సరం ధర ఇంకా రెండు, మూడు సంవత్సరాలు ఉంటుందని ప్రతినిధులు నమ్మబలికారని పేర్కొన్నారు. మిర్చి ఇతర పంటలు వద్దని మొత్తం నల్లబర్లీనే వేయాలని రైతులను ప్రేరేపించారని పేర్కొన్నారు. కొనుగోలులో మాత్రం తీవ్రంగా మోసం చేశాయని, కొనుగోలు చేయడానికే నిరాకరించాయని తెలిపారు. రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి గుంటూరు వ్యవసాయ విశ్వవిద్యాలయంలో సచివాలయంలో పలు దఫాలుగా కంపెనీల ప్రతినిధులు, రైతు సంఘాలతో చర్చలు జరిపారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కూడా పొగాకు కొనుగోలుపై సమీక్ష చేస్తూ రూ.12,500 తక్కువ లేకుండా కంపెనీలు కొనుగోలు చేసేటట్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారని అన్నారు. అనంతరం మంత్రులు పర్చూరు మండలం, మార్టురులో రైతులతో ముఖాముఖి మాట్లాడి కంపెనీలు వెంటనే కొనుగోలు చేస్తాయని చెప్పారని వివరించారు. ఆరుగురు మంత్రులతో ఏర్పాటు చేసిన గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ నిర్ణయాలు గానీ ఇరువురు మంత్రులు, పలువురు శాసనసభ్యులు చెప్పినా కంపెనీలు పొగాకు కొనుగోలు చేయకుండా ఆ సమావేశం చేసిన నిర్ణయాలకు విలువ లేకుండా చేశాయని తెలిపారు. ప్రభుత్వం కంపెనీల దయాదాక్షిణ్యాల మీద ఆధారపడినట్లు అనిపిస్తోందని పేర్కొన్నారు. పి4 పేరుతో కార్పొరేట్ కంపెనీలు పేదలను ఉద్ధరిస్తాయని ఊదరగొడుతున్న ప్రభుత్వం ఆ కంపెనీలతో పొగాకు కొనుగోలు చేయించి రైతులను ఉద్ధరించలేకపోతుందన్న విషయాన్ని గుర్తించాలని కోరారు. మార్కెట్లో రైతుల దుస్థితి చూస్తే కంపెనీలే ప్రభుత్వాన్ని నడిపిస్తున్నాయన్న అనుమానాలు కలుగక మానదని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం తగిన నిర్ణయాలు తీసుకుని నల్లబర్లీ పొగాకు పంటను కొనుగోలు చేసి రైతులను, కౌలు రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

త్వరలో 3వ విడత ఆదరణ

- మంత్రి సవిత

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వృత్తిదారులను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని, ఈ క్రమంలో 3వ విడత ఆదరణ పథకంలో అధునాతన పరికరాలు అందించనున్నట్లు బిసి, ఇడబ్ల్యూఎస్ సంక్షేమశాఖ మంత్రి ఎస్ సవిత తెలిపారు. సచివాలయంలో అన్ని జిల్లాల ఇడిలతో మంగళవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మూడో విడత ఆదరణ పథకం కింద వృత్తిదారులకు సంప్రదాయ పరికరాలకు బదులు అధునాతన పరికరాలు అందించాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ప్రాంతాల వారీ లబ్ధిదారులు ఎటువంటి పరికరాలు ఆశిస్తున్నారనే వివరాలు సేకరించాలన్నారు. ఆ వివరాలను రాష్ట్ర బిసి కార్పొరేషన్ అధికారులకు ఎప్పటికప్పుడు అందజేయాలని, వృత్తిదారులు సద్వినియోగం చేసుకునేలా ఆదరణ 3 పథకం అమలు చేయబోతున్నట్లు చెప్పారు. మహిళలకు ఆర్థిక భరోసా కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా టైలరింగ్ శిక్షణతో కుట్టు మిషన్లు అందజేస్తున్నామన్నారు. ఉచిత కుట్టు శిక్షణ పురోగతి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. కుట్టు శిక్షణకు హాజరవుతున్న మహిళలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు చెప్పారు. మహిళలు రూపొందించిన వస్త్రాలను మార్కెట్ సదుపాయం కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమశాఖ కార్యదర్శి సత్యనారాయణ, డైరెక్టర్ మల్లిఖార్జున, ఉమ్మడి జిల్లాల ఇడిలు, బిసి కార్పొరేషన్ అధికారులు పాల్గొన్నారు.

ఆనకట్టపై పనులను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తల బృందం

శ్రీశైలం ప్లంజ్‌పూల్ సమస్యపై అధ్యయనం

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్టు

శ్రీశైలం ఆనకట్టకు దిగువ భాగంలో ఉన్న ప్లంజ్‌పూల్‌లో 2009లో ఏర్పడిన గొయ్యిని మే 20న శాస్త్రవేత్తల బృందం పరిశీలించింది. తిరిగి మంగళవారం అధ్యయనం చేసింది. పూణేకు సంబంధించిన నలుగురు సభ్యులచే ఏర్పాటు చేసిన సిడబ్ల్యుపిఆర్‌సి (సెంట్రల్ వాటర్ పవర్ రీసెర్చ్‌కమిటి) బృందం నాలుగు రోజులపాటు అధ్యయనం చేసి పూర్తి స్థాయి నివేదికలను కేంద్ర ప్రభుత్వానికి ఇవ్వనుంది.

ఈ సందర్భంగా ఆనకట్ట డ్యామ్ ఎఇ శ్రీరామచంద్రమూర్తి మాట్లాడుతూ.. గతంలో నిపుణుల బృందం చేసిన సర్వే ఆధారంగా మరోమారు పూణెకు సంబంధించిన నిపుణుల బృందం డ్యామ్ పరిస్థితిపై అధ్యయనం చేస్తుందన్నారు. సాంకేతిక పరిజ్ఞాన పరికరాలతో బేతమేటికల్ సర్వే చేసి పూర్తి నివేదికను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఇవ్వనున్నట్లు వివరించారు. సర్వేను మనోహర్ సింగ్ బెస్ట్ సైంటిస్ట్(డి), విఎస్. కట్టే సైంటిస్ట్(సి), అజయ్ సోనోవనే (బి), రాఖీ రీసర్చ్ అసిస్టెంట్లతో కూడిన నిపుణుల బృందం అధ్యయనం చేస్తుందని తెలిపారు. ముందుగా ఆనకట్టపై జరుగుతున్న వార్షిక మరమ్మతుల పనులు, ఆనకట్ట గేట్లకు వేసే రబ్బర్సీలు, గ్రీజింగ్ తదితరాల పనులను నిపుణుల కమిటీ బృందం పరిశీలించింది. ప్లంజ్‌పూల్ సమస్యను పరిష్కరించే దిశలో భాగంగా సామాగ్రిని పూర్తి స్థాయిలో సమకూర్చుకునే పనిలో నిపుణుల బృందం, జల వనరుల శాఖ అధికారులు నిమగ్నమయ్యారు. నిపుణుల బృందం వెంట డ్యామ్ ఎస్ఇ శ్రీరామచంద్రమూర్తి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వేణుగోపాలరెడ్డి, డిఇ గోపాల్ నాయక్, ఎఇలు సుదర్శన్ రెడ్డి, వినోద్, మల్లికార్జున, సామ్యూల్ విజయ్ ఉన్నారు.

చింతూరులో ఆదివాసీ అమరవీరుల విగ్రహాల వద్ద నివాళి అర్పిస్తున్న జీపుజాతా బృందం

ఉద్యోగాల్లో ఆదివాసీలకు అన్యాయం

- జీపుజాతాలో కిల్లో సురేంద్ర, లోతా రామారావు

ప్రజాశక్తి - విలేకరుల యంత్రాంగం

ఉద్యోగ నియామకాల్లో ఆదివాసీలకు అన్యాయం చేయడం తగదని, షెడ్యూల్డ్ ఏరియాలో శత శాతం ఉద్యోగాలను ఆదివాసీలకే కేటాయించాలని ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు లోతా రామారావు, కిల్లో సురేంద్ర అన్నారు. మెగా డిఎస్‌సి నుంచి ఏజెన్సీ టీచర్ పోస్టులను మినహాయించాలని, ఆదివాసీ ప్రత్యేక డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ గత నెల 31న పార్వతీపురం మన్యం జిల్లా సీతంపేటలో ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యాన ప్రారంభమైన జీపు జాతా మంగళవారానికి నాలుగో రోజుకు చేరుకుంది. అల్లూరి జిల్లాలోని అడ్డతీగల, రంపచోడవరం, చింతూరు, విఆర్.పురం, కూనవరం మండలాల మీదుగా సాగుతూ రాత్రికి ఎటపాకకు చేరుకుంది. అన్నిచోట్లా ఈ యాత్రకు అపూర్వ స్పందన లభించింది. చింతూరు ప్రధాన కూడలి వద్ద అమరవీరుల సెంటర్‌లో గంటం దొర, మల్లు దొర, కొమరం భీమ్, అల్లూరి సీతారామరాజుల విగ్రహాలకు పూలమాలలు వేసి నాయకులు నివాళులర్పించారు. ఆయా చోట్ల జరిగిన సభల్లో లోతా రామారావు, కిల్లో సురేంద్ర మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీలకు నూరు శాతం ఉద్యోగ, ఉపాధ్యాయ నియామక చట్టం చేయాలని డిమాండ్ చేశారు. త్వరలో జరిగే రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో ఆదివాసీ ప్రత్యేక డిఎస్‌సిపై స్పష్టమైన ప్రకటన చేయకుంటే పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఆదివాసీ పోస్టుల విషయంలో గిరిజన శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి అసత్య ప్రచారాలు చేస్తూ మభ్యపెడుతున్నారన్నారు. ఆయా చోట్ల జరిగిన కార్యక్రమాల్లో సంఘం రాష్ట్ర నాయకులు ఎ.అశోక్, బొప్పెన కిరణ్, విఆర్.పురం ఎంపిపి కారం లక్ష్మి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్ పాల్గొన్నారు.

6న గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం రాష్ట్ర మహాసభలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం (విఆర్ఎ) 4వ రాష్ట్ర మహాసభలు ఈ నెల 6న ఉదయం 10 గంటలకు పల్నాడు జిల్లా, సత్తెనపల్లిలోని పుతుంబాక వెంకటపతి భవన్‌లో నిర్వహించనున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గట్టు వెంకన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ బందగి సాహెబ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం వారు ఒక ప్రకటన విడుదల చేశారు. విఆర్ఎల హక్కుల కోసం నిరంతరం సంఘం పోరాడుతోందని, గత వైసిపి పాలనలో విఆర్ఎలకు అనేక ఏళ్లుగా అమలవుతున్న కరువు భత్యాన్ని ఎత్తివేసిందని తెలిపారు.

విఆర్ఎల జీతాన్ని రూ.15 వేలకు పెంచుతామన్న హామీ అమలు చేయకుండా మోసం చేసిందన్నారు. ఎన్నికలకు ముందు దశలవారీ నిర్వహించిన పోరాటాల వల్ల రూ.500 డిఎని ప్రకటించిందని, కానీ డిఎను విఆర్ఎల జీతంలో కలపలేదని, దీంతో వారు పెద్దయెత్తున నష్టపోయారని పేర్కొన్నారు. టిడిపి కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత విఆర్ఎలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించకపోగా మరింత పనిభారాన్ని పెంచిందన్నారు. నిబంధనలకు విరుద్ధంగా నైట్ డ్యూటీలు, రైస్ మిల్స్, ఇసుక ర్యాంపుల వద్ద డ్యూటీలు వేసి అదనపు పనిభారం పెంచిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా విఆర్ఎలు ఈ నెల 6న జరిగే మహాసభకు పెద్దయెత్తున తరలిరావాలని నేతలు పిలుపునిచ్చారు.

ఎల్ఐసి నూతన ఎమ్‌డిగా రత్నాకర్ పట్నాయక్

హైదరాబాద్ : ప్రభుత్వ రంగంలోని దిగ్గజ బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసి) నూతన మేనేజింగ్ డైరెక్టర్‌గా రత్నాకర్ పట్నాయక్ బాధ్యతలను స్వీకరించారు. 1968లో జన్మించిన ఆయన ఎల్ఐసిలో 1990లో డైరెక్ట్ రిక్రూట్ ఆఫీసర్‌గా కేరీర్‌ను ప్రారంభించారు. ఆ తర్వాత వివిధ హోదాల్లో పని చేసిన రత్నాకర్ ఎండి కాకముందు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఉన్నారు. గడిచిన 35 ఏళ్లలో దేశంలోని అన్ని భౌగోళిక ప్రాంతాల్లో వివిధ హోదాల్లో పని చేసిన అనుభవం ఉంది.

ఉక్కు కార్మికులపై పల్లా వ్యాఖ్యలు అభ్యంతరకరం

- 450 మంది ఘోస్ట్ కార్మికులు ఎవరో చెప్పాలి ? : జెఎసి

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

స్టీల్‌ప్లాంట్ పర్మినెంటు, కాంట్రాక్టు కార్మికులపై గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అవమానకర, అభ్యంతకర వ్యాఖ్యలు చేయడాన్ని విశాఖ అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల జెఎసి తీవ్రంగా ఖండించింది. జగదాంబ వద్దగల సిఐటియు జిల్లా కార్యాలయంలో మంగళవారం జెఎసి ఆధ్వర్యాన జరిగిన మీడియా సమావేశంలో జెఎసి చైర్మన్ ఎం జగ్గునాయుడు, వైస్ చైర్మన్లు ఎం మన్మథరావు, బి నాగభూషణం, ఎన్ కనకారావు మాట్లాడారు. పల్లా శ్రీనివాసరావు స్టీల్‌ప్లాంట్ కార్మికుల అంశాలపై అవాస్తవాలు మాట్లాడి ప్రజలను పక్కదారి పట్టించి, కార్మికులను ప్రజల ముందు దోషులుగా చిత్రీకరించడాన్ని తీవ్రంగా ఖండించారు.

సమావేశంలో మాట్లాడుతున్న జగ్గునాయుడు

ప్లాంటులో 450 మంది ఘోస్ట్ ఎంప్లాయీస్ సంతకాలు పెట్టి, పనులు చేయకుండా లక్షల జీతాలు తీసుకుంటున్నారని ఎమ్మెల్యే అనడం కార్మికులను అవమానించడమేనని అన్నారు. ఇదే వాస్తవమైతే స్టీల్‌ప్లాంట్ గుర్తింపు సంఘానికి గత మూడు సంవత్సరాల నుండి పల్లా శ్రీనివాసరావు నాయకునిగా ఎందుకు ఉన్నారని ప్రశ్నించారు. ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా 450 మంది ఘోస్ట్ కార్మికుల పేర్లను వెంటనే ప్రజల ముందు బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. తాము కష్టపడి రూ.11,440 కోట్ల ప్యాకేజీ తెచ్చామని, దీనిని జీతాలకు పంచుకుంటూపోతే నాలుగైదు సంవత్సరాలలో స్టీల్‌ప్లాంట్ మూతపడుతుందని పల్లా అనడం శోచనీయమన్నారు. కార్మికులు, వారి కుటుంబాలను కష్టాల్లోకి నెట్టి కంపెనీని నడుపుతారా?, ఇది టిడిపి కూటమి ప్రభుత్వ విధానమా? అని ప్రశ్నించారు. రూ.11,440 కోట్ల ప్యాకేజీలో జిఎస్‌టి పేరుతో కేంద్రం రూ.500 కోట్లు తిరిగి లాగేసుకుందని, బ్యాంకులు, ఇతర అప్పులకు రూ.9,346 కోట్లు జమ చేసుకుందని చెప్పారు. ప్యాకేజీ నిధుల్లో ఒక్క రూపాయి కూడా సంస్థ యంత్రాలు, ముడిసరుకు, కార్మికుల జీతాల కోసం ఖర్చు చేయరాదని నిబంధన పెట్టారన్నారు. ప్లాంటుకు అప్పులు లేకుండా చేసి ప్రయివేటుకు కట్టబెట్టడానికా ఈ ప్యాకేజీ? అన్నది ఎమ్మెల్యే పల్లా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తొలగించిన కాంట్రాక్టు కార్మికులందరినీ విధుల్లోకి తీసుకోవాలని, తొలగింపులు ఆపాలని కోరారు. ఉక్కు కాంట్రాక్టు కార్మికులకు మద్దతుగా జూన్ 9న రాష్ట్ర వ్యాప్తంగా జరిగే నిరసనలకు విశాఖ కార్మికులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

అమెరికా వృద్ధికి ట్రంప్ దెబ్బ

- ఈ ఏడాది 1.6 శాతమే
- టారిఫ్‌లతో జిడిపి పతనమే..!
- ప్రపంచ పురోగతిపైనా ప్రభావం
- ఒఇసిడి రిపోర్ట్



వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆర్థిక విధానాలు ఆ దేశ వృద్ధితో పాటు ప్రపంచ జిడిపిపైనా ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని ఆర్గనైజేషన్ ఫర్ ఎకనామిక్ కో ఆపరేషన్ అండ్ డెవలప్‌మెంట్ (ఒఇసిడి) వెల్లడించింది. ట్రంప్ టారిఫ్‌లతో ఈ ఏడాది ప్రపంచ ఆర్థిక వృద్ధి నెమ్మదిస్తోందని ఓ రిపోర్ట్‌లో తెలిపింది. 2025లో అమెరికా ఆర్థిక వ్యవస్థ పెరుగుదల 1.6 శాతానికే పరిమితం కానుందని అంచనా వేసింది. 2026లో మరింత తగ్గి 1.5 శాతంగా ఉండొచ్చని విశ్లేషించింది. ఇంతక్రితం మార్చిలోని 2.2 శాతం వృద్ధి అంచనాలతో పోల్చితే ఇది చాలా తక్కువ కావడం విశేషం. 2025, 2026లో ప్రపంచ వృద్ధి రేటు 2.9 శాతానికి మందగించొచ్చని తెలిపింది. ఇంతక్రితం ఈ అంచనా వరుసగా 3.1 శాతం, 3 శాతంగా ఉంది. ముఖ్యంగా అమెరికా, కెనడా, మెక్సికో లాంటి ప్రధాన ఆర్థిక వ్యవస్థలు నెమ్మదించడం ద్వారా గ్లోబల్ వృద్ధిపై ప్రతికూల ప్రభావం పడనుంది.

"ప్రపంచ దృక్పథం, భవిష్యతు మరింత సవాలుగా మారుతోంది. ప్రస్తుత హెచ్చు సుంకాల స్థాయిలు కొనసాగితే అవి వృద్ధి అవకాశాలను మరింత క్షీణింపజేస్తాయి. పెరుగుతున్న వాణిజ్య అడ్డంకులు, పడిపోతున్న వినిమయం, వ్యాపార విశ్వాసం, కఠినమైన ఆర్థిక పరిస్థితులు ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై మరింత భారాన్ని మోపనున్నాయి." అని ఒఇసిడి పేర్కొంది. ఇటీవలి వారాల్లో అమెరికా వాణిజ్య విధానంలో మరింత గందరగోళం చోటు చేసుకుంది. ఉక్కు సుంకాలను 50 శాతం రెట్టింపు చేయాలని ట్రంప్ నిర్ణయించిన విషయాన్ని గుర్తు చేసింది. "యుఎస్ వాణిజ్య విధాన అనిశ్చితి తీవ్ర స్థాయికి చేరింది. దీంతో ప్రతీ దేశంపై ప్రభావం పడటంతో గ్లోబల్ వృద్ధి రేటు అంచనాలకు కోత పెట్టాము. ఇది బలహీనమైన పెట్టుబడి, వినియోగానికి దారితీసింది మొత్తం ఆర్థిక కార్యకలాపాల సూచికలు దెబ్బతిన్నాయి. ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు పెరుగుతున్నాయి." అని ఒఇసిడి చీఫ్ ఎకనామిస్ట్ అల్వరో పెరియిరా పేర్కొన్నారు.

కేంద్ర ఆర్థిక కార్యదర్శికి బనకచర్ల నివేదిక

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కేంద్ర ఆర్థికశాఖ కార్యదర్శి అజయ్‌సేత్‌కు బనకచర్ల ప్రాజెక్టు వివరాలను రాష్ట్ర అధికారులు సమర్పించారు. సోమవారం అదనపు కార్యదర్శికి నివేదించిన రాష్ట్ర ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శి పియూష్‌కుమార్ అదే వివరాలనూ మంగళవారం కార్యదర్శికి నివేదించారు. నిధులిచ్చి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇఎన్‌సి నరసింహమూర్తి, సలహాదారు వెంకటేశ్వరరావు, సిఇ రాంబాబు తదితరులు పాల్గొన్నారు

చిన్నారిపై వృద్ధుడు అత్యాచారం

ప్రజాశక్తి - ఆకివీడు (పశ్చిమగోదావరి జిల్లా)

నిందితుడు మీరావలి సాహెబ్

ఎనిమిదేళ్ల చిన్నారిపై ఓ వృద్ధుడు అత్యాచారానికి పాల్పడిన సంఘటన సోమవారం ఆలస్యంగా వెలుగు చూసింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడు పట్టణానికి చెందిన చిన్నారి సోమవారం మధ్యాహ్నం తన ఇంటి బయట ఆడుకుంటుండగా అదే ప్రాంతానికి చెందిన షేక్ మీరావలీ సాహెబ్ (60) ఆ చిన్నారిని బలవంతంగా ఇంటికి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డాడు. ఇంటికొచ్చిన చిన్నారి ఏడుస్తూ ఉండడంతో తల్లిదండ్రులు ఆమెను స్థానిక ప్రయివేటు పిల్లల ఆస్పత్రికి తీసుకెళ్లారు. డాక్టర్ పరిశీలించి చిన్నారి అత్యాచారానికి గురైందని చెప్పి వెంటనే ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లాలని తల్లిదండ్రులకు సూచించారు. దీంతో చిన్నారి తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. చిన్నారిపై అఘాయిత్యానికి పాల్పడింది షేక్ మీరావలీ సాహెబ్‌గా గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. డిఎస్‌పి జయసూర్య మంగళవారం మధ్యాహ్నం ఘటనా స్థలానికి వెళ్లి విచారణ చేపట్టారు. చిన్నారిపై అత్యాచారానికి పాల్పడిన మీరా వలీ సాహెబ్‌ను కఠినంగా శిక్షించాలని ఐద్వా నాయకులు డిమాండ్ చేశారు. మీరా వలీ సాహెబ్‌ను టిడిపి ప్రాథమిక సభ్యత్వం నుంచి తొలగిస్తున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షులు మోటుపల్లి ప్రసాద్ ప్రకటించారు. ఇంతటి ఘాతుకానికి పాల్పడిన నిందితుడిపై బాలిక మేనమామ దాడి చేసి బ్లేడుతో పీక కోశాడు. వెంటనే పోలీసులు మీరా వలీ సాహెబ్‌ను ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు.

పునరుత్పాదక ఇంధన ఉత్పత్తికి ప్రాధాన్యత

- మంత్రి గొట్టిపాటి రవికుమార్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం పునరుత్పాదక ఇంధన ఉత్పత్తికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో ఆస్ట్రేలియా కాన్సులేట్ ప్రతినిధులతో మంగళవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రితో పునరుత్పాదక విద్యుత్ రంగాల్లో నైపుణ్యాభివృద్ధి, గ్రీన్ ఎనర్జీ రంగంలో ఉన్న అవకాశాలపై చర్చించారు. ఆస్ట్రేలియా కాన్సులేట్ జనరల్ సిలైజకి మాట్లాడుతూ.. పునరుత్పాదక ఇంధన రంగంలో రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు. అలాగే మహిళలకు, గిరిజన ప్రాంత యువతకు ఉమ్మడి కార్యాచరణతో నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇవ్వడంలో పూర్తి సహాయ, సహకారాలు అందిస్తామన్నారు. ఈ భేటీలో ఆస్ట్రేలియన్ కాన్సులేట్ డిప్యూటీ జనరల్ డేవిడ్ ఈగిల్సన్, తదితరులు పాల్గొన్నారు. అలాగే ఆస్ట్రేలియా కాన్సులేట్ ప్రతినిధులు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్‌తో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. సచివాలయంలోని సిఎస్ కార్యాలయంలో జరిగిన ఈ భేటీలో ఇంధన రంగానికి చెందిన పలు అంశాలపై చర్చించారు.

రేషన్ కార్డుతో సంబంధం లేకుండా ఎన్‌టిఆర్ వైద్యసేవ కార్డులు

- డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

తెల్లరేషన్ కార్డుతో సంబంధం లేకుండా ఎన్‌టిఆర్ వైద్యసేవ కార్డులను జారీ చేస్తే రేషన్ బియ్యం స్మగ్లింగ్‌ను పూర్తి స్థాయిలో అరికట్టే అవకాశం ఉంటుందని శాసనసభ పిటీషన్ల కమిటీ అభిప్రాయపడుతున్నట్లు ఆ కమిటీ ఛైర్మన్, శాసనసభ డిప్యూటీ స్పీకర్ కె.రఘురామకృష్ణరాజు తెలిపారు. మంగళవారం శాసనసభ ప్రాంగణంలోని ఆయన ఛాంబర్‌లో అనకాపల్లి, విశాఖ ఉత్తరం శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, పి. విష్ణుకుమార్‌రాజుతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇదే విషయాన్ని ప్రస్తావిస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి తమ కమిటీ త్వరలోనే ప్రతిపాదనలను పంపనున్నటు చెప్పారు. ప్రతి ప్రభుత్వ పథకానికి తెల్లరేషన్ కార్డును ప్రాతిపదికగా తీసుకోవడం వల్లే రేషన్ బియ్యం దుర్వినియోగం అవ్వడమే కాకుండా భారీ ఎత్తున స్మగ్లింగ్‌కు దారితీస్తోందని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 1.70కోట్ల బిపిఎల్ ఫ్యామిలీలు ఉన్నాయని, వాటితో దాదాపు 1.48కోట్ల కుటుంబాలకు తెల్లరేషన్‌కార్డులు ఉన్నట్లు తెలిపారు. ఎన్‌టిఆర్ వైద్యసేవ కార్డులకే కాకుండా ఎన్‌టిఆర్ భరోసా ఫించన్లు, ఇతర ప్రభుత్వ పథకాల మంజూరీ విషయంలో రేషన్‌కార్డులను డీ లింక్ చేస్తే మంచి ఫలితాలు ఉంటాయనే అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు. మీడియా సమావేశానికి ముందు శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు అధ్యక్షతన శాసనసభ పిటీషన్ల కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, పి.విష్ణుకుమార్‌రాజు, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డితో పాటు రాష్ట్ర వైద్యారోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ సిఎస్ ఎమ్‌టి కృష్ణబాబు, పౌరసరఫరాలశాఖ కమిషనరు సౌరబ్‌గౌర్, శాసనసభ సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్ సూర్యదేవర, డిప్యూటీ సెక్రటరీ కె.రాజకుమార్, అసిస్టెంట్ సెక్రటరీ ఆర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

'కాకాణి' బెయిల్ పిటిషన్‌పై విచారణ 5కు వాయిదా

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

మాజీ మంత్రి, వైసిపి జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి బెయిల్ పిటిషన్‌పై విచారణను ఈ నెల 5వ తేదీకి వాయిదా వేశారు. బెయిల్ కోసం నెల్లూరు 5వ మేజిస్ట్రేట్ జిల్లా కోర్టులో మంగళవారం కాకాణి పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ వాదనలకు ఈ నెల 5కు వాయిదా వేస్తున్నట్లు న్యాయమూర్తి సుమ ప్రకటించారు. మైనింగ్ కేసులో కాకాణిని విచారించడానికి మూడు రోజులు జ్యుడిషియల్ కస్టడికి ఇవ్వాలని ప్రభుత్వం తరపున న్యాయవాది పిటిషన్ వేశారు. దీనిపై కాకాణి తరపున న్యాయవాదులు, పిపి మధ్య వాదనలు జరిగాయి. విచారణను ఐదవ తేదీకి న్యాయమూర్తి వాయిదా వేశారు.

డిఎస్సీ ప్రత్యేకం -ఎస్ఎ/ఎస్జిటి

కె.ఎస్.లక్ష్మణరావు,
మాజీ శాసనమండలి సభ్యులు,
సెల్ : 8309965083

జనరల్ నాలెడ్జ్ : కరెంట్ ఎఫైర్స్



1. ఏ దేశానికి అధికారిక గణాంకాల యొక్క ఐక్యరాజ్యసమితి ప్రాథమిక సూత్రాలు ఆమోదించబడ్డాయి?
(ఎ) భారత్ (బి) చైనా (సి) జపాన్ (డి) నేపాల్

2.ఐక్యరాజ్యసమితి 2025 సం॥ను ఏ సంవత్సరంగా ప్రకటించింది?
ఎ.సమగ్రాభివృద్ధి కోసం విద్య
బి.అంతర్జాతీయ హిమానీ నదాల సంరక్షణ సంవత్సరం
సి.నిరక్షరాస్యత నిర్మూలన
డి. మానవ హక్కుల విద్య

3.యునైటెడ్ నేషన్స్ (ఐక్యరాజ్య సమితి) అనే పదాన్ని సూచించింది ఎవరు?
(ఎ) విన్‌స్టన్ చర్చిల్ (బి) ఫ్రాంక్లిన్ డి.రూజ్‌వెల్ట్
(సి) జాన్ ట్రిగ్వేలి (డి) జవహర్‌లాల్ నెహ్రూ

4.ఐక్యరాజ్యసమితి ఎప్పుడు స్థాపించబడింది?
(ఎ) జూన్ 6, 1944 (బి) డిసెంబర్ 7,1945
(సి) అక్టోబర్ 24, 1945 (డి) అక్టోబర్ 2, 1946

5.ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?
(ఎ) జెనీవా (బి)రోమ్ (సి) పారిస్ (డి) న్యూయార్క్

6.ఐక్యరాజ్యసమితి దినోత్సవాన్ని ఎప్పుడు జరుపుకుంటారు?
(ఎ) డిసెంబర్ 24 (బి) సెప్టెంబర్ 24
(సి) అక్టోబర్ 24 (డి) నవంబర్ 24

7.ఐక్యరాజ్యసమితి మొదటి సెక్రటరీ జనరల్ ఎవరు?
(ఎ)యూథాంట్ (మయన్మార్) (బి) దాగ్‌హమ్మర్‌షీల్డ్
(సి) ట్రిగ్వేలి (నార్వే) (డి) కుర్త్ వాల్‌థీం (ఆస్ట్రియా)

8. 2017 సెప్టెంబర్‌లో ఉత్తరకొరియాపై బలమైన ఆంక్షలు విధించిన ఐక్యరాజ్యసమితి సంస్థ
(ఎ) యునెస్కో (బి)యుఎన్‌జిఎ
(సి) యుఎన్‌ఎస్‌సి (డి) ఐఎంఎఫ్

9.అంతర్జాతీయ అణుశక్తి సంస్థ (ఇంటర్నేషనల్ అటామిక్ ఎనర్జీ ఏజెన్సీ) ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?
(ఎ) న్యూఢిల్లీ (బి) వియన్నా (సి) న్యూయార్క్ (డి)వాషింగ్టన్

10.ఐక్యరాజ్యసమితి స్థాపించినపుడు దాని సభ్యదేశాల సంఖ్య ఎంతగా ఉండేది?
(ఎ) 45 (బి) 16 (సి) 51 (డి)75

11. ఐక్యరాజ్య సమితి మొట్టమొదటి సమావేశం ఎప్పుడు జరిగింది ?
(ఎ) 1945 (బి) 1946 (సి) 1947 (డి) 1948

12.యూఎన్‌హెచ్‌ఆర్‌సిలో 'ఆర్' దేనిని సూచిస్తుంది?
(ఎ) రీసెటిల్‌మెంట్ (బి) రీ హాబిలిటేషన్ (సి) రెఫ్యూజీస్

13. అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ (ఇంటర్నేషనల్ సివిల్ ఏవియేషన్ ఆర్గనైజేషన్-ఐసీఏవో) ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?
(ఎ) లండన్ (బి) మాంట్రియల్ (సి) రోమ్ (డి)జనీవా

14.అంతర్జాతీయ న్యాయస్థానం ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?
(ఎ) మాంట్రియల్ (బి) పారిస్ (సి) న్యూయార్క్ (డి) ది హేగ్

15. ఐక్యరాజ్య సమితి పతాకాన్ని ఏ సంవత్సరంలో ఆమోదించారు?
(ఎ) 1945 (బి) 1946 (సి) 1947 (డి) 1948

16.ప్రస్తుతం ఐక్యరాజ్యసమితిలో ఎన్ని సభ్యదేశాలు ఉన్నాయి?
(ఎ) 188 (బి) 189 (సి) 190 (డి) 193

17.ఐక్యరాజ్యసమితి విద్య, వైజ్ఞానిక, సాంస్కృతిక సంస్థ ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?
(ఎ) పారిస్ (బి) న్యూయార్క్ (సి) బెర్న్ (డి) వియన్నా

18. ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ బాలల నిధికి (యూనిసెఫ్) ఏ సంవత్సరంలో నోబెల్ శాంతి బహుమతి లభించింది?
(ఎ) 1946 (బి)1958 (సి)1965 (డి) 1982

19.ఐక్యరాజ్యసమితి శరణార్థుల హై కమిషనర్ (యూఎస్‌హెచ్‌సిఆర్) ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?
(ఎ) జెనీవా (స్విట్జర్లాండ్) (బి) వియన్నా (ఆస్ట్రియా) (సి) పారిస్ (ఫ్రాన్స్) (డి) ది హేగ్ (నెదర్లాండ్స్)

20.ఐక్యరాజ్యసమితి పారిశ్రామిక కార్యాలయం ఎక్కడ ఉంది? అభివృద్ధి సంస్థ (యూనిడో) ప్రధాన కార్యాలయం ఎక్కడుంది?
(ఎ) జెనీవా (బి) న్యూయార్క్ (సి) పారిస్ (డి) (డి) వియన్నా

21. ప్రపంచ ఆరోగ్యసంస్థ ఎప్పటినుండి పనిచేయటం ప్రారంభించింది?
(ఎ) జులై 22, 1946 (బి) ఏప్రిల్ 7, 1948 (సి) డిసెంబర్ 1, 1950

22. ప్రపంచబ్యాంక్ ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?
(ఎ) జెనీవా (బి) పారిస్ (సి) బెర్న్ (డి) పారిస్

23. అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఇంటర్నేషనల్ మానిటరీ ఫండ్) ప్రధాన కార్యకలాపాలు ఎప్పటినుండి ప్రారంభమయ్యాయి?
(ఎ) జులై 22,1944 (బి) డిసెంబర్ 27,1945
(సి) మార్చి 1,1947 (డి)జనవరి 1,1995

24. అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్) ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?
(ఎ) వాషింగ్టన్ (బి) రోమ్ (సి) జెనీవా (డి) పారిస్

25. ప్రపంచ వాణిజ్యసంస్థ (డబ్ల్యుటిఒ) ఎప్పుడు ఆవిర్భవించింది?
(ఎ) జులై 22,1977 (బి) నవంబర్ 14,1980
(సి) అక్టోబర్ 24, 1994 (డి) జనవరి 1,1995

26.ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ మాదక ద్రవ్య నిరోధక కార్యక్రమం ప్రధాన కార్యాలయం ఎక్కడుంది?
(ఎ) నైరోబీ (బి) వియన్నా (సి) జెనీవా (డి)న్యూయార్క్

27.ఐక్యరాజ్యసమితి మానవ ఆవాస వ్యవహారాల కేంద్రం ప్రధాన కార్యాలయం ఎక్కడుంది?
(ఎ)జెనీవా (బి) నైరోబీ (సి) పారిస్ (డి) న్యూయార్క్

28. విశ్వ తపాలా సంఘం (యూనివర్సల్ పోస్టల్ యూనియన్) ప్రధాన కార్యాలయం ఎక్కడుంది?
(ఎ) బెర్న్ (బి)వాషింగ్టన్ (సి) టోక్యో (డి) లమా

29. ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమం (యూఎన్‌ఈపీ)ను ఏ సంవత్సరంలో స్థాపించారు?
(ఎ) 1945 (బి) 1956 (సి) 1964 (డి) 1972

30. ప్రపంచ పర్యాటక సంస్థ (వరల్డ్ టూరిజం ఆర్గనైజేషన్) ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?
(ఎ) మాడ్రిడ్ (స్పెయిన్) (బి) లుసానె (స్విట్జర్లాండ్) (సి) న్యూయార్క్ (అమెరికా) (డి) జెడ్డా (సౌదీ అరేబియా)

31.ఆఫ్రికా దేశాల ఆర్థిక, సామాజిక అభివృద్ధి కోసం ఆఫ్రికన్ డెవలప్‌మెంట్ బ్యాంకు ఎప్పుడు స్థాపించారు?
(ఎ) 1945 (బి)1963 (సి) 1972 (డి)1977

32.లాటిన్ అమెరికా, కరేబియన్ దేశాల్లో అణ్వాయుధాల నిషేధ మండలి ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?
(ఎ) లిమా (బి) న్యూయార్క్ (సి) మెక్సికో (డి) బ్యూనస్ ఎయిర్స్

33. ప్రపంచ వాణిజ్య సంస్థ (World Trade Organization-WTO) **ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?**
(ఎ) ఒట్టావా (కెనడా) (బి) జెనీవా (స్విట్జర్లాండ్) (సి) వియన్నా (ఆస్ట్రియా) (డి) రోమ్ (ఇటలీ)

34.1966లో ఏర్పడ్డ ఆసియా అభివృద్ధి బ్యాంకు (ఏడీబీ) ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?
(ఎ) న్యూఢిల్లీ (ఇండియా) (బి) టోక్యో (జపాన్) (సి) మనీలా (ఫిలిప్పీన్స్)
(డి) బీజింగ్ (చైనా)

35.ఆగ్నేయాసియా దేశాల సమాఖ్య (ఆసియాన్)ను ఏ సంవత్సరంలో స్థాపించారు?
(ఎ) 1967 (బి) 1977 (సి) 1985 (డి) 1999

36.బ్యాంక్ ఆఫ్ ఇంటర్నేషనల్ సెటిల్‌మెంట్స్ (బీఐఎస్) ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?

(ఎ) ఆస్ట్రేలియా (బి) తైవాన్ (సి) స్విట్జర్లాండ్ (డి) జపాన్

37. కామన్వెల్త్ ఆఫ్ ఇండిపెండెంట్ స్టేట్స్ (సీఐఎస్) ఏ సంవత్సరంలో ఏర్పడింది?
(ఎ) 1991 (బి) 1996 (సి) 1998 (డి) 2000

38.అంతర్జాతీయ ఆర్థిక స్థిరత్వ సాధనలో అభివృద్ధి చెందుతున్న దేశాలకు కూడా భాగస్వామ్యం కల్పించే ఉద్దేశ్యంతో జి-20ను ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?
(ఎ) 1985 (బి) 1987 (సి) 1999 (డి) 1991

39.ఇంటర్నేషనల్ క్రిమినల్ పోలీస్ కమిషన్ (ఐసీపీసీ) ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉండేది?
(ఎ) వియన్నా (బి) జెనీవా (సి) పారిస్ (డి) టోక్యో

40. ఇంటర్నేషనల్ క్రిమినల్ పోలీస్ కమిషన్, ఇంటర్నేషనల్ క్రిమినల్ ఆర్గనైజేషన్ (ఐసీపీఒ) ఏ సంవత్సరంలో మారింది?
(ఎ) 1930 (బి) 1939 (సి) 1944 (డి) 1956

41.ఇంటర్‌పోల్ ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?
(ఎ) వియన్నా (ఆస్ట్రియా) (బి) టెల్‌అవీవ్ (ఇజ్రాయెల్)
(సి) లయోన్స్ (ఫ్రాన్స్) (డి) న్యూయార్క్ (అమెరికా)

42. ఇంటర్‌పోల్‌కు ఏ సంవత్సరంలో ఐక్యరాజ్యసమితి పరిశీలక హోదా లభించింది?
(ఎ) 1987 (బి) 1990 (సి) 1977 (డి) 1996

43. అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ (ఇంటర్నేషనల్ ఒలింపిక్ కమిటీ - ఐఓసీ) ఏ సంవత్సరంలో ఏర్పడింది?
(ఎ) 1894 (బి) 1913 (సి) 1934 (డి) 1999

44. జాన్ హెన్రీ డ్యూనాంట్ కృషితో అంతర్జాతీయ రెడ్ క్రాస్ కమిటీ (ఇంటర్నేషనల్ కమిటీ ఆఫ్ ది రెడ్ క్రాస్) ఏ సంవత్సరంలో ఏర్పడింది?
(ఎ) 1864 (బి) 1894 (సి) 1912 (డి) 1945

45.ఇంటర్నేషనల్ టెలీకమ్యూనికేషన్స్ శాటిలైట్ ఆర్గనైజేషన్ (ఇంటెల్‌శాట్)ను ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?
(ఎ) 1865 (బి) 1947 (సి) 1964 (డి) 1980

46.ఆర్గనైజేషన్ ఆఫ్ ఆఫ్రికన్ యూనిటీ (ఓఏయూ)ను ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?
(ఎ) 1945 (బి) 1956 (సి) 1963 (డి) 1972

47. 1965లో ఒపెక్ ప్రధాన కార్యాలయాన్ని 'జెనీవా' నుండి ఎక్కడికి మార్చారు ?
(ఎ) బాగ్దాద్ (బి) జెడ్డా (సి) టెహ్రాన్ (డి) వియన్నా

48. సౌత్ ఏషియన్ అసోసియేషన్ ఫర్ రీజినల్ కో ఆపరేషన్ (సార్క్)ను ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?
(ఎ) 1983 (బి) 1985 (సి) 1987 (డి) 1989

49. 8 దేశాలు సభ్యులుగా ఉన్న 'సార్క్' ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?
(ఎ) న్యూఢిల్లీ (ఇండియా) (బి) కొలంబో (శ్రీలంక) (సి) ఇస్లామాబాద్ (పాకిస్తాన్) (డి) ఖాట్మండు (నేపాల్)

50. సభ్యదేశాల మధ్య స్వేచ్ఛా వాణిజ్యాన్ని ప్రోత్సహించేందుకు సదరన్ కోన్ కామన్ మార్కెట్ (మెర్కోసుర్)ను ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?
(ఎ) 1991 (బి) 1995 (సి) 1997 (డి) 2001

రేపటి సంచికలో : జనరల్ నాలెడ్జ్-కరెంట్ ఎఫైర్స్

జవాబులు:

(1) ఎ (2) బి (3) బి (4) సి (5) డి (6) సి (7) సి
(8) సి (9) బి (10) సి (11) బి (12) సి (13) బి
(14) డి (15) సి (16) డి (17) ఎ (18) సి (19) ఎ
(20) డి (21) బి (22) డి (23) సి (24) ఎ (25) డి
(26) బి (27) బి (28) ఎ (29) డి (30) ఎ (31) బి
(32) సి (33) బి (34) సి (35) ఎ (36) సి (37) ఎ
(38) సి (39) ఎ (40) డి (41) సి (42) డి (43) ఎ
(44) ఎ (45) సి (46) సి (47) డి (48) బి (49) డి (50) ఎ.

సంపాదకీయం

ఆయుధ లైసెన్సులు ప్రమాదకరం!

అస్సాం సరిహద్దు ప్రాంతాల్లో 21 ఏళ్లు నిండిన ప్రజలందరికీ ఆయుధాల లైసెన్సులు మంజూరు చేయాలని అక్కడి బిజెపి డబుల్ ఇంజన్ సర్కారు నిర్ణయించడం రాజ్యాంగాన్ని అపహాస్యం చేయడమే! సరిహద్దు ఆవలి నుంచి చొరబడి బెదిరింపులకు దిగేవారి నుంచి రక్షణ, వ్యక్తిగత భద్రత కల్పించేందుకు బంగ్లాదేశ్ పొడవునా రెండు జిల్లాల్లోని ఆరు ప్రాంతాల వాసులకు ఆయుధాల లైసెన్సులివ్వాలని నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ చెబుతున్నారు. ప్రజలకు రక్షణ, భద్రత కల్పించాల్సిన బాధ్యత, మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసి, వారి జీవన ప్రమాణాలు మెరుగుపడేలా చేయూతనందించాల్సిన కర్తవ్యం ఎన్నికైన ప్రభుత్వాలదే! అందుకు భిన్నంగా మతం, జాతి వైషమ్యాలు రెచ్చగొట్టి... లవ్ జిహాద్, ల్యాండ్ జిహాద్, ఫుడ్ జిహాద్...తదితర పేర్లతో విభజనను పెంచి లబ్ధి పొందడమే ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లో నడిచే బిజెపి డబుల్ ఇంజన్ సర్కార్ల దుర్మార్గ పాలన. బుల్డోజర్లతో ముస్లింల ఇళ్లను నేలమట్టం చేసి శరణార్థుల్లా మార్చేయడం, వారి జీవనోపాధిని, వ్యాపారాలను దెబ్బతీయడం అస్సాం బిజెపి సర్కారుకు నిత్యకృత్యమే! ఆయుధాలివ్వడానికి ప్రభుత్వం గుర్తించిన ప్రాంతాల్లో ముస్లిం జనాభా అధికంగా ఉండటం ఆందోళనకరం. అక్కడ ముస్లిమేతరులకు ఆయుధాలివ్వడం మత విభజనను తీవ్రతరం చేసి, సామాజిక సామరస్యాన్ని దెబ్బతీయడానికి దారితీస్తుంది. సాయుధ మూకల పరస్పర దాడులతో ఏళ్ల తరబడి మణిపూర్‌లో మంటలు రేగడం బిజెపి నేతృత్వంలోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యమే.

గత కొన్నేళ్లుగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా నేతృత్వంలోని బిఎస్ఎఫ్, రాష్ట్ర పోలీసులు... మతం ప్రాతిపదికన అక్రమ వలసదారులను గుర్తిస్తూ, వారిని రాష్ట్ర సరిహద్దులకు తీసుకెళ్లి చట్టవిరుద్ధంగా దేశం నుంచి బయటకు గెంటేస్తున్నారు. జాతి - నేల - స్థానికతను కాపాడతామని కబుర్లు చెబుతూ... మత విద్వేషాలు రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతున్నారు. పహల్గాం ఉగ్రదాడి తరువాత ఎలాంటి ధ్రువీకరణ లేకుండానే బెంగాలీ మాట్లాడే ముస్లింలను తరిమివేసే ప్రక్రియ మరింత తీవ్రమైంది. ఈ చర్యలపై రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు పెల్లుబుకడం, గౌహతి హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో ఫిర్యాదులు దాఖలు కావడంతో... ఇలా నెట్టేసిన 65 మందిని తిరిగి రాష్ట్రంలోకి తీసుకురావాల్సి వచ్చింది. విదేశీయులను వారి దేశాలకు పంపించేయాలని చెబుతూనే, భారత పౌరులా? కాదా? అనే అంశంపై కేసులు పరిష్కారం కాని, ఎలాంటి నిర్ధారణ కాని వారిని దేశం నుంచి పంపివేయలేమని సర్వోన్నత న్యాయస్థానం ఫిబ్రవరిలో తేల్చిచెప్పింది. అక్రమ మార్గాల్లో దేశంలో ప్రవేశించే పేదలు, పత్రాలు లేని, ఎటువంటి నేరచరిత్ర లేని వలసదారులను గౌరవంగా చూడాలి. వారిపట్ల చట్టప్రకారం వ్యవహరించాలి. ట్రంప్ మాదిరిగా అంతర్జాతీయ చట్టాలన్నింటినీ ఉల్లంఘించి, యుద్ధ నేరస్తుల్లా ఘోరంగా అవమానించడమూ సరికాదు. వారిని బూచిగా చూపి స్థానిక ప్రజలకు ఆయుధాలివ్వడం అత్యంత ప్రమాదకరం. ఈ పద్ధతి అనైతికమూ, రాజ్యాంగ విరుద్ధమూ అని భావించడం వల్లే మన దేశంలో ఆయుధ లైసెన్సింగ్ విధానం కఠినంగా ఉంటుంది. 1959 ఆయుధ చట్టం, 2016 ఆయుధ నియమాల ప్రకారం కఠినమైన లైసెన్సింగ్ ప్రక్రియ ద్వారా స్వీయ సంరక్షణకు పరిమిత సంఖ్యలోనే లైసెన్సులు ఇస్తారు. ఇటువంటి కఠిన నియమాలు లేకుండా ఆయుధాలిస్తే అవి చట్టవ్యతిరేక శక్తుల చేతుల్లోకి వెళ్లే ప్రమాదమే ఎక్కువ. వ్యక్తిగత కక్షలు, గ్యాంగ్‌ల మధ్య హింసకు దారితీయొచ్చు. దీని పర్యవసానాలు అత్యంత తీవ్రంగా ఉంటాయి. అమెరికా తదితర పశ్చిమ దేశాల్లోని గన్ కల్చర్ ఇందుకు సజీవ సాక్ష్యం. అక్కడ సగటున వంద మంది వద్ద 120.5 తుపాకులున్నాయని గణాంకాలు చెబుతున్నాయి. ఏటా 30 వేల నుంచి 40 వేల మధ్య తుపాకీ కాల్పుల వల్ల మరణాలు సంభవిస్తున్నాయి. ఎటువంటి కారణం లేకుండానే పౌరులను, చిన్నారులను దారుణంగా పొట్టన పెట్టుకుంటున్న ఉదంతాలెన్నో! అస్సాంలో ఉల్ఫా వంటి ఉగ్రవాద సంస్థల ఆగడాలు గతంలోని భయానక స్థితిని గుర్తు చేసేవే. శాంతి భద్రతలను కాపాడటం, చొరబాట్లను నిరోధించడం, సామరస్యపూర్వక వాతావరణం కల్పించడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత. ఆ కర్తవ్యాలను గాలికొదిలేయడం క్షంతవ్యం కాదు. 'జంగిల్ రాజ్ ఏర్పాటు చేయడానికా ఆయుధాల లైసెన్సులిస్తున్నార'ని ప్రతిపక్షాలు, మేధావులు నిలదీస్తున్నారు. ఇప్పటికైనా ఇటువంటి ప్రమాదకర నిర్ణయాలను డబుల్ ఇంజన్ సర్కారు వెనక్కి తీసుకోవాలి.

మంచి మాట

కసిని పెంచే మతము
కనులు కప్పే గతము
కాదు మన అభిమతము
ఓ కూనలమ్మ!
- ఆరుద్ర

వ్యాఖ్య

శల్య సారథ్యం మానండి!

ఎం.వి.ఎస్. శర్మ

పెద్దలు, ఆర్థిక విశ్లేషకులుగా పేరు పొందిన డి.పాపారావు గారు మే 28న ఒక ప్రముఖ దినపత్రికలో (ప్రజాశక్తి కాదు) రాసిన వ్యాసం, చదివి, బహుశా అదే రోజున ఒక టి.వి చానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూ కూడా విన్న తర్వాత స్పందించడం అవసరం అనిపించింది. ఆ రెండింటి సారాంశం దాదాపు ఒకటే. నేటి తరం కమ్యూనిస్టులు బతకనేర్చినవారంటూ వ్యంగ్యాస్త్రాలను సంధించడంతో మొదలుపెట్టి చివరికి నేటి కమ్యూనిస్టులు జీవచ్ఛవాలు అని తేల్చేశారు. భవిష్యత్తులో పోరాటాలు వచ్చే అవకాశం ఉందంటూనే, ఈ జీవచ్ఛవాలు వాటిలో పోషించబోయే పాత్ర ఎంత అన్నది ప్రశ్నార్థకమేనంటూ ముక్తాయింపు పలికారు.

పాపారావు గారు సోషలిస్టు సమాజాన్ని కోరుకునే వ్యక్తి అని, ఇప్పుడున్న పెట్టుబడిదారీ దోపిడీ వ్యవస్థ అంతం కావాలని బలంగా కోరుకునే వ్యక్తి అని నేను అనుకుంటున్నాను. అటువంటి మేధావి ఏ నేపథ్యంలో పై వ్యాఖ్యలు చేశారో, రాతలు రాశారో ముందు చూడాలి కదా.

దేశంలో కమ్యూనిస్టు ఉద్యమంలో ప్రధాన స్రవంతిగా ఉన్న సిపిఐ(ఎం) ఇటీవలే జాతీయ మహాసభలు పూర్తి చేసుకుని, రానున్న కాలంలో చేపట్టవలపిన కర్తవ్యాలను నిర్ధారించుకుంది. పార్టీ అంతర్గత నిర్మాణ పరిస్థితిని, బలాలను, బలహీనతలను సూటిగా, దాపరికం లేకుండా మదింపు చేసి పార్టీ పటిష్టతకు చేపట్టవలసిన చర్యలను కూడా నిర్ణయించింది. కొద్ది నెలల్లో ఇంకొక ప్రధాన కమ్యూనిస్టు పార్టీ అయిన సిపిఐ కూడా అటువంటి మహాసభల నిర్వహణకే సమాయత్తం ఔతోంది. మూడవ స్రవంతిగా ఉన్న మావోయిస్టులు 'ఆపరేషన్ కగార్' దాడిని ఎదుర్కొనే జీవన్మరణ పోరాటంలో మునిగివున్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామికవాదులంతా 'ఆపరేషన్ కగార్'ను ఖండిస్తున్నారు. పాపారావు గారే శలవిచ్చినట్టు రాబోయే రోజుల్లో మళ్ళీ పోరాటాలు ఉవ్వెత్తున తలెత్తే పరిస్థితులు ఉన్నాయి. అందుకు తగిన విధంగా కమ్యూనిస్టులు సిద్ధపడుతున్నారా లేదా అన్నది ఇక్కడ ముఖ్యం. సిపిఎం మహాసభ తీర్మానాలు ఆ విషయాన్ని స్పష్టంగానే ప్రకటించాయి. సర్వశక్తులనూ ఒడ్డి, పట్టణాల్లోనూ, గ్రామాల్లోనూ కష్టజీవుల పోరాటాలను నిర్మించాలని, ఆ పోరాటాలతో మమేకం కావాలని దిశానిర్దేశం చేశాయి. ఇది పాపారావుగారికి మాత్రం బతకనేర్వడంలా కనిపించడం విడ్డూరంగానే ఉంది. జీనా హై తో మర్‌నా సీఖో, కదమ్ కదమ్ పర్ లడ్‌నా సీఖో అనేవారు కమ్యూనిస్టులు. సంపూర్ణమైన మానవత్వంతో జీవించాలంటే పోరాటం నేర్చుకోవాలన్నది కమ్యూనిస్టు అవగాహన. అందుచేత కమ్యూనిస్టులంటే బతకనేర్చినవారు అని అనుకోకూడదని, మనిషి బతుకంటే ఏమిటో, దాని విలువ ఏమిటో, ఆ బతకడం కోసం ఎలా పోరాడాలో నేర్పేవారు, నేర్చిన వారు కమ్యూనిస్టులు అని పాపారావు గారు గమనించాలని కోరుతున్నాను.

కొందరు కమ్యూనిస్టుల పిల్లలు పెట్టుబడిదారులు అయిపోయారనో లేదా చెన్నమనేని రాజేశ్వరరావు లాగా మరికొందరు అవకాశవాదంతో దారి తప్పారనో అంటూ వారికి ఈ సమాజం ద్వారా అంటిన అవలక్షణాలనే పాపారావుగారు మొత్తం కమ్యూనిస్టులందరికీ అంటగట్టాలని చూస్తున్నారా? "కమ్యూనిస్టుల్లోనూ కొందరు మంచివాళ్ళున్నారు" అంటూ సన్నాయి నొక్కులు నొక్కడం బట్టి అలానే అనుకోవలసి వస్తోంది. సోషలిజాన్ని సాధించడమే

నేటికి ఒక నెల వ్యవధిలో జులై 9న దేశవ్యాప్తంగా కార్మికవర్గం నయా ఉదారవాద విధానాలకు, వాటి పర్యవసానాలకు వ్యతిరేకంగా, లేబర్ కోడ్లను రద్దు చేయాలంటూ సమ్మెలోకి దిగుతోంది. కార్మిక వర్గానికి రైతుల సంయుక్త కిసాన్ మోర్చా తోడైంది. దేశవ్యాప్తంగా ఆందోళనకు పిలుపిచ్చింది. బలం పుంజుకుంటున్న ఈ కార్మిక-కర్షక ఐక్యత వెనుక కమ్యూనిస్టుల, ప్రజాస్వామిక వాదుల అవిరళ కృషి ఎంతో ఉంది. ఇటువంటి తరుణంలో కమ్యూనిస్టులను 'జీవచ్ఛవాలు' అనడం దారుణం అనిపించడంలేదా పాపారావు గారూ?

నయా ఉదారవాద విధానాలు వచ్చాక అమెరికా పోయినవారినో, రియల్ ఎస్టేట్ బ్రోకర్లనో, షేర్ మార్కెట్లనో మాత్రమే పాపారావు గారు ప్రధాన కార్యకలాపాలుగా పరిగణిస్తున్నట్టుంది. దేశంలో దాదాపు 20 కోట్ల మంది పట్టణాల్లో, గ్రామసీమల్లో, సంఘటిత, అసంఘటిత రంగాల్లో కార్మికులుగా పని చేస్తున్నారు. కరోనా కాలంలో నిస్సహాయులుగా తమ గ్రామాలకు కాలినడకన పయనమైన లక్షలాదిమంది కార్మికుల హృదయ విదారక దృశ్యాలను పాపారావుగారు అప్పుడే మరిచిపోయారా? రోజూ రోడ్లపై తిరుగుతూ డోర్ డెలివరీ పనుల్లో నలిగిపోతున్న కోటిమంది గిగ్ వర్కర్లు పాపారావు గారికి ఎక్కడా తారసపడలేదా? వారందరూ శ్రమ దోపిడీకి గురి కావడం లేదా?

లక్ష్యంగా, అందులో భాగంగా ప్రస్తుతం దేశానికి పట్టిన కార్పొరేట్-మతతత్వ శక్తుల పీడను వదిలించడమే కర్తవ్యంగా ఎంచుకుని కృషి చేస్తున్న కమ్యూనిస్టులు- నాయకత్వం స్థాయి నుంచి సాధారణ సభ్యుల స్థాయి దాకా- లక్షలాది మంది ఉంటే పాపారావు గారికి "కొందరు మంచివాళ్ళు" మాత్రమే కనిపించడం దృష్టి లోపం అనుకోవాలా?

సుందరయ్య, రాజేశ్వరరావుల తరం తర్వాత కమ్యూనిస్టులు పాపారావు గారి దృష్టిలో కొరగానివాళ్ళు. కాని 1990ల తర్వాత నుంచీ నేటి దాకా అంతర్జాతీయంగా గాని, జాతీయంగా గాని అత్యంత ప్రతికూల పరిస్థితులు నెలకొన్న కాలంలో శక్తి మేరకు పోరాడుతున్నదెవరు? దేశంలో నేటికీ బ్యాంకులు, ఇన్సూరెన్సు, విద్యుత్తు, ఇంధన, ఉక్కు రంగాలు వంటివి ప్రభుత్వ రంగంలోనే కొనసాగుతున్నాయంటే అందుకు కారణం ఆ రంగాల కార్మికుల ప్రతిఘటన కాదా? ఆ ప్రతిఘటన వెనుక వెన్నెముకగా నిలిచిన కమ్యూనిస్టులు కాదా? మోడీ చేసిన నల్ల రైతు చట్టాలను ప్రతిఘటించి ఓడించినది రైతుల వర్గ పోరాటం కాదా? ఆ పోరాటంతో మమేకమై ప్రతీ అడుగులోనూ వెన్నంటి నిలిచిన వారు కమ్యూనిస్టులు కారా? నేడు వీరోచితంగా విశాఖ ఉక్కు కార్మికుల సమ్మె సాగుతోంది. అన్ని నిర్బంధాలను, పాలక పార్టీల నమ్మక ద్రోహాన్ని తట్టుకుని ఆ పోరాటం సాగడం వెనుక కమ్యూనిస్టుల కీలకపాత్ర పాపారావుగారు ఎందుకు చూడలేకపోతున్నారు? నేడు రాష్ట్రంలో విద్యుత్ చార్జీల రూపంలో, బలవంతపు భూసేకరణ రూపంలో, పేదల ఇళ్ళను కూల్చివేసే రూపంలో -ఇలా చాలా చెప్పవచ్చు- పాలక వర్గాలు సామాన్యుల మీద దాడులు ఎడతెరిపి లేకుండా చేస్తూంటే ఆ దుర్మార్గాలను ఎలుగెత్తి ఖండిస్తున్నది ఎవరు? కమ్యూనిస్టులు కాదా? ప్రతీరోజూ ఎక్కడో ఒక దగ్గర పోలీసుల నిర్బంధాన్ని ఎదుర్కొంటున్నా వెనుదిరిగే ఆలోచనే లేకుండా పెనుగులాడుతున్నది ఎవరు? కమ్యూనిస్టులు కాదా? ఇదంతా బతకనేర్వడం కిందే జమ కట్టదలిచారా పాపారావు గారూ?

కమ్యూనిస్టు కార్యకర్తల కుటుంబాలకు ఆ పార్టీలు 'భరోసా' ఇవ్వలేకపోతున్నాయంటూ పాపారావు గారు వాపోయారు. 'బతకనేర్చినవారు' అన్నదీ ఆయనే. కార్యకర్తలకు భరోసా లేదన్నదీ ఆయనే. పరస్పరం పొసగని ఈ తరహా వ్యాఖ్యలతో ఎవరిని గందరగోళానికి గురి చేయదలిచారో మరి! కమ్యూనిస్టు కార్యకర్తలు నేటికీ సుందరయ్య, రాజేశ్వరరావు వంటి మహా నేతల స్ఫూర్తితోనే త్యాగాలకు సిద్ధపడి వచ్చి పని చేస్తున్నవారే తప్ప భరోసాలు, గ్యారంటీలు ఉంటేనే పని చేస్తాం అని వచ్చినవారు కాదు. అటువంటి భరోసాలు, ఇన్సూరెన్స్ స్కీములు, ట్రస్టులు పాపారావు గారే చెప్పినట్టు టిడిపి వంటి బూర్జువా పార్టీలలో అవసరం పడవచ్చేమో గాని కమ్యూనిస్టు పార్టీలలో కాదు. ఇక్కడ కమ్యూనిస్టులు ప్రజలకు, ప్రజలు కమ్యూనిస్టులకు భరోసాగా ఉంటారే తప్ప స్కీములు, ట్రస్టులు కావు. కార్పొరేట్ సంస్థల నుండి నిధులను స్వీకరించడానికి తిరస్కరించినది కమ్యూనిస్టులే. ఈ విషయాన్ని సుప్రీం కోర్టు సైతం గుర్తించక తప్పలేదు. ఇది కూడా బతకనేర్వడమేనా పాపారావు గారూ?

పాపారావు గారు ఆర్థికవేత్త. మార్క్సిస్టు అవగాహన కూడా కలిగివున్నవారు. కాని ఫైనాన్సు పెట్టుబడిది ప్రధాన పాత్ర అయిన తర్వాత సమాజంలో కార్మికులకు, యజమానులకు మధ్య వర్గ పోరాటాలు తలెత్తే అవకాశాలే లేకుండా పోయాయంటూ వింతైన సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు. దోపిడీ ఉన్నంత కాలమూ దానికి ప్రతిఘటన ఉంటుంది. ఎటొచ్చీ పాపారావు గారు వర్గ పోరాటం రావాలంటే కార్మికులలో ద్వేషం రావాలన్నారు. ఇదెక్కడి సిద్ధాంతమో నాకు తెలియదు. కాని మార్క్స్, లెనిన్ చెప్పిన ప్రకారం అయితే (1) శ్రమ దోపిడీ కారణంగా పెట్టుబడిదారులకు, కార్మికులకు మధ్య వైరుధ్యం అనివార్యంగా తలెత్తుతుంది. అది వర్గ పోరాటాలకు దారి తీస్తుంది. (2) తాము దోపిడీకి గురవుతున్నాం అన్న చైతన్యం కార్మికులలో బలపడుతున్నకొద్దీ ఆ వర్గ పోరాటాలు విప్లవ స్వభావాన్ని సంతరించుకుని అంతిమంగా దోపిడీ వ్యవస్థనే కూల్చివేస్తాయి. అంతే తప్ప ద్వేషం ప్రధానం కానేకాదు. పాపారావు గారు చెప్పిన ప్రకారం ఇప్పుడు ఫైనాన్సు పెట్టుబడి పెత్తనం కారణంగా కార్మికులకు, పెట్టుబడిదారులకు మధ్య వైరుధ్యాలే లేకుండా పోయాయని అనుకోవాలి. ఇక్కడ గమనించాల్సింది ఏమంటే సమాజం నడవాలంటే సంపద ఉత్పత్తి నిరంతరమూ జరగాల్సిందే. అందుకోసం కార్మికుల శ్రమ శక్తిని వినియోగించాల్సిందే. ఫైనాన్సు పెట్టుబడి ఎంత పెరిగినా, దాని పెత్తనం ఎంత పెరిగినా, వ్యవసాయ రంగం, ఉత్పత్తి రంగం, రవాణా, ఇంధన రంగాలు, సమాచార రంగం వంటివి కీలకంగానే ఉంటాయి. వాటిలో అసంఖ్యాకంగా శ్రమజీవులు కష్టిస్తూనే వుంటారు. వారి శ్రమ అదనపు విలువను సృష్టిస్తూనే వుంటుంది. దానిని యజమానులు దోచుకుంటూనే వుంటారు. నయా ఉదారవాద విధానాలు వచ్చాక అమెరికా పోయినవారినో, రియల్ ఎస్టేట్ బ్రోకర్లనో, షేర్ మార్కెట్లనో మాత్రమే పాపారావు గారు ప్రధాన కార్యకలాపాలుగా పరిగణిస్తున్నట్టుంది. దేశంలో దాదాపు 20 కోట్ల మంది పట్టణాల్లో, గ్రామసీమల్లో, సంఘటిత, అసంఘటిత రంగాల్లో కార్మికులుగా పని చేస్తున్నారు. కరోనా కాలంలో నిస్సహాయులుగా తమ గ్రామాలకు కాలినడకన పయనమైన లక్షలాదిమంది కార్మికుల హృదయ విదారక దృశ్యాలను పాపారావుగారు అప్పుడే మరిచిపోయారా? రోజూ రోడ్లపై తిరుగుతూ డోర్ డెలివరీ పనుల్లో నలిగిపోతున్న కోటిమంది గిగ్ వర్కర్లు పాపారావు గారికి ఎక్కడా తారసపడలేదా? వారందరూ శ్రమ దోపిడీకి గురి కావడం లేదా?

ఆర్థిక మాంద్యాన్ని, వ్యవస్థ సంక్షోభాన్ని గుర్తించిన పాపారావు గారు దానికి మూలమైన శ్రమ దోపిడీని మాత్రం ఎందుకు చూడలేకపోతున్నారు? ఈ నయా ఉదారవాద కాలంలో శ్రమ దోపిడీ అనేక రెట్లు పెరిగిందే తప్ప తగ్గలేదు.

కమ్యూనిస్టు కార్యకర్తలు నేటికీ సుందరయ్య, రాజేశ్వరరావు వంటి మహా నేతల స్ఫూర్తితోనే త్యాగాలకు సిద్ధపడి వచ్చి పని చేస్తున్నవారే తప్ప భరోసాలు, గ్యారంటీలు ఉంటేనే పని చేస్తాం అని వచ్చినవారు కాదు. ఇక్కడ కమ్యూనిస్టులు ప్రజలకు, ప్రజలు కమ్యూనిస్టులకు భరోసాగా ఉంటారే తప్ప స్కీములు, ట్రస్టులు కావు. కార్పొరేట్ సంస్థల నుండి నిధులను స్వీకరించడానికి తిరస్కరించినది కమ్యూనిస్టులే.

పెట్టుబడిదారీ వ్యవస్థ తీవ్ర సంక్షోభంలో పడిపోతోందని పాపారావు గారే అంటున్నారు. దానికి కారణం అత్యధిక శ్రమజీవులపై దోపిడీ పెరిగి వారి శ్రమను దారుణంగా యజమానులు కొల్లగొట్టడమే. అందువల్లనే ఆ కోట్లాది మంది దగ్గర కొనుగోలు శక్తి లేకుండా పోతోంది. అదే ఆర్థిక మాంద్యానికి దారి తీస్తోంది. ఆర్థిక మాంద్యాన్ని, వ్యవస్థ సంక్షోభాన్ని గుర్తించిన పాపారావు గారు దానికి మూలమైన శ్రమ దోపిడీని మాత్రం ఎందుకు చూడలేకపోతున్నారు? ఈ నయా ఉదారవాద కాలంలో శ్రమ దోపిడీ అనేక రెట్లు పెరిగిందే తప్ప తగ్గలేదు.

కమ్యూనిస్టులు పార్లమెంటరీ రంగంలో గణనీయంగా బలం కలిగివున్న కాలంలో, వాళ్ళ మద్దతు మీద కేంద్రంలో ప్రభుత్వం ఆధారపడవలసి వచ్చిన కాలంలో ఉపాధి హామీ చట్టం, అటవీ హక్కుల చట్టం, విద్యా హక్కు చట్టం, పునరావాస చట్టం, సమాచార హక్కు చట్టం వంటివి వచ్చాయి. ఇవన్నీ నేడు వివిధ ప్రజాతంత్ర ఉద్యమాలకు ఆయుధాలుగా పరిమితంగానైనా తోడ్పడుతున్నాయి. ఇదంతా బతకనేర్వడమేనా? బతకనేర్వడం (బహుశా పాపారావు గారి దృష్టిలో అది అవకాశవాదానికి పర్యాయపదం అనుకుంటున్నాను) తెలిస్తే ఆ కేంద్ర ప్రభుత్వంలోని మంత్రివర్గంలో చేరకపోయి వుండేవారా? ఆ బతకనేర్వడం ఏదో చంద్రబాబుకు బాగా తెలుసనుకుంటాను. అందుకే...అవకాశం వస్తే చాలు, కేంద్ర మంత్రివర్గంలో చేరిపోతారు. అందుకోసం గతంలో విమర్శించిన వారినే కీర్తించడానికి తయారౌతారు. అటువంటి బతకనేర్వడాలు కమ్యూనిస్టులకు తెలియవని పాపారావు గారికి సవినయంగా నివేదించుకుంటున్నాను.

కమ్యూనిస్టులంటే బతకనేర్చినవారు అని అనుకోకూడదని, మనిషి బతుకంటే ఏమిటో, దాని విలువ ఏమిటో, ఆ బతకడం కోసం ఎలా పోరాడాలో నేర్పేవారు, నేర్చిన వారు కమ్యూనిస్టులు అని పాపారావు గారు గమనించాలని కోరుతున్నాను.

నేటికి ఒక నెల వ్యవధిలో జులై 9న దేశవ్యాప్తంగా కార్మికవర్గం నయా ఉదారవాద విధానాలకు, వాటి పర్యవసానాలకు వ్యతిరేకంగా, లేబర్ కోడ్లను రద్దు చేయాలంటూ సమ్మెలోకి దిగుతోంది. కార్మిక వర్గానికి రైతుల సంయుక్త కిసాన్ మోర్చా తోడైంది. దేశవ్యాప్తంగా ఆందోళనకు పిలుపిచ్చింది. బలం పుంజుకుంటున్న ఈ కార్మిక-కర్షక ఐక్యత వెనుక కమ్యూనిస్టుల, ప్రజాస్వామిక వాదుల అవిరళ కృషి ఎంతో ఉంది. ఇటువంటి తరుణంలో కమ్యూనిస్టులను 'జీవచ్ఛవాలు' అనడం దారుణం అనిపించడంలేదా పాపారావు గారూ?

మహాభారతంలో కర్ణుడు శల్యుడిని తన సారథిగా కావాలని ఎంచుకుని మరీ తెచ్చుకున్నాడు. ఆ శల్యుడు ఒక పక్క సారథ్యం చేస్తున్నట్టు చేస్తూనే, కీలకమైన సందర్భాలలో కర్ణుడి ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసేలా, అవమానపరిచేలా, కుంగిపోయేలా చేసి అతడి ఓటమికి, చావుకి కూడా కారణం అయ్యాడు. ఐతే ఇది మహాభారత కాలమూ కాదు, కమ్యూనిస్టులు అంతిమ విజయం సాధించేవరకూ అంతమయ్యేదీ లేదు. అందుచేత మీ శల్య సారథ్యం వలదు కాక వలదు. ★

అంతర్జాతీయం

రష్యాపై ఉక్రెయిన్ భారీ దాడి - పర్యవసానాలు

పోరు దీర్ఘకాలం సాగినందున ఉక్రెయిన్‌కు లభించిన సాయాలన్నీ తాత్కాలికం తప్ప ముఖ్యంగా ఆయుధాలు శాశ్వతం కాదు. ముందే చెప్పుకున్నట్లు అనేక ప్రాంతాలు రష్యా స్వాధీనంలోకి వచ్చాయి. ఇది రష్యాకు అనుకూలతలను పెంచింది. మిలిటరీ జవాన్ల సంఖ్యలో రష్యాదే ఆధిపత్యం. అందువల్లనే దాని అధీనంలోకి వచ్చిన ప్రాంతాల మీద పట్టు నిలుపుకుంటోంది. ఉక్రెయిన్‌కు తగినన్ని బలగాలు లేని కారణంగా రష్యాలో ఆక్రమించుకున్న కురుస్కు ప్రాంతాన్ని అది నిలుపుకోలేకపోయింది. అనేక అనుభవాలను చూసిన తరువాత పుతిన్ సేనలు వ్యూహాన్ని మార్చాయి. పశ్చిమ దేశాలు ఆశించినట్లు ఆంక్షలతో రష్యా కుదేలు కాలేదు. పోరు విషయంలో తటస్థంగా ఉన్నప్పటికీ భారత్, చైనా దాని నుంచి చమురు, ఇతర ఉత్పత్తులు కొనుగోలు చేసి ఒక విధంగా ఆర్థికంగా ఎంతగానో ఆదుకున్నాయి. అవి కూడా లబ్ధి పొందాయి. ఇదొక కొత్త అనుభవం.



ఎం. కోటేశ్వరరావు

నాటో కూటమి దేశాలు సృష్టించిన ఉక్రెయిన్ సంక్షోభం అక్షరాలా పదకొండు వందల తొంభై ఆరవ రోజులో ప్రవేశించింది. ఎప్పుడు, ఎలా ముగుస్తుందో తెలియదు. ఆదివారం నాడు రష్యా గడ్డ మీద ఆపరేషన్ స్పైడర్ వెబ్ (సాలె గూడు) పేరుతో ఉక్రెయిన్ జరిపిన డ్రోన్ల దాడిలో భారీ మొత్తంలో నష్టం చేకూర్చినట్లు జెలెన్‌స్కీ ప్రకటించాడు. దాన్ని ఉగ్రవాద చర్యగా వర్ణించిన రష్యా ప్రతిగా వెంటనే పెద్ద ఎత్తున దాడి చేసింది. ఉక్రెయిన్ చర్య మీద మంగళవారం నాడు ఇది రాసిన సమయానికి అటు డోనాల్డ్ ట్రంప్ వైపు నుంచి ఇటు వ్లదిమిర్ పుతిన్ నుంచి ఎలాంటి స్పందన వెలువడలేదు. దాడి గురించి ఉక్రెయిన్ తమకు ఎలాంటి ముందస్తు సమాచారమూ ఇవ్వలేదనే ఒక్క మాట మాత్రమే అమెరికా అధ్యక్ష భవనం నుంచి వెలువడింది. సోమవారం నాడు టర్కీ నగరమైన ఇస్తాంబుల్‌లో రెండు దేశాల మధ్య యుద్ధ ఖైదీలు, మరణించిన వారి మృతదేహాల మార్పిడికి సంబంధించిన అవగాహన కుదిరింది. మూడు రోజుల పాటు కాల్పుల విరమణ చేస్తామని రష్యా ప్రతిపాదిస్తే బేషరతుగా అంగీకరించాలని ఉక్రెయిన్ చేసిన ప్రతిపాదనను పుతిన్ దూతలు తిరస్కరించారు. పరిస్థితి నివురుగప్పిన నిప్పులా ఉంది. యుద్ధం అన్న తరువాత రెండు వైపులా నష్టం ఉంటుంది. మూడున్నరేళ్ల రష్యా మిలిటరీ చర్యలో ఉక్రెయిన్ ఇప్పటి వరకు కోల్పోయిన ప్రాంతం, ఇతర వాటితో పోల్చితే ఆదివారం నాటి రష్యా నష్టం పెద్దదేమీ కాదు. ఉక్రెయిన్ దాడిని అవకాశంగా తీసుకొని పశ్చిమ దేశాల పండితులు రష్యన్ సామర్థ్యం గురించి కథనాలు వండి వారుస్తున్నారు, ప్రచార దాడికి పూనుకున్నారు.

వేల కిలోమీటర్ల దూరంలో ఉన్న సైబీరియాతో సహా రష్యా భూభాగంలోకి ఉక్రెయిన్ డ్రోన్లను ఎలా పంపింది? ఏక కాలంలో ఐదు వైమానిక స్థావరాల మీద ఎలా దాడి చేసింది? అన్నది ఇంకా బహిర్గతం కావాల్సి ఉంది. ఈ పథకాన్ని రచించేందుకు తమకు పద్దెనిమిది నెలలు పట్టిందని జెలెన్‌స్కీ చెప్పుకున్నప్పటికీ పశ్చిమ దేశాలన్నింటి ఉమ్మడి హస్తం దీనివెనుక లేకుండా ఉక్రెయిన్‌కు అంత శక్తి లేదు. అంతర్గతంగా రష్యాలో కొందరు చేతులు కలిపిన కారణంగానే డ్రోన్ల రవాణా జరిగిందన్నది ప్రాథమిక సమాచారం. రష్యా పత్రిక 'మాస్కో టైమ్స్' కథనం సారాంశం ఇలా ఉంది. ఉక్రెయిన్ నగరాల మీద బాంబులు వేసేందుకు ఉపయోగించే బాంబర్లు, రాడార్ విమానాన్ని ధ్వంసం చేసినట్లు ఉక్రెయిన్ చెప్పినదాన్ని నిర్ధారించుకోవాల్సి ఉంది. వీటిలో పది కంటే తక్కువే మిలిటరీ సర్వీసులో ఉన్నాయి. మరో రెండింటిని 2024లో ఉపరితలం నుంచి ప్రయోగించే క్షిపణులతో ఉక్రెయిన్ కూల్చివేసింది. మూడున్నర సంవత్సరాలలో ఇది రష్యాకు మూడవ పెద్ద దెబ్బ.

చెక్క పెట్టెలలో 117 డ్రోన్లను ఉంచి రష్యా ట్రక్కులలోనే రహస్యంగా తరలించామని, రిమోట్ కంట్రోలుతో చెక్క పెట్టెల మూతలను తొలగించి డ్రోన్లతో దాడి చేసినట్లు ఉక్రెయిన్ పేర్కొన్నది. వైమానిక కేంద్రాల సమీపం నుంచి వాటిని ప్రయోగించినట్లు రష్యా రక్షణ మంత్రిత్వశాఖ చెప్పింది. మూడు కేంద్రాల మీద జరిగిన దాడిని తిప్పికొట్టినట్లు పేర్కొన్నది. పర్యవసానాలు, రష్యన్ మిలిటరీ సామర్థ్యాన్ని అంచనా వేయటం ఈ దశలో కష్టం. ఇదీ 'మాస్కో టైమ్స్' మరుసటి రోజు విశ్లేషణ. ఉక్రెయిన్ దాడి మీద రష్యా ఎలా స్పందిస్తుందోనని ప్రపంచమంతా ఎదురుచూస్తున్నది.

రష్యన్ మిలిటరీ వైమానిక, పెద్ద డ్రోన్ల దాడిని ఎలా ఎదుర్కోవాలా అన్నదాని మీదే భద్రత గురించి దృష్టి సారించింది తప్ప భూమి మీద నుంచి డ్రోన్లను ప్రయోగించి దెబ్బతీసే ఎత్తుగడల గురించి కేంద్రీకరించలేదన్నది ప్రాథమికంగా కనిపిస్తున్నది. తక్కువ ఎత్తులో సమీపం నుంచి దాడి చేసే చిన్న డ్రోన్ల గురించి దృష్టి సారించలేదు. ఇది ఒక్క రష్యాకే కాదు యావత్ ప్రపంచానికి ఒక మిలిటరీ గుణపాఠం. మాస్కోలోని ప్రధాన గూఢచార కార్యాలయం సమీపం నుంచే స్పైడర్ వెబ్ కమాండ్ సెంటర్‌ను ఏర్పాటు చేసి రిమోట్ కంట్రోల్‌తో పని చేయించారని చెబుతున్నారు, నిర్ధారించుకోవాల్సి ఉంది. ఈ దాడి తరువాత పుతిన్‌పై ట్రంప్ పట్టు పెరుగుతుందని కొందరు భావిస్తున్నారు. ఇప్పటి వరకు రష్యాకు అనుకూలంగా పరిస్థితి ఉందని వేసిన అంచనాలను సవరించుకోవాలని సూచిస్తున్నారు. అందువలన రష్యా డిమాండ్ చేస్తున్న షరతులతో ఒప్పందానికి అంగీకరించే అవకాశం ఉండదని సూత్రీకరిస్తున్నారు. ఇంతకు ముందే ఆ షరతులకు ట్రంప్ అంగీకరించలేదని, ఇప్పుడు మరింతగా వైఖరి గట్టిపడుతుందని అంటున్నారు. దాడికి ముందే గత కొద్ది రోజులుగా రష్యా మీద మరింత కఠిన వైఖరి తీసుకోవాలని, ఆంక్షల తీవ్రతను పెంచాలనే ఒత్తిడి ట్రంప్ మీద వస్తున్నది, ఐరోపా దేశాలు బహిరంగంగానే చెప్పాయి. పుతిన్ స్వయంగా కాల్పుల విరమణకు అంగీకరించకపోతే కొత్త ఆంక్షలను అమలు జరుపుతామనే సందేశాన్ని పంపగలడని విశ్లేషకులు చెబుతున్నారు. నాటో ప్రధాన కార్యాలయంలో అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్‌సేత్ ఫిబ్రవరిలో మాట్లాడుతూ 2014కు ముందు కలిగి ఉన్న ప్రాంతాలన్నీ తిరిగి వస్తాయని ఉక్రెయిన్ భావించటం వాస్తవ విరుద్ధమన్నాడు. ఇప్పుడు ధ్వంసం చేశామని చెబుతున్న ఫైటర్‌లు రష్యా దగ్గర ఉన్నవాటిలో ఒక చిన్న భాగమే.

రష్యా మిలిటరీ బలగంతో పోల్చితే ఉక్రెయిన్ ఏ మాత్రం పోల్చటానికి లేదు. అయినప్పటికీ మూడున్నర సంవత్సరాలుగా అది నిలిచి ఎదిరిస్తున్నది. కొందరు చెబుతున్నదాని ప్రకారం ఉక్రెయిన్ తన సమాచారం మొత్తాన్ని మైక్రోసాఫ్ట్‌కు తరలించింది. దాని క్లౌడ్ సేవలను ఉపయోగించుకుంది. పలు పశ్చిమ దేశాలు సమన్వయం చేసుకొని రష్యా మీద సైబర్ దాడులు జరిపాయి. ఎలన్ మస్క్ స్పేస్ ఎక్స్ కంపెనీ స్టార్ లింక్‌ను అందచేసింది. ఇది ఉక్రెయిన్ సమాచార వ్యవస్థలను పటిష్టం కావించింది. ఒక్క మాటలో చెప్పాలంటే అమెరికాతో సహా నాటో దేశాలన్నీ తమ సర్వ శక్తులను ఉక్రెయిన్ మీద వడ్డి అనేక విధాలుగా సాయపడ్డాయి. వాటిలో ఆధునిక డ్రోన్ల ఉత్పత్తి ఒకటి. ఇది రష్యా కంటే ఆధునికమైన వాటిని ముందుగానే రూపొందించేందుకు తోడ్పడింది. గూఢచార సమాచారం, ఆధునిక ఆయుధాల అందచేత గురించి చెప్పనవసరం లేదు. ఒక చిన్న దేశం రష్యాను ఓడించిందనే ప్రచార దాడికి దాన్ని ఒక సాధనం చేసుకోవాలని చూశాయి. మరోవైపున ఆర్థికంగా ఆంక్షలతో ఎలా దెబ్బ తీశాయో చెప్పనవసరం లేదు. ఇంత చేసినప్పటికీ వాటన్నింటినీ రష్యా అధిగమిస్తూ ఇప్పటి వరకు ఐదో వంతు ఉక్రెయిన్ భూభాగాన్ని తన అధీనంలోకి తెచ్చుకోగలిగింది. అనేక మౌలిక వ్యవస్థలను ధ్వంసం చేయగలిగింది.

నాటో దేశాలు ఉక్రెయిన్‌ను నిలిపేందుకు ఎంత చేసినా అవి సఫలం కాలేకపోతున్నాయి. ఆయుధాలు ఇచ్చినా వాటిని వినియోగించే నైపుణ్యం ఉక్రెయిన్ మిలిటరీకి లేదని తేలింది. అంతే కాదు అవసరమైన సంఖ్యలో సైనికుల సంఖ్య కూడా లేదు. రష్యాలో ఉన్న రక్షణ ఉత్పత్తుల మౌలిక వ్యవస్థ ఎంతో ముఖ్యమైనది. రోజురోజుకూ రష్యాకు అనుకూలంగా పరిస్థితులు మారటంలో అది కూడా ముఖ్యపాత్ర పోషిస్తున్నది. అయితే తెల్లవారేసరికి రష్యా పైచేయి సాధిస్తుందని అర్థం కాదు. పోరు దీర్ఘకాలం సాగినందున ఉక్రెయిన్‌కు లభించిన సాయాలన్నీ తాత్కాలికం తప్ప ముఖ్యంగా ఆయుధాలు శాశ్వతం కాదు. ముందే చెప్పుకున్నట్లు అనేక ప్రాంతాలు రష్యా స్వాధీనంలోకి వచ్చాయి. ఇది రష్యాకు అనుకూలతలను పెంచింది. మిలిటరీ జవాన్ల సంఖ్యలో రష్యాదే ఆధిపత్యం. అందువల్లనే దాని ఆధీనంలోకి వచ్చిన ప్రాంతాల మీద పట్టు నిలుపుకుంటోంది. ఉక్రెయిన్‌కు తగినన్ని బలగాలు లేని కారణంగా రష్యాలో ఆక్రమించుకున్న కురుస్కు ప్రాంతాన్ని అది నిలుపుకోలేకపోయింది. అనేక అనుభవాలను చూసిన తరువాత పుతిన్ సేనలు వ్యూహాన్ని మార్చాయి. పశ్చిమ దేశాలు ఆశించినట్లు ఆంక్షలతో రష్యా కుదేలు కాలేదు. పోరు విషయంలో తటస్థంగా ఉన్నప్పటికీ భారత్, చైనా దాని నుంచి చమురు, ఇతర ఉత్పత్తులు కొనుగోలు చేసి ఒక విధంగా ఆర్థికంగా ఎంతగానో ఆదుకున్నాయి. అవి కూడా లబ్ధి పొందాయి. ఇదొక కొత్త అనుభవం. ★

**మీ వ్యాసాలను పంపాల్సిన మెయిల్ :
editpageps @gmail.com**

మణిపూర్‌లోని నాగా ప్రాంతాల్లో కుకీలపై విధించిన నిషేధాన్ని నాగా కమిటీ నిలిపివేసింది. కాంగ్‌పోక్పీ జిల్లా లియాంగ్ మైలోని నాగా గ్రామం కొన్సారంపై ఏప్రిల్‌లో జరిగిన దాడికి ప్రతిస్పందనగా జూన్ 2 నుండి కుకీలపై నిషేధాన్ని విధించిన సంగతి తెలిసిందే. శాంతి భద్రతల దృష్ట్యా కొంతకాలం నిషేధాన్ని ఉపసంహరించుకుంటున్నట్లు స్థానిక ప్రజల పూర్వీకుల భూమి రక్షణ కమిటీ (సిపిపిపిఎల్-నాగా కమిటీ) తెలిపింది.

జెఇఇ అడ్వాన్స్‌డ్ 2025
9,404 మంది మహిళా అభ్యర్థుల ఉత్తీర్ణత

● 2017 తరువాత అత్యధికం

న్యూఢిల్లీ : జెఇఇ అడ్వాన్స్‌డ్ 2025 ఫలితాల్లో మహిళలు సత్తాచాటారు. రికార్డు స్థాయిలో 9,404 మంది మహిళా అభ్యర్థులు ఉత్తీర్ణత సాధించారు. 2017 తరువాత ఈ స్థాయిలో అమ్మాయిలు ఉత్తీర్ణత సాధించడం ఇదే మొదటిసారి. 2017లో 7,137 మంది (14.1 శాతం) మహిళా అభ్యర్థులు ఉత్తీర్ణత సాధించారు. తాజాగా మళ్లీ 9,404 మంది (17.3 శాతం) మహిళా అభ్యర్థులు ఉత్తీర్ణత సాధించడంతో ఎక్కువ మంది మహిళలు స్టెమ్ కోర్సుల్లో ప్రవేశించేలా ప్రోత్సహిస్తుందని విద్యా రంగ నిపుణులు చెబుతున్నారు. మోషన్ ఎడ్యుకేషన్ వ్యవస్థాపకుడు, సిఇఒ నితిన్ విజయ్ మాట్లాడుతూ మహిళా అభ్యర్థులు సానుకూల ధోరణితో విజయాలు సాధిస్తున్నారని చెప్పారు. 2023లో ఐఐటీల్లో కొత్తగా 1,364 బిటెక్ సీట్లు పెంచడం, 20 శాతం మహిళా సూపర్ న్యూమరీ కోటా జతచేయడంతో మహిళా అభ్యర్థులకు అవకాశాలు పెరిగాయని తెలిపారు. మహిళా అభ్యర్థుల ఉత్తీర్ణత, అవకాశాలు కూడా పెరుగుతుండటంతో భవిష్యత్‌లో దేశంలోని ప్రధాన సాంకేతిక సంస్థల్లో స్త్రీ, పురుష అంతరాలు తగ్గుతాయనే విశ్వాసం కలుగుతుందని అన్నారు. జెఇఇ అడ్వాన్స్‌డ్ 2025కి మొత్తంగా దాదాపు 1.90 లక్షల మంది విద్యార్థులు హాజరుకాగా, వీరిలో సుమారు 43 వేల మంది మహిళా అభ్యర్థులు. ఐఐటీల్లో 20 శాతం మహిళా సూపర్ న్యూమరీ కోటా అమలు కొనసాగుతున్న కారణంగా అఖిల భారత ర్యాంకుల్లో టాప్- 25 వేల వరకూ ర్యాంకుల్లో నిలిచిన మహిళలకు ప్రవేశం లభించే అవకాశం ఉంది. మేలో జరిగిన జెఇఇ అడ్వాన్స్‌డ్ 2025 పరీక్ష కఠినంగా ఉందని నిపుణులు చెబుతున్నారు. గణితం పేపరు చాలా కఠినంగా ఉందని చెప్పారు. సమాధానాలు రాబట్టడానికి ఎక్కువ సమయం తీసుకునే ప్రశ్నలు ఉన్నాయని తెలిపారు. భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం పేపర్లు కూడా ఇదే విధంగా ఉన్నాయని చెప్పారు.

ట్రంప్ ఫోన్ చేయగానే.. లొంగిపోయారు

ప్రధానిపై రాహుల్ గాంధీ

భోపాల్ : ఆపరేషన్ సిందూర్ సమయంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఫోన్ చేసి 'లొంగిపోండి' అనగానే, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ లొంగిపోయారని కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. భోపాల్ మంగళవారం జరిగిన కాంగ్రెస్ సంగతన్ (సృజన్) అభియాన్ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. 'నాకు ప్రస్తుత బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ నాయకుల గురించి బాగా తెలుసు. వారిపై కొంచెం ఒత్తిడి తెచ్చి, కొంచెం నెట్టండి. వారు భయంతో పారిపోతారు. ఉదాహరణకు ట్రంప్ ఒక్క ఫోన్ చేసి 'మోడీ జీ, మీరు ఏం చేస్తున్నారు? లొంగిపోండి' అనగానే మన ప్రధాని మోడీ 'ఎస్ సార్' అని చెప్పి ట్రంప్ మాటను పాటించారు' అని రాహుల్ విమర్శించారు. 'ఫోన్ కాల్స్ లేని 1971 యుద్ధ సమయంలో ఒక విమానం వచ్చింది. అయినా ఇందిరా గాంధీ 'నేను చేయాల్సింది నేను చేస్తాను' అని అన్నారు. అదే తేడా. అదే వ్యక్తిత్వం. స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి వారికి (ఆర్‌ఎస్‌ఎస్, బిజెపికి) లొంగిపోయిన లేఖలు రాసే అలవాటు ఉంది. గాంధీజీ, నెహ్రూ, సర్దార్ పటేల్.. లొంగిపోయిన వ్యక్తులు కాదు. అగ్రరాజ్యాలను ఎదిరించిన వ్యక్తులు' అని రాహుల్ తెలిపారు.

జిఎస్‌టి జరిమానా కట్టాల్సిందే

● 'పతంజలి'కి అలహాబాద్ హైకోర్ట్ షాక్

అలహాబాద్ : తనపై విధించిన రూ.273.50 కోట్ల జిఎస్‌టి జరిమానాను సవాలు చేస్తూ పతంజలి ఆయుర్వేద లిమిటెడ్ దాఖలు చేసిన పిటిషన్‌ను అలహాబాద్ హైకోర్ట్ తోసిపుచ్చింది. క్రిమినల్ విచారణ తర్వాతే ఇలాంటి జరిమానాలు విధించాలన్న పతంజలి వాదనతో న్యాయమూర్తులు శేఖర్ బి. సరాఫ్, విపిన్ చంద్ర దీక్షిత్‌తో కూడిన డివిజన్ బెంచ్ ఏకీభవించలేదు. క్రిమినల్ కోర్టు విచారణ అవసరం లేకుండానే సివిల్ వ్యాజ్యం ద్వారా జీఎస్టీ చట్టంలోని సెక్షన్ 122 కింద పన్ను అధికారులు జరిమానాలు విధించవచ్చునని బెంచ్ తేల్చి చెప్పింది. జిఎస్‌టి జరిమానా ప్రొసీడింగ్స్‌కు సివిల్ స్వభావం ఉన్నదని, కాబట్టి వాటిపై సంబంధిత అధికారులు నిర్ణయం తీసుకోవచ్చునని వివరణ ఇచ్చింది. పతంజలి ఆయుర్వేదిక్ లిమిటెడ్‌కు హరిద్వార్ (ఉత్తరాఖండ్), సోనీపట్ (హర్యానా), అహ్మద్‌నగర్ (మహారాష్ట్ర)లో తయారీ కేంద్రాలు ఉన్నాయి. ఈ సంస్థల లావాదేవీలు అనుమానాస్పదంగా ఉన్నాయంటూ అధికారులకు సమాచారం అందడంతో దర్యాప్తు జరిపారు. వస్తువులను సరఫరా చేయకుండా కేవలం కాగితాలపై పన్ను ఇన్వాయిస్‌లు చూపిందంటూ దర్యాప్తు సందర్భంగా ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఘజియాబాద్‌కు చెందిన జిఎస్‌టి ఇంటెలిజెన్స్ డైరెక్టర్ జనరల్ (డిజిజిఐ) గత సంవత్సరం ఏప్రిల్ 19న పతంజలి ఆయుర్వేద్‌కు షోకాజ్ నోటీసు ఇచ్చారు. జిఎస్‌టి చట్టంలోని సెక్షన్ 122 (1) కింద రూ.273.51 కోట్ల జరిమానాను అందులో ప్రతిపాదించారు. ఆ తర్వాత ఈ ఏడాది జనవరి 10న జారీ చేసిన ఉత్తర్వు ద్వారా పన్ను డిమాండ్లను ఉపసంహరించుకున్నారు. అయినప్పటికీ జరిమానా ప్రొసీడింగ్స్‌ను కొనసాగించాలని ఆదాయపన్ను శాఖ అధికారులు నిర్ణయించారు. దీంతో పతంజలి సంస్థ న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. ఇరు పక్షాల వాదనలు విన్న అనంతరం పతంజలి పిటిషన్‌ను కొట్టివేస్తూ న్యాయస్థానం తీర్పు ఇచ్చింది.

దక్షిణ కొరియా కొత్త అధ్యక్షుడు లీజే

● ప్రమాణ స్వీకారం నేడే



సియోల్ : దక్షిణ కొరియా నూతన అధ్యక్షుడిగా లీ జే మియంగ్ ఎన్నికయ్యారు. డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థి అయిన 60 ఏళ్ల లీ జేకు 90 శాతం ఓట్లు పూర్తయ్యే సరికి 48.9 శాతం ఓట్లు లభించాయి. పదవీచ్యుతుడైన మాజీ అధ్యక్షుడు, పీపుల్ పవర్ పార్టీ (పిపిపి) అభ్యర్థి యూన్ సుక్ యోల్‌కు 42.6 శాతం ఓట్లు లభించాయి. యూన్ సుక్ యోల్ తన ఓటమిని అంగీకరించారు. కొత్త అధ్యక్షుడిని ఎన్నుకునేందుకు లక్షలాదిమంది దక్షిణ కొరియన్లు మంగళవారం తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. పోలింగ్ ముగిసిన వెంటనే ఓట్ల లెక్కింపు ప్రారంభమైంది. దక్షిణ కొరియాలో 70శాతానికి పైగా ఓట్ల లెక్కింపు పూర్తయితే విజేత ఎవరో తేలిపోతుంది. బుధవారమే కొత్త అధ్యక్షుడు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. దేశంలో సైనిక పాలన విధించినందుకు అధ్యక్షుడు యూన్ సుక్ యోల్‌ను అధికారం నుండి తొలగించడంతో కొత్త అధ్యక్షుడిని ఎన్నుకోవాల్సి వచ్చింది. లీ జే మియంగ్ ఈ ఎన్నికల్లో విజయం సాధిస్తారని ఎన్నికల సర్వేలు వెల్లడించాయి. లీ జే మియంగ్ 50శాతానికి పైగా ఓట్లు సాధిస్తారన్న ఎగ్జిట్ పోల్స్ అంచనాలు నిజమయ్యాయి. పాలక కన్జర్వేటివ్‌లపై ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. కిమ్ మూన్ సూకికి చెందిన పీపుల్ పవర్ పార్టీలో అంతర్గత కుమ్ములాటలు ఓటమికి కారణమైనట్లు తెలుస్తోంది. గత ఆరు మాసాలుగా దేశంలో యూన్‌కు వ్యతిరేకంగా, అనుకూలంగా పెద్ద సంఖ్యలో ర్యాలీలు కొనసాగుతున్నాయి. యూన్ అభిశంసన, అసమ్మతి కారణంగా నాయకత్వ స్థానంలో శూన్యం నెలకొనడంతో ఉన్నత స్థాయిలో దౌత్య కార్యకలాపాలు దెబ్బతిన్నాయి. ఇటువంటి పరిస్థితుల నేపథ్యంలోకొత్త అధ్యక్షుడు మందగించిన ఆర్థిక వ్యవస్థతో పాటూ పలు సవాళ్లను ఎదుర్కొనాల్సి వుంది.

పురోగతిని ఆశించడం సరికాదు!

● శాంతి చర్చలపై రష్యా వ్యాఖ్యలు ● కీవ్ ఆదేశాల మేరకే వంతెన పేల్చివేత

మాస్కో : రష్యా, ఉక్రెయిన్ మధ్య జరిగే శాంతి చర్చల్లో వెంటనే పురోగతి వుంటుందని ఆశించడం సరికాదని క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కొవ్ వ్యాఖ్యానించారు. చర్చల్లోని సంక్లిష్టతలను పరిగణనలోకి తీసుకుంటే తక్షణ పరిష్కారాలు లేదా పురోగతులు వుంటాయని ఆశించడం ఏ మాత్రమూ సరికాదని అన్నారు. ఇస్తాంబుల్‌లో ఇరు పక్షాల మధ్య సోమవారం జరిగిన చర్చల నేపథ్యంలో ఆయన వ్యాఖ్యలు వెలువడ్డాయి. పెద్ద సంఖ్యలో ఖైదీల మార్పిడికి ఆ సమావేశంలో అంగీకారం కుదిరింది. శాంతి ఒప్పందానికి దారి తీసే ప్రణాళికలను రూపొందించిన మెమోరాండంలను ఇరు పక్షాలు పరస్పరం మార్చుకున్నాయి. చర్చలపై వ్యాఖ్యానిస్తూ పెస్కోవ్, ఘర్షణలకు మూల కారణాలను పరిష్కరించే లక్ష్యంతో రూపొందించిన అనేక నిబంధనలు, సుస్థిర పరిష్కారం దిశగా సాగేందుకు చేపట్టాల్సిన చర్యలతో కూడిన మెమోరాండం ఉక్రెయిన్ ప్రతినిధి బృందానికి అందజేశామని తెలిపారు. ఉక్రెయిన్ ప్రభుత్వ ఆదేశాల మేరకే వంతెన పేల్చివేతకు ఆదేశాలు జారీ చేశారని రష్యా విమర్శించింది. రైళ్ల పట్టాలు తప్పడానికి దారి తీసిన ఈ పేలుళ్లపై రష్యా దర్యాప్తు కమిటీ (సిఐఆర్) ప్రతినిధి స్వెత్లానా పెట్రెంకో స్పందిస్తూ, తమ దాడులతో పెద్దసంఖ్యలో ప్రజలను ఇబ్బందుల పాల్జేయాలన్నదే వారి లక్ష్యమని అన్నారు. ఇలాంటి అమానవీయ నేరాలకు పాల్పడే వారిని తక్షణమే అదుపులోకి తీసుకుని శిక్షించాలని పేర్కొన్నారు.

సెమీస్‌కు సబలెంక, స్వైటెక్ ● ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ

పారిస్: ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ మహిళల సింగిల్స్ సెమీఫైనల్లోకి టాప్‌సీడ్, బెలారస్‌కు చెందిన అర్యానా సబలెంక, పోలండ్‌కు చెందిన 5వ సీడ్, ఇగా స్వైటెక్ ప్రవేశించారు. మంగళవారం జరిగిన తొలి క్వార్టర్‌ఫైనల్లో సబలెంక 7-6(7-3), 6-3తో 8వ సీడ్, చైనాకు చెందిన జంగ్‌ను చిత్తుచేయగా.. స్వైటెక్ 6-1, 7-5తో 13వ సీడ్, ఉక్రెయిన్‌కు చెందిన స్విటోలినాపై విజయం సాధించింది. గురువారం జరిగే సెమీఫైనల్లో సబలెంకతో ఇగా స్వైటెక్ తలపడనుంది. ఇతర క్వార్టర్‌ఫైనల్ పోటీల్లో 2వ సీడ్, కోకా గాఫ్.. అమెరికాకే చెందిన కీస్‌తో తలపడనుండగా.. మరో క్వార్టర్స్‌లో 6వ సీడ్ ఆండ్రీవా(రష్యా).. ఫ్రాన్స్‌కు చెందిన బోయ్‌సన్‌తో అమీతుమీ తేల్చుకోనుంది. ఇక పురుషుల సింగిల్స్ సెమీస్‌కు ఇటలీకి చెందిన 8వ సీడ్ మసెట్టి ప్రవేశించాడు. క్వార్టర్స్‌లో మసెట్టి 6-2, 4-6, 7-5, 6-2తో15వ సీడ్, టఫీ(అమెరికా)ను చిత్తుచేశాడు.

భారత మహిళల ఫుట్‌బాల్ జట్టుకు నిరాశ

కోల్‌కతా: భారత సీనియర్ మహిళల ఫుట్‌బాల్ జట్టు వరుసగా రెండో మ్యాచ్‌లోనూ ఓటమిపాలైంది. ఫిఫా మహిళల ఇంటర్నేషనల్ ఫ్రెండ్లీ మ్యాచ్‌లో భాగంగా మంగళవారం జరిగిన రెండో మ్యాచ్‌లో భారత్ 0-1తో ఏకైక గోల్ ఇచ్చి పరాజయాన్ని చవిచూసింది. ఏకైక గోల్‌ను ఉబ్బెకిస్తాన్ తరఫున రెండో అర్ధభాగం ప్రారంభంలో నీలుఫర్ కుద్రటోవా చేసింది. తొలి అర్ధభాగంలో ఉబ్జెకిస్తాన్‌ను నిలువరించిన భారత క్రీడాకారిణులు రెండో అర్ధభాగం ప్రారంభంలోనే గోల్ సమర్పించు కున్నారు. ఆ తర్వాత ప్రత్యర్థిజట్టుపై దాడులు చేసినా గోల్ చేయలేకపోయారు. తొలి అర్ధభాగం 21వ ని.లో భారత్‌కు గోల్ చేసి అద్భుత అవకాశం లభించింది. రంజిత కొట్టిన క్రాస్‌ను ప్యారీ జాక్సా హెడర్‌తో ఉబ్జెకిస్తాన్ గోల్ పోస్ట్‌లోకి పంపగా.. కీపర్ రిఫ్లెక్స్ సేవ్ చేయడంతో భారత్‌కు గోల్ దూరమైంది.

ఈశాన్య రాష్ట్రాల్లో వరదల బీభత్సం

యంత్రాంగం : ఈశాన్య రాష్ట్రాల్లో గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వరదలు, కొండచరియలు విరిగిపడిన ఘటనల్లో 36 మంది మరణించారు. 5.5 లక్షల మంది వరద బీభత్సానికి ప్రభావితులయ్యారు. వరద ప్రభావిత రాష్ట్రాలన్నిటినీ కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయపడుతుందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హామీ ఇచ్చారు. అస్సాం, సిక్కిం సిఎంలు హిమంత బిశ్వశర్మ, ప్రేమ్‌సింగ్ తమాంగ్, మణిపూర్ గవర్నర్ అజయ్ భల్లాలతో ప్రధాని ఫోన్ మాట్లాడి సమాచారాన్ని తెలుసుకున్నారు. అత్యధికంగా అస్సాంలో 11 మంది మరణించారు. అరుణాచల్ ప్రదేశ్‌లో 10 మంది, మేఘాలయలో ఆరుగురు, మిజోరాంలో ఐదుగురు, సిక్కింలో ముగ్గురు, త్రిపురలో ఒకరు మరణించారు.

IN THE COURT OF THE HON'BLE XIV ADDITIONAL DISTRICT JUDGE :: AT VIJAYAWADA
F.COP. No. 1169 of 2022

BETWEEN:
Abdul Joharunnisa .... Petitioners
AND
Abdul Nazeer
S/o. Abdul Kamal, Age 37 years,
R/o. D.No.7-17,
Poppulamillu Katta,
Indiranagar-2,Vijayawada,
Krishna District .... Respondent

Please take notice that the petitioner filed the above petition before the above said Hon'ble Court and the matter is posted to **17.06.2025** for your appearance.
Hence you are hereby required to appear before the Hon'ble Court on **17.06.2025** in person **or** through Advovcate failing which the matter will be decided in your absence.
By order of the Hon'ble Court **dt. 20.03.2025.**

S.A. Jilani, Advocate
D.No.18-8-20,
Gousia Masjid Complex,
Vijayawada .
Mobile: 9951686949
Vijayawada
Dt. 02.06.2025

बैंक ऑफ महाराष्ट्र Bank of Maharashtra भारत सरकार का उद्यम
బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర
భవానీపురం శాఖ : 1-3-106, విద్యాధరపురం, రవీంద్ర భారతి స్కూల్ వద్ద, విజయవాడ-520012. ఫోన్ : 9010002145, ఇ-మెయిల్: bom2145@mahabank.co.in

(బంగారం) వేలం విక్రయ నోటీసు

రుణ ఖాతాలలో రుణాన్ని క్రింద పేర్కొన్న వ్యక్తులు చెల్లించడంలో విఫలమయ్యారని దీని ద్వారా తెలియజేయడమైనది. వారికి హ్యాండ్ పోస్ట్ ద్వారా నోటీసులు పంపారు. అందువల్ల వారు **05.06.2025**న లేదా అంతకు ముందు చెల్లించాలని అభ్యర్థించారు, విఫలమైతే బకాయి మరియు ఇతర ఛార్జీలు మరియు తాకట్టు పెట్టిన సెక్యూరిటీలను రీడీమ్ చేసుకోడానికి పేర్కొన్న సెక్యూరిటీలను **06.06.2025**న **13.00 గం.కు** లేదా ఆ తర్వాత ఏదైనా అనుకూలమైన తేదీలో బ్యాంకుల ప్రాంగణంలో బ్యాంక్ యొక్క సంపూర్ణ అభీష్టానుసారం తదుపరి నోటీసు బ్యాంకు బహిరంగ వేలంలో రుణగ్రహీత ధరకు విక్రయిస్తుంది. బంగారం కొనుగోలుపై ఆసక్తి ఉన్న పార్టీలు ఆభరణాలు వేలంలో పాల్గొనవచ్చు.

క్ర సం.	లోన్ తేది	లోన్ అకౌంట్ నంబరు	రుణగ్రహీత పేరు మరియు చిరునామా	వేలం కొరకు రిజర్వు ధర
1	25.05.2023	60447285537	శ్రీ.కర్నాటి వెంకట రమణ, చిరునామా : 5-6-4-12, ఇ-సేవ వీధి, కలరా హాస్పిటల్, చిట్టినగర్, విజయవాడ-520001.	Rs.5,97,700/-

తేది : 03.06.2025
ప్రదేశం : విజయవాడ
సం/- శాఖ మేనేజర్
బిఓఎమ్, భవానీపురం శాఖ

यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India A Government of India Undertaking
అస్సెట్ రికవరీ బ్రాంచి (79170)
4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఎ.పి.-520001. Email: arb.vijayawada@unionbankofindia.bank

స్వాధీనత ప్రకటన

రూలు 8(1) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 ప్రకారం (స్థిరాస్తి పై)
సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (2వ) యాక్ట్, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) ప్రకారం **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ బ్రాంచి(79170), విజయవాడ** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారుడు సదరు చట్టంలోని సెక్షన్ 13(12)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 3 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **ఋణగ్రహీత/ధరఖాస్తుదారు : శ్రీ రఘుపతుల కిషోర్‌కుమార్, తండ్రి: ఆర్. సాయిబాబు,** డి.నెం.61-7/13-5, వి.ఫణిబాబు వీధి, బాలాజినగర్, విజయవాడ, కృష్ణా జిల్లా-520013, **హామీదారు : శ్రీమతి ఆర్.విజయలక్ష్మీ, భర్త: రఘుపతుల కిషోర్‌కుమార్,** డి.నెం.61-7/13-5, వి.ఫణిబాబు వీధి, బాలాజినగర్, విజయవాడ, కృష్ణా జిల్లా-520013, గార్లను బకాయి సొమ్ము **ది.07-02-2024 నాటికి రూ.60,84,516.22/- (అక్షరాల అరవై లక్షల యనభై నాలుగు వేల ఐదు వందల పదహారు రూపాయలు మరియు పైసలు ఇరవై రెండు మాత్రము)** నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **ది.07-02-2024న డిమాండు నోటీసు జారీచేయడమైనది.**
బకాయిసొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీతలు విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 13(4)తో అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు 8 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని **ది.02-06-2025న స్వాధీనం చేసుకోవడమైనదని** ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.
సదరు ఆస్తికి సంబంధించి ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా బకాయి పడిన సొమ్ము **ది.07-02-2024 నాటికి రూ.60,84,516.22/- (అక్షరాల అరవై లక్షల యనభై నాలుగు వేల ఐదు వందల పదహారు రూపాయలు మరియు పైసలు ఇరవై రెండు మాత్రము) మరియు తదుపరి జమకూడు వడ్డీ, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ బ్రాంచి(79170), విజయవాడ** వారి ఛార్జీకి లోబడి ఉంటాయని ఇందుమూలముగా ముఖ్యముగా ఋణగ్రహీతలను మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమైనది.
సదరు చట్టంలో సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారం ఋణగ్రహీత తనఖా ఆస్తిని గడువులోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసి ఉన్నది.

స్థిరాస్తి వివరములు

తనఖావుంచబడిన స్థిరాస్తి వివరములు: షెడ్యుల్-ఎ: విజయవాడ జిల్లా, పటమట సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు పరిధిలోని, కృష్ణా జిల్లా, పెనమలూరు మండలం, కానూరు గ్రామ పంచాయతి, కానూరు గ్రామం ఆర్.ఎస్ నెం.218/2ఎ నందలి 3630 చ॥గ॥ల విస్తీర్ణం గల స్థలమునకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** రోడ్డు & వాటర్ ఛానల్, **దక్షిణం:** కొత్తపల్లి రమాదేవి & కొత్తపల్లి రామ మోహనరావు మరియు ఇతరుల యొక్క ఆస్తి & పంచాయతి రోడ్డు, **పడమర:** శ్రీ విఘ్నేశ్వర రైస్‌మిల్ యొక్క ఆస్థి, **ఉత్తరం:** శ్రీ విఘ్నేశ్వర రైస్‌మిల్ యొక్క ఆస్థి.
షెడ్యుల్-బి: పైన తెలిపిన షెడ్యూలు-ఎ ఆస్తిలో నిర్మించబడిన **'రామసాయి అపార్ట్‌మెంట్స్'** లోని బ్లాక్-4, గ్రౌండ్ ఫ్లోర్ నందలి అసెస్‌మెంట్ నెం.5564, డోర్ నెం.12-65/83తో గల అపార్ట్‌మెంట్-4కు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** శూన్యాకాశము, **దక్షిణం:** అపార్ట్‌మెంట్ నెం.3, **పడమర:** శూన్యాకాశము, **ఉత్తరం:** శూన్యాకాశము.
పైన తెలిపిన నాలుగు హద్దుల మధ్య 530 చ॥అ॥లు ప్లింత్ ఏరియా గల ఫ్లాట్, సెల్లార్ పార్కింగ్ నందు 20చ॥అ॥ల టూవీలర్ పార్కింగ్‌తో పాటుఅన్ని ఉపకరణములు మరియు సౌకర్యములతో కలదు.
గమనిక: పైన పేర్కొన్న ఆస్తులకు సంబంధించి **ది.29-04-2024న** జారీచేయబడిన స్వాధీనత నోటీసు రద్దు చేయబడినది అని గమనించగలరు.
తేది : 02-06-2025 సం/- అధీకృత అధికారి
స్థలం : విజయవాడ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ బ్రాంచి, విజయవాడ.

స్వాధీనతా ప్రకటన

ఏదైతే, **మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) ("సదరు యాక్ట్") క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("సదరు యాక్ట్") యొక్క రూల్ 3తో చదువుతూ సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని 20.12.2024న డిమాండ్ నోటీసును జారీ చేయడమైనది.పిలువబడిన రుణగ్రహీతలు : విజయలక్ష్మి కాటబత్తుల మరియు ఉడత ఉదయ దుర్గా శివ గంగాధర వర ప్రసాద్ హామీదారులు మరియు తనఖాదారులు కాలమ్‌ను దిగువ పట్టికలో పేర్కొనబడిన ఎల్ఎఎన్ నం.: **SVIJA0002660** క్రింద మొత్తాన్ని తిరిగి చెల్లించమని కోరుతూ డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది.
మరియు తదనంతరం, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, తేది 31-03-2023న అసైన్‌మెంట్ అగ్రిమెంట్ ద్వారా మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ ఇచ్చిన సౌకర్యాల నుండి ఉత్పన్నమయ్యే రుణగ్రహీత/హామీదారులు/తనఖాదారు(లు) చెల్లించాల్సిన అప్పులకు సంబంధించి దాని అన్ని హక్కులు, టైటిల్, వడ్డీ మరియు ప్రయోజనాలను కేటాయించబడ్డాయి. సెక్యూరిటీ రసీదులను కలిగి ఉన్నవారి ప్రయోజనం కొరకు ఆర్సిల్-రిటైల్ లోన్ పోర్ట్‌ఫోలియో-087-ఎ-ట్రస్ట్ ("ఆర్సిల్") యొక్క ట్రస్టీగా తన సామర్థ్యంలో వ్యవహరించే అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్‌కు రుణగ్రహీత/ హామీదారు(లు) మరియు అంతర్లీన స్థిరాస్తితో సహా. తర్వాత, ఈ కేటాయింపు దృష్ట్యా, ఆర్సిల్ ఇప్పుడు మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ స్థానంలో ఉంది. మరియు రుణగ్రహీత/ హామీదారు(లు)/ తనఖాదారు(లు) పై అన్ని మరియు ఏవైనా చర్యలను ప్రారంభించడానికి/కొనసాగించడానికి మరియు రుణగ్రహీత/ హామీదారు(లు)/ తనఖాదారు(లు) పొందిన ఆర్థిక సౌకర్యాల కొరకు అమలు చేయబడిన మరియు సృష్టించబడిన హామీ మరియు సెక్యూర్డ్ ఇంట్రస్ట్ అమలుతో సహా ఆర్థిక పత్రాల క్రింద హక్కులు మరియు ప్రయోజనాలను అమలు చేయడానికి ఆర్సిల్‌కు హక్కు ఉంటుంది.
రుణగ్రహీత/హామీదారులు/తనఖాదారులు పేర్కొన్న మొత్తాలను చెల్లించడంలో విఫలమైనందున, క్రింద పేర్కొన్న తేదీలలో "ఎక్కడ ఉందో అది" మరియు "ఏది ఏమైనా ప్రాతిపదికన" రుణగ్రహీత/హామీదారులు/తనఖాదారులు మరియు మరింత ప్రత్యేకంగా సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుతూ సదరు యాక్ట్ యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (4) క్రింద అతను/ఆమెకు అందించిన అధికారాలను వినియోగించుకుంటూ క్రింద వివరించిన స్థిరాస్తిని దిగువసంతకందారులు స్వాధీనం చేసుకోవడమైనది.

రుణగ్రహీత మరియు హామీదారుల పేరు	డిమాండ్ నోటీసు	ఆస్తి వివరణ	స్వాధీనతా తేది

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (Union Bank of India)
అస్సెట్ రికవరీ బ్రాంచి (79170)
4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఎ.పి.-520001. Email: arb.vijayawada@unionbankofindia.bank

స్వాధీనత ప్రకటన

రూలు 8(1) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 ప్రకారం (స్థిరాస్తి పై)

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (2వ) యాక్ట్, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) ప్రకారం **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ బ్రాంచి(79170), విజయవాడ** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారుడు సదరు చట్టంలోని సెక్షన్ 13(12)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 3 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఋణగ్రహీతలు : 1) మెస్సర్స్ శ్రీ దత్త సాయి లాజిస్టిక్స్, తరుపున యజమానురాలు: శ్రీమతి లింగమనేని వనజా దేవి, డి.నెం.11-171, శ్రీమన్నారాయణ వీధి, అశోక్‌నగర్, కానూరు, పెనమలూరు మండలం, విజయవాడ-520007, 2) శ్రీమతి లింగమనేని వనజా దేవి, భర్త: శ్రీ లింగమనేని వెంకటేశ్వర ప్రసాద్, క్యాపిటల్ ఎంపైర్, ఓపస్ బ్లాక్, ఫ్లాట్ నెం.103, కానూరు నుండి నవత రోడ్డు, కానూరు, విజయవాడ-520007, హామీదారులు : 3) శ్రీ లింగమనేని వెంకటేశ్వర ప్రసాద్, తండ్రి: వెంకట సుబ్బారావు, క్యాపిటల్ ఎంపైర్, ఓపస్ బ్లాక్, ఫ్లాట్ నెం.103, కానూరు నుండి నవత రోడ్డు, కానూరు, విజయవాడ-520007, గార్లను బకాయి సొమ్ము ది.31-12-2024 నాటికి రూ.1,42,92,415.91 (అక్షరాల ఒక కోటి నలభై రెండు లక్షల తొంభై రెండు వేల నాలుగు వందల పదిహేను రూపాయలు మరియు తొంభై ఒక్క పైసలు మాత్రము) నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసినదిగా ది.19-03-2025న డిమాండు నోటీసు జారీచేయడమైనది.

బకాయిసొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీతలు విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 13(4)తో అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు 8 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని ది.02-06-2025న స్వాధీనం చేసుకోవడమైనదని ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సదరు ఆస్తికి సంబంధించి ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా బకాయి పడిన సొమ్ము ది.31-12-2024 నాటికి రూ.1,42,92,415.91/- (అక్షరాల ఒక కోటి నలభై రెండు లక్షల తొంభై రెండు వేల నాలుగు వందల పదిహేను రూపాయలు మరియు తొంభై ఒక్క పైసలు మాత్రము) మరియు తదుపరి జమకూడు వడ్డీ, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ బ్రాంచి(79170), విజయవాడ వారి ఛార్జీకి లోబడి ఉంటాయని ఇందుమూలముగా ముఖ్యముగా ఋణగ్రహీతలను మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమైనది. సదరు చట్టంలో సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారం ఋణగ్రహీత తనఖా ఆస్తిని గడువులోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసి ఉన్నది.

స్థిరాస్తి వివరములు

తనఖావుంచబడిన స్థిరాస్తి వివరములు: షెడ్యూల్-ఎ: కృష్ణా జిల్లా, గన్నవరం సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు, ఉంగుటూరు మండలం, పెదఅవుటుపల్లి గ్రామం ఆర్.ఎస్ నెం.92/6ఎ, అసెస్‌మెంట్ నెం.658, డోర్ నెం.5-147 నందలి 1016.4 చ॥గ॥ల విస్తీర్ణం గల స్థలమునకు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు: తూర్పు: నేషనల్ హైవే, దక్షిణం: షేక్ కాలేషా యొక్క ఆస్తి, పడమర: శ్రీ హర్ష లైమ్ ప్రొడక్ట్స్ శ్రీ లింగమనేని ఆగ్రో ప్రొడక్ట్స్‌కు అమ్మిన ఆస్తి, ఉత్తరం: శ్రీ హర్ష లైమ్ ప్రొడక్ట్స్ హక్కుగల 20 అ॥ల వెడల్పు గల మార్గము మరియు మార్గము తరువాత మెస్సర్స్ స్వప్న లైమ్ కెమికల్స్‌కు చెందిన భూమి. **షెడ్యూల్-బి:** కృష్ణా జిల్లా, గన్నవరం సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు, ఉంగుటూరు మండలం, పెదఅవుటుపల్లి గ్రామం ఆర్.ఎస్ నెం.120/15, అసెస్‌మెంట్ నెం.1779, డోర్ నెం.3-89/ఎ నందలి ఎ.0.27 సెంట్లు లేదా 1306.80 చ॥గ॥ల విస్తీర్ణం గల స్థలము అందులోని ఎసిసి షెడ్‌కు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు: తూర్పు: వేమూరి వెంకటేశ్వరరావు & రంగారావు యొక్క ఆస్తి, దక్షిణం: ఆళ్ల వెంకటరామయ్య మరియు ఇతరుల యొక్క ఆస్తి, పడమర: చెరువు గట్టు, ఉత్తరం: డొంక.

తేది : 02-06-2025
స్థలం : విజయవాడ
సం/- అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరి బ్రాంచి, విజయవాడ.

జి 7 సదస్సుకు భారత్‌కు అందని ఆహ్వానం

అల్బెర్టా : కెనడాలోని అల్బెర్టాలో ఈ నెల 15 నుంచి 17 వరకు జరగనున్న జి 7 సదస్సుకు భారత్‌కు ఇంకా ఆహ్వానం అందలేదు. దీంతో ఆరేళ్లలో తొలిసారి ఈ సదస్సుకు ప్రధాని మోడీ దూరంగా ఉండనున్నట్లు తెలుస్తోంది. జి7 సదస్సులో పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులు, రష్యా-ఉక్రెయిన్‌ల మధ్య దీర్ఘకాలంగా కొనసాగుతున్న యుద్ధంతో పాటు ప్రపంచం ఎదుర్కొంటున్న సవాళ్లపై చర్చించే అవకాశం ఉంది. ఈ సదస్సుకు ప్రధాని మోడీకి ఇంకా ఆహ్వానం పంపలేదు. ఆయన హాజరయ్యే అవకాశం లేదని సన్నిహిత వర్గాలు పేర్కొంటున్నాయి.

ఇది దౌత్య వైఫల్యమేనన్న కాంగ్రెస్

దౌత్యపరమైన అతి పెద్ద వైఫల్యం : కాంగ్రెస్

జి 7 సదస్సుకు ఇప్పటివరకు భారత్‌కు ఆహ్వానం అందకపోవడం మరో దౌత్యపరమైన అతిపెద్ద వైఫల్యంగా కాంగ్రెస్ విమర్శించింది. ఆరేళ్లలో మొదటిసారిగా విశ్వ గురు భారత్ జి 7 సదస్సులో పాల్గొనడం లేదని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. భారత్, పాక్‌ల మధ్య మధ్యవర్తిత్వానికి అమెరికాను అనుమతించడం దౌత్యపరం గా మొదటి వైఫల్యం కాగా, ఇది రెండవ వైఫల్యమని ఆయన పేర్కొన్నారు. కెనడాలోని అల్‌బెర్టాలో జరిగే ఈ సదస్సుకు అమెరికా, ఫ్రాన్స్, బ్రిటన్, జపాన్, ఇటలీ, కెనడా, జర్మనీ దేశాల నేతలు పాల్గొంటున్నారు. బ్రెజిల్, మెక్సికో, దక్షిణాఫ్రికా, ఉక్రెయిన్ అధ్యక్షులకు కూడా ఆహ్వానం అందిందని, కానీ భారత ప్రధాని మోడీకి ఇంతవరకు ఆహ్వానం అందలేదని రమేష్ తెలిపారు.

సిపిఎం కేంద్ర కమిటీ సమావేశం మంగళవారం ఢిల్లీలో ప్రారంభమైంది. నూతన కేంద్ర కమిటీ ఏర్పడిన తరువాత జరుగుతున్న తొలి సమావేశం ఇది. ఈ సమావేశానికి పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి రాఘవులు అధ్యక్షత వహించారు. సిపిఎం ప్రధాన కార్యదర్శి ఎంఎ బేబి రాజకీయ నివేదికను ప్రవేశపెట్టారు. ఐదవ తేదిన ఈ సమావేశం ముగుస్తుంది.

యుద్ధంలో నష్టాలు కాదు, ఫలితాలు ముఖ్యం !

- సిడిఎస్ జనరల్ చౌహాన్

పూనే : యుద్ధాలు జరిగినపుడు ఫలితం ఏమిటన్నది అన్నింటి కన్నా ప్రాధాన్యత కలిగిన అంశమని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ అనిల్ చౌహాన్ అన్నారు. తాత్కాలికంగా కలిగే నష్టాలు సైనిక బలగాల సామర్ధ్యాలపై ఎలాంటి ప్రభావాన్ని చూపబోవని చెప్పారు. పూనేలోని సావిత్రిబాయి పూలే యూనివర్శిటీలో మంగళవారం జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఆపరేషన్ సిందూర్ గురించి మాట్లాడినప్పుడల్లా మనకు జరిగిన నష్టాల గురించి మాట్లాడుతున్నారు, కానీ ఇది ముఖ్యమైన విషయం కాదు, అంతిమంగా ఫలితం ఏమిటి, మనం ఎలా ఎదుర్కొన్నామన్నది అత్యంత కీలకమైన అంశమని ఆయన స్పష్టం చేశారు. నష్టాలు, గణాంకాల గురించి మాట్లాడడం సరికాదని ఆయన ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. యుద్ధంలో ఒకవేళ ఎదురు దెబ్బలు తగిలినా, మన సామర్ధ్యాలు, నైతిక విలువలు కొనసాగించాల్సిన అవసరం వుందని అన్నారు. రాజకీయాలు, హింస వంటి వాటితో సహా యుద్ధంలో వుండే అనేక అంశాలను ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. ఆపరేషన్ సిందూర్‌లో కూడా యుద్ధం, రాజకీయాలు సమాంతరమైన రీతిలో చోటు చేసుకున్నాయన్నారు. పహల్గాం దాడికి ముందుగా పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ జనరల్ అసిం మునీర్, భారత్‌పై, హిందువులపై విషం చిమ్మారని చౌహాన్ గుర్తు చేశారు. భారత్‌లో రక్తపాతం సృష్టించాలనేది పాకిస్తాన్ లక్ష్యంగా వుందన్నారు. పాకిస్తాన్ ప్రేరేపిత తీవ్రవాదాన్ని నిలువరించడం, ఇకపై ఉగ్రవాదానికి భారత్ బందీ కాకుండా చూడడం ఆపరేషన్ సిందూర్ వెనుక గల లక్ష్యాలని చెప్పారు.

సుప్రీం తీర్పుతో దిగివచ్చిన తమిళనాడు గవర్నర్

స్థానిక సంస్థల్లో నామినేటెడ్ సభ్యులుగా వికలాంగుల బిల్లుకు ఆమోదముద్ర

చెన్నై : సుప్రీంకోర్టు తీర్పుతో తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్.రవి దిగివచ్చారు. తీర్పు వెల్లడించిన రెండు నెలల తర్వాత తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్.రవి మంగళవారం రెండు బిల్లులను ఆమోదించారు. తమిళనాడులోని 20వేలకు పైగా స్థానిక సంస్థల్లో నామినేటెడ్ సభ్యులుగా అంగవైకల్యంతో బాధపడేవారిని నియమించనున్నారు. పాలనా వ్యవహారాల్లో వారి వాణి కూడా వినిపించాలనే లక్ష్యంతో డిఎంకె ప్రభుత్వం తీసుకున్న చర్యల్లో భాగంగా రూపొందించిన బిల్లుకు గవర్నర్ ఆర్‌ఎన్ రవి ఆమోద ముద్ర వేశారు. అసెంబ్లీలో బిల్లు ఆమోదం పొందిన 45 రోజుల్లోగా గవర్నర్ ఆమోదముద్ర కూడా రావడంపై ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ స్పందించారు. మళ్లీ రాష్ట్ర ప్రభుత్వం కోర్టులకు వెళుతుందనే భయంతో గవర్నర్ చాలా త్వరగా బిల్లును ఆమోదించినట్లు వున్నారని మీడియా ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. పట్టణ స్థానిక సంస్థలకు ఎన్నికైన వారిలో 35మందే అంగవైకల్యంతో బాధపడుతున్నవారు వున్నారని అందువల్ల వారిని నామినేట్ చేయాలని ప్రభుత్వం భావించిందని చెప్పారు. 650 పట్టణ స్థానిక సంస్థలు, 12,913 గ్రామ పంచాయితీలు, 388 పంచాయితీ యూనియన్లు, 37 జిల్లా పంచాయితీలకు నామినేటెడ్ ప్రతినిధులుగా వికలాంగులను నియమించాలని కొత్త చట్టం నిర్దేశిస్తోంది. ఏప్రిల్‌లో బిల్లును రూపొందిస్తూ, స్థానిక పాలనలో వారి గొంతు వినబడాలని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.

సుప్రీంకోర్టు ఏం చెప్పిందంటే..

గవర్నర్ 10 బిల్లులను అడ్డుకోవడం చట్టవిరుద్ధం, ఏకపక్షం అని ఏప్రిల్ 8న ఇచ్చిన తీర్పులో సుప్రీంకోర్టు పేర్కొంది. బిల్లులను ఆమోదించడానికి కోర్టు తన ప్రత్యేక అధికారాలను వినియోగించింది. బిల్లులను అసెంబ్లీ రెండు సార్లు ఆమోదించిందని, గవర్నర్ వాటిని ఆమోదించి ఉండాల్సిందని జస్టిస్ జె.డి.పార్థివాలా, జస్టిస్ ఆర్.మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం అప్పట్లో వ్యాఖ్యానించింది. అసెంబ్లీలో మళ్లీ ఆమోదించి పంపించిన వాటిపై గవర్నర్ ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోకపోగా, రాష్ట్రపతికి నివేదించామంటూ కాలయాపన చేయడం చట్టవిరుద్ధమేనని, అందుకే రెండోసారి పంపిన తేదీ నుంచే అవి గవర్నర్ సమ్మతి పొందినట్లు పరిగణిస్తున్నామని ధర్మాసనం తీర్పునిచ్చిన సంగతి తెలిసిందే.

ఓటింగ్ శాతం సకాలంలో తెలుసుకునే సాంకేతిక వ్యవస్థ

- ఎన్నికల సంఘం కీలక నిర్ణయం
- మొదటిసారిగా బీహార్ ఎన్నికల్లో ప్రయోగం

న్యూఢిల్లీ : ఓటర్ల ఓటింగ్ శాతం విషయంలో ప్రతిపక్షాల నుంచి నిరంతరం ఆరోపణలను ఎదుర్కొంటున్న ఎన్నికల కమిషన్, కొత్త వ్యవస్థను ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. సకాలంలో ఓటింగ్ డేటాను అందించడానికి సాంకేతికత ఆధారిత వ్యవస్థను ప్రారంభిస్తున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం మంగళవారం ప్రకటించింది. అది ఒక క్రమ బద్ధీకరించిన, సాంకేతికతో నడిచే వ్యవస్థ అని స్పష్టం చేసింది. దీని వల్ల మాన్యువల్ రిపోర్టింగ్ పద్ధతిలో జరిగే ఆలస్యాన్ని గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొంది. 'ఈ కొత్త వ్యవస్థ ద్వారా, పోలింగ్ జరిగే రోజున ప్రతి రెండు గంటలకు ఒకసారి ప్రిసైడింగ్ అధికారులు (పిఆర్‌ఒ) కొత్త ఇసిఐఎన్ఇటి అప్లికేషన్‌లో ఓటర్ల ఓటింగ్‌ను నేరుగా నమోదు చేయగలుగుతారు. దీనివల్ల పోలింగ్ ట్రెండ్‌ను ఎప్పటికప్పుడు తెలుసుకోవడానికి వీలవుతుంది' అని ఇసి తెలిపింది. 'ఓటింగ్ డేటాను ఇప్పుడు పిఆర్‌ఓలు పోల్ ముగిసిన వెంటనే ఇసిఐఎన్ఇటిలో నమోదు చేస్తారు. వారు పోలింగ్ స్టేషన్ నుంచి బయలుదేరే ముందే ఈ ప్రక్రియ అంతా పూర్తి చేస్తారు. కనుక గతంలోలాగా ఆలస్యం జరిగే అవకాశం గణనీయంగా తగ్గుతుంది. నియోజక వర్గాల వారీగా నవీకరించిన ఓటింగ్ శాతం ఇప్పుడు యాప్‌లోనే అందుబాటులో ఉంటుంది. నెట్‌వర్క్ కనెక్టివిటీకి లోబడి ఇది ఉంటుంది' అని ఇసి స్పష్టం చేసింది.

మొదటిసారిగా బీహార్ ఎన్నికల్లో ప్రయోగం

ఇసిఐఎన్ఇటి సాంకేతిక వ్యవస్థను తొలిసారిగా ఈ ఏడాది చివర్లో జరగనున్న బీహార్ ఎన్నికల్లో ఎన్నికల సంఘం ఉపయోగించనుంది. ఈ ఎన్నికల్లో కొత్త యాప్ సేవలను ఎన్నికల సంఘం ఉపయోగిచే అవకాశం ఉంది. గతంలో ఓటింగ్ డేటాను మాన్యువల్‌గా సేకరించి, ఫోన్ కాల్స్, ఎస్ఎంఎస్ లేదా మెసేజింగ్ యాప్‌ల ద్వారా రిటర్నింగ్ ఆఫీసర్‌కు పంపేవారు. దీని వల్ల ఓటింగ్ శాతం చాలా ఆలస్యమయ్యేది.

క్షమాపణ చెప్పను

- 'థగ్ లైఫ్' కర్ణాటకలో విడుదల చేయం
- హైకోర్టుకు తెలిపిన కమల్‌హాసన్

బెంగళూరు : కన్నడ భాష తమిళం నుంచి ఉద్భవించిందన్న వ్యాఖ్యలపై క్షమాపణ చెప్పేందుకు ప్రముఖ నటుడు, రాజకీయ నేత కమల్‌హాసన్ నిరాకరించారు. తన సినిమా 'థగ్ లైఫ్' ఈనెల 5న దేశవ్యాప్తంగా విడుదలవుతున్నప్పటికీ, కర్ణాటక రాష్ట్రంలో విడుదల చేయకూడదని నిర్ణయించుకున్నట్లు మంగళవారం హైకోర్టుకు తెలిపారు. కర్ణాటక ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్స్‌తో పాటు అధికారులు రాష్ట్రంలో తన కొత్త సినిమా విడుదలను అడ్డుకోవద్దని ఆదేశించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను కర్ణాటక హైకోర్టు మంగళవారం విచారణ చేపట్టింది. కమల్‌హాసన్‌కు కన్నడ భాషపై అపారమైన గౌరవం ఉందని, ఇక చెప్పాల్సిందేమీ లేదని ఆయన తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు.

తమకు భద్రత అవసరం లేదని, కర్ణాటకలో తమ సినిమా విడుదల కాదని, ఫిల్మ్ చాంబర్‌తో చర్చలు జరుపుతామని చెప్పారు. 'మీరు కమల్ హాసన్ కావచ్చు.. కానీ, ఏ పౌరుడికీ ఇతరుల మనోభావాలను దెబ్బతీసే హక్కు లేదు.' అని న్యాయస్థానం పేర్కొంది. కన్నడ భాష తమిళం నుంచి ఉద్భవించిందని చెప్పినందుకు రాజగోపాలాచారి కన్నడ రచయితలకు క్షమాపణ చెప్పారని గుర్తు చేసింది.

THE FEDERAL BANK LIMITED
Regd. Office: Aluva, Kerala.
ZONAL OFFICE: 1st Floor, Halcyon Complex, No.9, St Marks Road, Bangalore-560 001.
e-mail:bgrr-cpc@federalbank.co.in Ph:080-22074610/24/25

DGRR/Pvt Sale/2025-26 — NOTICE FOR PRIVATE SALE OF GOLD — 03/06/2025

Notice is hereby given for the information of all concerned that Gold Ornaments pledged in the following Gold Loan accounts, with the under mentioned Branches of the Bank, which are overdue for redemption and [illegible] branches on any date after 15-06-2025 as shown below:

Br. Anakapalle: Door no 12-4-61, Lakshmi Narayana Towers, Pudimadaka Road, Beside Ramalayam, Anakapalle,Visakhapatnam-531001,Ph-08924-222910:- 13538400044607,13538400044713,13538400051205.
Br. Gajuwaka: D.NO:10-3-3, Kailash Nagar,60 Feet Road, Old Gajuwaka, Vishakhapattanam-530 026, Ph: 0891-2709828:- 16876400066028,16876400066036,16876400065731,16876400070616.
Br. Vijayawada/Patamata: Door.No: 59-14-1/2, Below Sankar Netralaya Hospital, Myneni Centre, Patamata, Vijayawada- 520 010, Ph no.0866-24775442 :- [illegible], 14606300009170,14606300009204,14606300009717,14606300010350,14606300010459,14606300010921, 14606300011531,14606300011549,14606300011846,14606300011853,14606300011879,14606300011895, 14606300013446,14606300013768. Br. Guntur: D.No.6-14-38, 14th Lane, 1st Cross, Arundel Pet, Guntur- 522 002, Ph No. 0863-2332277 :- [illegible] Br. Chittoor: 20-543/2, Sri Balaji Complex, Opp. Raghava Theatre, Jailkhana Road,Chittoor-517001, Ph. 08572-229177:- 16738400112844,16738400111358,16738400104787,16738400112687,16738400113040.
Br. Lingayapalem: D NO. 10-52, NH-5, Beside Srinivasa Kirana Shop,Lingayapalem, Guntur, Andra Pradesh- 522 005, Ph. 08636451414 :- 22496400032615,22496400037044,22496400037945.
Br. Kadapa: # 21/648-1, Prasad Towers, Salf Felf Street (Old Municipal Office Road), Near Ramesh Theater, Kadapa, Cuddapah, Andra Pradesh- 516 001 :- 23246400017101,23246400017606, 23246400018877,23246400019016,23246400019024,23246400017095,23246400019651,23246400019685.
Br. Vizianagaram: Door No.19-6-10, Fort Road, Vizianagram, Andhra Pradesh- 535 002 :- 23446400011043,23446400014823,23446400023378,23446400028872,23446400018519,23446400028146.
Br. Srikakulam: D.No: 5-7-8, Ground Floor, Krishna Park Junction,Srikakulam, Andhra Pradesh- 532001 Ph. No.: 7012045140 :- [illegible]
Br. Machilipatnam: 10/383-1A, Beside Vani Bakery, Balaramunipet, Srinivas Nagar Colony, Machilipatnam, Andra Pradesh- 521 001:- 26206400000041.

Bangalore 03-06-2025 — Vice President & Zonal Head

భీమవరం కుర్రాడు.. బ్రిటన్‌లో డిప్యూటీ మేయర్

భీమవరం : భీమవరం కుర్రాడికి టెన్నిస్ క్రీడలో ఉన్న ఆసక్తి అతడి జీవితాన్నే మలుపు తిప్పింది. టెన్నిస్ కోసం హైదరాబాద్ వెళ్లి, అక్కడి పరిచయాలతో లండన్ చేరుకుని డిప్యూటీ మేయర్‌గా ఎదిగాడు. ఆయనిది పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం మండలం, తుందుర్రు గ్రామం. ఆయన పేరు ఆరేటి ఉదయ్. గత నెల 21న జరిగిన ఎన్నికల్లో లండన్‌లోని రాయల్ బరో ఆఫ్ కెన్సింగ్టన్, చెల్సియా (ఆర్‌బికెసి) డిప్యూటీ మేయర్‌గా ఎన్నికయ్యారు. తండ్రి వెంకట సత్యనారాయణ ప్రముఖ కళాశాల ప్రిన్సిపల్‌గా పనిచేశారు. ఉదయ్ భీమవరంలో 7వ తరగతి చదివిన అనంతరం టెన్నిస్ మీద మక్కువతో హైదరాబాద్ చేరుకుని ఇంటర్మీడియట్ చదివాడు. తర్వాత డిగ్రీ కోసం మళ్లీ భీమవరం వచ్చాడు. నరసాపురంలో ఎంబిఎ చేశాడు. హైదరాబాద్లో టెన్నీస్ ఆడుతున్నప్పుడు ఏర్పడిన పరిచయాల ద్వారా లండన్ వెళ్లి యూనివర్సిటీ ఆఫ్ స్ట్రాత్‌క్లైడ్ నుంచి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో ఎంఎస్ పూర్తి చేశారు. యునైటెడ్ కింగ్‌డమ్ తెలుగు అసోసియేషన్ కార్యదర్శిగా పనిచేశారు. రాజకీయాల మీద ఆసక్తితో కన్జర్వేటివ్ పార్టీలో చేరి, దాని కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొన్నారు. 2018లో మొదటిసారి కౌన్సిలర్‌గా ఎన్నికయ్యారు. 2022లో మళ్లీ రెండోసారి ఎన్నికయ్యారు. ఇప్పుడు డిప్యూటీ మేయర్ స్థాయికి ఎదిగారు. 2026 వరకు ఈ పదవిలో కొనసాగ నున్నారు.

లండన్ నుంచి తన అనుభవాలను పంచుకుంటూ 'ఇంగ్లాండ్ మాజీ ప్రధాన మంత్రులు డేవిడ్ కామెరూన్, రిషి సునక్ నా రాజకీయ మార్గదర్శకులు' అని గర్వంగా చెప్పారు ఉదయ్. 'నేను చదువుకోవడానికి వచ్చాను. యూనివర్సిటీ ఎన్నికల్లో గెలిచాను. రాజకీయాల ద్వారా మాత్రమే మార్పు తీసుకురావచ్చు. 2018 నుంచి హోలాండ్ వార్డ్ కౌన్సిలర్‌గా పనిచేస్తున్నాను. లైసెన్సింగ్, పర్యావరణ కమిటీల్లో సభ్యునిగా, హౌసింగ్, రవాణా, పర్యావరణ సమస్యలపై ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తున్నాను. స్థానిక స్వచ్ఛంద సంస్థల ద్వారా కమ్యూనిటీ చర్చల్లో పాల్గొంటున్నాను' అని ఉదయ్ వివరించారు. ఉదయ్ కృషి, ఓపిక, దూరదృష్టి అందరికీ స్ఫూర్తినిస్తాయి. భారతీయ యువతకు ఇది ఒక గొప్ప సందేశం. ప్రతిభ, కృషి, సరైన అవకాశాలుంటే, ఎక్కడికైనా చేరుకోవచ్చు! గెలవొచ్చు.

పోలెండ్ అధ్యక్ష ఎన్నికల్లో నవ్‌రాకి గెలుపు



వార్సా : పోలెండ్ అధ్యక్ష ఎన్నికల్లో కన్జర్వేటివ్ అభ్యర్థి కరోల్ నవ్‌రాకి స్వల్ప మెజారిటీతో గెలుపొందారు. సోమవారం వెలువడిన ఈ అధ్యక్ష ఎన్నికల ఫలితాలు ఇయు అనుకూల ప్రభుత్వానికి పెద్ద ఎదురుదెబ్బగా భావిస్తున్నారు. నవ్‌రాకికి 50.89శాతం ఓట్లు వచ్చాయని ఎన్నికల కమిషన్ పేర్కొంది. ప్రధాని డొనాల్డ్ టస్క్ అనుసరిస్తూ వచ్చిన ఉదారవాద విధాన ఎజెండాను అడ్డుకోవడానికి అధ్యక్షుడికి వుండే వీటో అధికారాన్ని నవ్‌రాకి ఉపయోగించే అవకాశం వుందని భావిస్తున్నారు. ఆదివారం ఎగ్జిట్ పోల్ ఫలితాలు వెల్లడైన వెంటనే తానే విజయం సాధించినట్లు టస్క్ పాలక పార్టీ సివిల్ కొయిలేషన్ అభ్యర్థి, నవ్‌రాకి ప్రత్యర్థి రఫల్ ట్రజ్‌స్కోవిస్కీ ప్రకటించేసుకున్నారు. కానీ అతి స్వల్ప మెజారిటీతో నవ్‌రాకి విజయం సాధించడంతో అదే విషయాన్ని ఎక్స్ వేదికగా రఫల్ పంచుకున్నారు. పోలెండ్ అధ్యక్ష ఎన్నికల ఫలితాలపై ఆ ప్రాంత దేశాల అధినేతలు స్పందించారు. రొమేనియా, హంగరీ, చెక్ రిపబ్లిక్ నేతలు నవ్‌రాకిని అభినందించారు.

బనకచర్లను ఎట్టిపరిస్థితుల్లోనూ ఒప్పుకోం

- ఆపేందుకు అన్నీ చర్యలు తీసుకుంటాం
- తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

గోదావరి నదిపై ఎపి ప్రభుత్వ ప్రతిపాదిత బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకుంటామని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని సచివాలయంలో మంగళవారం మీడియాతో ఆయన చిట్‌చాట్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ ఎపి ప్రభుత్వం చేపట్టనున్న బనకచర్ల ప్రాజెక్టును తాము వ్యతిరేకిస్తున్నామని పేర్కొన్నారు. దీనిపై కేంద్ర జలశక్తి మంత్రి సిఆర్ పాటిల్‌తో మాట్లాడామని, ప్రాజెక్టును నిర్మించకుండా అడ్డుకోవాలని కోరామని తెలిపారు. బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ అభ్యంతరాలను ఇప్పటికే కేంద్రానికి తెలియజేశామని వివరించారు. గోదావరి మేనేజ్‌మెంట్ బోర్డు, కేంద్ర జలశక్తి శాఖ మంత్రికి లేఖలు రాశామని చెప్పారు. బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణాన్ని అడ్డుకునేందుకు ఇంకా ఏం ప్రయత్నాలు చేయాలో చేస్తామని స్పష్టం చేశారు. సముద్రంలో కలిసే నీళ్లే వాడుకుంటామని ఎపి నేతలు ఎలా చెబుతారని ప్రశ్నించారు. బనకచర్ల ప్రాజెక్టుపై సరైన సమయంలో స్పందిస్తామని అభిప్రాయపడ్డారు.

గాజాలో ఆహార పంపిణీ కేంద్రం వద్ద కాల్పులు

- 27 మంది పాలస్తీనియన్ల మృతి

గాజా : ఇజ్రాయిల్ రక్తదాహానికి అంతం ఉండటం లేదు. దక్షిణ గాజాలో ఆహార పంపిణీ కేంద్రానికి సమీపంలో మంగళవారం ఇజ్రాయిల్ సైన్యం జరిపిన కాల్పుల్లో 27మంది పాలస్తీనియన్లు ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడిలో పలువురు గాయపడ్డారని స్థానిక ఆరోగ్య శాఖ అధికారులు తెలిపారు. రాఫాలోని ఆహార పంపిణీ కేంద్రాలకు సమీపంలో ఆహారం కోసం ఎదురుచూస్తున్న సమయంలో ఈ దాడి జరిగింది. ఉత్తర గాజాలో జరుగుతున్న పోరులో తమ సైనికులు ముగ్గురు మరణించారని ఇజ్రాయిల్ ప్రకటించిన గంటల వ్యవధిలోనే ఈ దాడి చోటు చేసుకోవడం గమనార్హం. పలు ప్రాంతాల్లో ప్రజలను ఖాళీ చేయాల్సిందిగా మిలటరీ కొత్తగా ఆదేశాలు జారీ చేసింది. గాజాలో ఎక్కడా సురక్షిత ప్రాంతాలు లేవని పాలస్తీనియన్లు, ఐక్యరాజ్య సమితి అధికారులు చెబుతున్నారు. తాజాగా తరలింపు ఆదేశాల వల్ల నాజర్ ఆస్పత్రిలో సేవలు, పనులు నిలిచిపోతాయని అధికారులు ఆందోళన వ్యక్తం చేశారు. దక్షిణగాజాలో ఇప్పటికీ పనిచేస్తున్న ఏకైక ఆస్పత్రి అదే.

LAURUS Labs
Chemistry for Better Living
లారస్ ల్యాబ్స్ లిమిటెడ్
CIN: L24239AP2005PLC047518
రిజిస్టర్డ్ ఆఫీసు: లారస్ ఎన్క్లేవ్, ప్లాట్ ఆఫీసు 01, ఇ. బోనంగి గ్రామం, పరవాడ మండలం, అనకాపల్లి జిల్లా 531021 ఆంధ్రప్రదేశ్.
కార్పొరేట్ ఆఫీసు: 2వ అంతస్తు, సెరేన్ చాంబర్స్, రోడ్ నెం.7, బంజారాహిల్స్, హైదరాబాద్-500034, తెలంగాణ.
ఫోన్: +91 40 3980 4333; ఫ్యాక్స్: +91 40 3980 4320
ఇమెయిల్: secretarial@lauruslabs.com; వెబ్‌సైట్: www.lauruslabs.com

కంపెనీ యొక్క 20వ వార్షిక సర్వసభ్య సమావేశపు ప్రకటన

లారస్ ల్యాబ్స్ లిమిటెడ్ ("కంపెనీ") సభ్యుల 20వ వార్షిక సాధారణ సమావేశం ("ఏజిఎం" లేదా "సమావేశం") గురువారం, జూన్ 26, 2025 మ.03.00 గంటలకు (ఐఎస్టీ) నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ (ఎన్ఎస్‌డిఎల్) వీడియో కాన్ఫరెన్సింగ్ (వీసి) సౌకర్యం ద్వారా కంపెనీల చట్టం, 2013లోని నిబంధనలు మరియు కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎంసిఏ) మరియు సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) జారీ చేసిన సర్క్యులర్‌లతో [illegible] నిర్వహించబడుతుందని [illegible] ప్రకటన ఇవ్వబడినది.

సమావేశంలో నిర్వహించాల్సిన సాధారణ మరియు ప్రత్యేక కార్యక్రమాన్ని పేర్కొంటూ సమావేశ నోటీసు, మార్చి 31, 2025తో ముగిసిన సంవత్సరానికి ఆడిట్ చేయబడిన స్వతంత్ర మరియు ఏకీకృత ఆర్థిక నివేదికలు, [illegible] మే 30, 2025 [illegible] ఈ-మెయిల్ ద్వారా పంపారు. [illegible] నోటీసు మరియు వార్షిక నివేదికను [illegible] secretarial@lauruslabs.com కు కూడా ఇ-మెయిల్ పంపించవచ్చు.

నోటీసు మరియు వార్షిక నివేదికను మా వెబ్‌సైట్: www.lauruslabs.com నుండి కూడా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. [illegible] secretarial@lauruslabs.com కు ఇ-మెయిల్ రాయవచ్చు మరియు కంపెనీ తగిన విధంగా స్పందిస్తుంది.

పైన పేర్కొన్న సర్క్యులర్‌ల ప్రకారం, సమావేశం సమయంలో వీడియో కాన్ఫరెన్సింగ్ (వీసి), రిమోట్ ఇ-ఓటింగ్ అలాగే ఇ-ఓటింగ్ కోసం సౌకర్యాలను అందించడానికి కంపెనీ అధీకృత ఏజెన్సీగా నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ (ఎన్ఎస్‌డిఎల్) సేవలను ఉపయోగించుకుంది.

కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 108, కంపెనీస్ (మేనేజ్‌మెంట్ & అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014లోని రూల్ 20 మరియు సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 44తో [illegible] జూన్ 26, 2025న జరగనున్న 20వ ఏజిఎం నోటీసులో [illegible] ఎలక్ట్రానిక్ ఓటింగ్ సిస్టమ్ ద్వారా [illegible] (రిమోట్ ఇ-ఓటింగ్) తో తమ ఓటు వేయవచ్చు.

రిమోట్ ఇ-ఓటింగ్ జూన్ 23, 2025న ఉ.09.00 గంటలకు ప్రారంభమై జూన్ 25, 2025 సా.05.00 గంటలకు ముగుస్తుంది. [illegible] జూన్ 25, 2025 సా.05.00 గంటల తర్వాత రిమోట్ ఇ-ఓటింగ్ మాడ్యూల్ నిలిపివేయబడుతుంది. కటాఫ్ తేదీ అయిన గురువారం, జూన్ 19, 2025 నాటికి సభ్యుల / [illegible] రిజిస్టర్‌లో పేరు ఉన్న వ్యక్తి మాత్రమే సమావేశం సమయంలో ఇ-ఓటింగ్ సౌకర్యాన్ని పొందేందుకు అర్హులు.

[illegible] ఇ-ఓటింగ్ సౌకర్యాన్ని పొందడానికి [illegible] కంపెనీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న సమావేశ నోటీసులో కూడా అందించబడింది.
రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా ఓటు వేసిన సభ్యులు సమావేశానికి హాజరు కావచ్చు కానీ మళ్ళీ ఓటు వేసే అర్హత ఉండదు.
సమావేశంలో ఇ-ఓటింగ్ సౌకర్యం అందుబాటులో ఉంచబడుతుంది మరియు రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా ఓటు వేయని సమావేశానికి హాజరయ్యే సభ్యులు సమావేశంలో తమ ఓటు హక్కును వినియోగించుకోగలరు.

డిపాజిటరీ అనగా ఎన్ఎస్‌డిఎల్ మరియు సిడిఎస్ఎల్ ద్వారా లాగిన్ అవ్వడానికి సంబంధించిన ఏదైనా సాంకేతిక సమస్యల కోసం డీమ్యాట్ మోడ్‌లో సెక్యూరిటీలను కలిగిఉన్న వాటాదారుల కోసం హెల్ప్‌డెస్క్:

లాగిన్ వివరాలు	హెల్ప్‌డెస్క్ వివరాలు
ఎన్ఎస్‌డిఎల్‌తో డీమ్యాట్ వాటాలను కలిగిఉన్న వాటాదారులు	ఇ-మెయిల్: evoting@nsdl.com లేదా 022 - 4886 7000 పై సంప్రదించండి
సిడిఎస్ఎల్‌తో డీమ్యాట్ వాటాలను కలిగిఉన్న వాటాదారులు	ఇ-మెయిల్: helpdesk.evoting@cdslindia.com లేదా 1800-21-09911 పై సంప్రదించండి

లారస్ ల్యాబ్స్ లిమిటెడ్ తరపున
సం/-
జి.వెంకటేశ్వర్ రెడ్డి
కంపెనీ సెక్రటరీ

ప్రదేశం: హైదరాబాద్
తేదీ: 03-06-2025

జీవన సౌరభం

చేయాల్సిన పనిని వాయిదా వేసుకుంటూ పోతే సాధించే ఆలోచన వెనక్కుపోతుంది.

బొమ్మల కొలువు



టి.హర్ష, 9వ తరగతి,
ఆంధ్ర హైస్కూలు, ఒంగోలు.

- వి.నవిషా ధాత్రి,
వెస్ట్ బెర్రీ హైస్కూలు,
భీమవరం.

ఆహారపు కొండ

ఒక అడవిలో చీమ, ఎలుక, కప్ప ఉన్నాయి. చీమ, ఎలుక ఎప్పుడూ బద్ధకంగా ఉండేవి. కప్ప మాత్రం కష్టజీవి. వాటి నివాసాలకు దగ్గరలో ఒక నది, ఒక కొండ ఉన్నాయి. ఆ కొండ పేరు ఆహారపు కొండ. ఆహారపు కొండలో వాటికి కావాల్సినంత ఆహారం దొరికేది. దీంతో అవి ఆహారానికి అసలు ఇబ్బంది పడేవి కాదు.

కప్ప ఎప్పుడూ చీమ, ఎలుక కన్నా ముందే నిద్ర లేచి ఆహారపు కొండకు బయలుదేరుతుంది. కానీ చీమ, ఎలుక ఆలస్యంగా లేచి అడ్డదారిలో కప్ప కన్నా ముందే ఆహారపు కొండకు చేరుకుంటాయి. కప్ప అక్కడికి వచ్చేలోపే, వాటికి కావాల్సిన ఆహారం కన్నా ఎక్కువ ఆహారం తీసుకునేవి. కప్పకేమి మిగిలించడం లేదు. దీంతో కప్ప రోజూ సగం కడుపుతో తిరిగి ఇంటికి వస్తోంది.

ఒకరోజు బోరున వర్షం కురిసింది. ఆ వర్షంలో చీమ, ఎలుక నివాసాల్లోకి పూర్తిగా నీళ్ళు చేరాయి. కప్ప ఉభయచరి కావడంతో ఆ నీటిలో దొరికిన ఆహారం తీసుకుంటూ కడుపు నింపుకుంది. మూడు రోజుల తరువాత కప్ప, చీమ, ఎలుక ఆహారం కోసం కొండకు బయలుదేరాయి. దారంతా బురదగా ఉండడంతో అడ్డదారి మొత్తం మూసుకుపోయింది. ఇక చేసేదేమీ లేక చీమ, ఎలుక వెనక్కి వచ్చి మామూలు దారిలో బయలుదేరాయి. అప్పటికే కప్ప వాటికన్నా చాలా ముందు ఉంది.

'కప్ప ముందుగా వెళుతుంది కదా! మొత్తం ఆహారాన్ని అదే తింటుంది' అనుకున్నాయి చీమ, ఎలుక. కానీ, కప్ప దానికి సరిపడ అంత ఆహారం మాత్రమే తీసుకొని మిగతా వాటికి కూడా మిగిల్చింది. అంతలో అక్కడికి చీమ, ఎలుక వచ్చాయి. వాటికి ఆహారం కనపడేసరికి త్వరగా వెళ్ళి ఆహారం తినడం మొదలుపెట్టాయి. కడుపు నిండిన తరువాత కప్పని తప్పుగా అర్థం చేసుకున్నందుకు చీమ, ఎలుక, కప్ప దగ్గరకి వెళ్లి క్షమాపణ అడిగాయి. ఆ రోజు నుంచి అవి మూడు ఎంతో స్నేహంగా మెలిగాయి.

- ఘనపురం శ్రావణి, 8వ తరగతి
జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, కొండపాక.

- ఎం.డి.సమ్రీన్,
7వ తరగతి,
జెడ్‌పిహెచ్ఎస్,
నిజాంపేట, మెదక్.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com 83329 25496

ముప్పు కాదు కానీ, అప్రమత్తత అవసరం!

ప్రపంచవ్యాప్తంగానూ మన దేశంలోనూ మరోసారి కోవిడ్ భయం వెన్నాడుతోంది. కరోనా వైరస్ కేసులు పెరుగుతుండటం, మరణాలు సంభవిస్తుండటం కాస్త ఆందోళన కల్గించే విషయమే. మన రాష్ట్రంలో కూడా ఈ కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. రాష్ట్ర కుటుంబ సంక్షేమ విభాగం ద్వారా అనునిత్యం ప్రజానీకాన్ని అప్రమత్తం చేసే కృషి జరుగుతోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సైతం ప్రత్యేక అలర్ట్ ప్రకటించటంతోపాటుగా కొన్ని సూచనలు చేశాయి. వాటిని తప్పక పాటించాలని కోరుతున్నాయి. ఎక్కడైనా ప్రాంతంలో కరోనా కేసులు నమోదైతే ముఖ్యంగా ఎవ్వరూ ఇళ్లలో నుంచి బయటకు రాకూడదు. ఎక్కువమంది హాజరయ్యే కార్యక్రమాలు నిర్వహించొద్దని సూచించింది. రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, విమానాశ్రయాల్లో మాస్ట్ తప్పనిసరిగా ధరించాలని సూచించింది. వృద్ధులు, గర్భిణీలు అత్యవసరమైతే తప్ప ఇంటి నుంచి బయటకు రావొద్దని సూచిస్తున్నాయి. విదేశాల నుంచి వచ్చిన వారికి కోవిడ్ పరీక్షలు చేయించేలా అధికార యంత్రాంగం కృషి చేస్తోంది. ప్రభుత్వాసుపత్రుల్లో మాస్కులు, పీపీఈ కిట్లు అందుబాటులో ఉంచేలా వైద్యాధికారులకు ప్రభుత్వం సూచించింది. ఇంటి నుంచి బయటకు వచ్చేటప్పుడు మాస్క్ ధరించడం, శానిటైజర్ వాడటం అలవర్చుకోవాలని స్పష్టం చేసింది.

ప్రపంచవ్యాప్త ఆరోగ్య సంక్షోభంగా మారి ప్రపంచాన్ని అతలాకుతలం చేసిన కరోనా వైరస్ (సార్స్-కోవిడ్-2) విధ్వంసక, మరణాంతక దశ ముగిసింది. ఇప్పుడు ఈ వైరస్ మన జనాభాలో భాగంగా స్థిరపడి, ఒక ఎండెమిక్ వ్యాధిగా మారింది. అంటే ఫ్లూ వంటి ఇతర శ్వాసకోశ వైరస్‌ల మాదిరిగా ఇది మన మధ్య నిరంతరం వ్యాపిస్తూనే ఉంటుంది. లాక్‌డౌన్ వంటి కఠినమైన ఆంక్షల కాలం ముగిసినప్పటికీ, ఈ వైరస్‌తో కలిగే ప్రమాదం పూర్తిగా తొలగిపోలేదు. ముఖ్యంగా వృద్ధులు, ఇతర దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు ఉన్నవారు కరోనా పట్ల అత్యంత జాగరూకతతో ఉండటం చాలా ముఖ్యం.

ఒమిక్రాన్ రాక, జెఎన్ 1 పరిణామం

2021లో డెల్టా వేరియంట్ సృష్టించిన తీవ్రమైన పీడ మనందరికీ తెలిసిందే. అయితే, ఆ తర్వాత వచ్చిన 'ఒమిక్రాన్' వేరియంట్ కరోనా స్వభావాన్నే మార్చివేసింది. ఇది అధిక వ్యాప్తి శక్తిని కలిగి ఉన్నప్పటికీ, తీవ్రమైన జబ్బును కలిగించే శక్తిని చాలా వరకు కోల్పోయింది.

ఈ ఒమిక్రాన్ కుటుంబం నుండే కాలక్రమేణా మరెన్నో ఉప రకాలు ఉద్భవించాయి. దీనికి తాజా ఉదాహరణే జెఎన్.1 వేరియంట్. ఇది ఒమిక్రాన్ బిఎ 2.86 సబ్-వేరియంట్ నుండి ఉద్భవించింది. దీని వ్యాప్తివేగాన్ని గమనించిన ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఒ), 2023 డిసెంబర్‌లో దీనిని 'వేరియంట్ ఆఫ్ ఇంట్రెస్ట్' (విఒఐ) గా వర్గీకరించింది. అంటే, దీనిపై ప్రత్యేక నిఘా అవసరమని అర్థం. అయినప్పటికీ, జెఎన్.1 కూడా వ్యాధి తీవ్రతను పెంచినట్లు ఆధారాలు లేనందున, ఇది మరింత ప్రమాదకరమైన 'వేరియంట్ ఆఫ్ కన్సర్న్' (విఒసి) కేటగిరీకి మారలేదు.

ప్రస్తుతం (2025 మధ్య నాటికి) ప్రపంచవ్యాప్తంగా వ్యాప్తిలో ఉన్న అత్యధిక వేరియంట్లు జెఎన్.1కు చెందిన ఉప-రకాలే. ఉదాహరణకు, ఇటీవల ప్రాబల్యంలో ఉన్న కెపి 2, కెపి 3 వంటి 'ఫ్లర్ట్' వేరియంట్లు కూడా ఈ జెఎన్.1 కుటుంబానికి చెందినవే. ఈ పరిణామాలన్నీ, వైరస్ నిరంతరం తన స్వరూపాన్ని మార్చుకుంటూనే ఉంటుందని, అందుకే మన అప్రమత్తతలో ఏమాత్రం అలసత్వం పనికిరాదని స్పష్టం చేస్తున్నాయి.



ఇతర శ్వాసకోశ వైరస్‌ల కుటుంబంలో చేరిన కరోనా

ప్రతి ఏటా కాలానుగుణంగా మనపై దాడి చేసే శ్వాసకోశ వైరస్‌లు చాలా ఉన్నాయి. వీటిలో ముఖ్యమైనవి ఇన్‌ఫ్లుయెంజా వైరస్ (ఫ్లూ), రెస్పిరేటరీ సిన్సిషియల్ వైరస్ (ఆర్ఎస్‌వి), రైనోవైరస్ (సాధారణ జలుబు) మొదలైనవి. ఇప్పుడు సార్స్-కోవిడ్-2 కూడా ఈ జాబితాలో శాశ్వతంగా చేరిపోయింది. ఈ వైరస్‌లన్నీ దాదాపు ఒకే రకమైన ఫ్లూ లక్షణాలను (జలుబు, దగ్గు, గొంతు నొప్పి, జ్వరం, ఒళ్లు నొప్పులు) కల్గిస్తాయి.

ఎవరికి ఇబ్బందికరం?

కరోనా లేదా ఇతర శ్వాసకోశ వైరస్‌లతో కలిగే ఇన్‌ఫెక్షన్లు సాధారణ ఆరోగ్యవంతుల్లో కొన్ని రోజుల్లో తగ్గిపోయినా, మరికొందరికి తీవ్రంగా పరిణమించే అవకాశం ఉంది. వృద్ధులు (60 ఏళ్ల పైబడిన వారు)

దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు మధుమేహం, రక్తపోటు, గుండె, కిడ్నీ, లివర్, ఊపిరితిత్తుల వ్యాధులు ఉన్నవారు.

రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు క్యాన్సర్ చికిత్స తీసుకుంటున్న వారు, అవయవ మార్పిడి చేయించుకున్నవారు, హెచ్ఐవి వంటి సమస్యలతో బాధపడుతున్నవారు. గర్భిణీ స్త్రీలు.

ఇలాంటి వారిలో వైరస్ సులభంగా న్యుమోనియాకు దారితీయొచ్చు. ఆసుపత్రిలో చేరాల్సిన పరిస్థితి రావొచ్చు. లేదా ప్రాణాంతకం కావొచ్చు.

కరోనా మనతోనే ఉన్నందున, దానితో కలిసి జీవిస్తూ మనల్ని మనం రక్షించుకోవాలి.

మాస్క్ ధరించడం: రద్దీగా ఉండే ప్రదేశాలు, ఆసుపత్రులు, ప్రజా రవాణా వ్యవస్థల్లో మాస్ట్ ధరించడం అత్యంత సురక్షితమైన పద్ధతి.

శుభ్రత: ఇంటి నుండి బయటకు వెళ్లినప్పుడు చేతులను సబ్బుతో కడుక్కోవడం లేదా శానిటైజర్ వాడటం అలవాటు చేసుకోవాలి.

టీకాలు : ప్రభుత్వం సూచించిన కరోనా వ్యాక్సిన్లు, బూస్టర్ డోసులు తప్పనిసరిగా తీసుకోవాలి. ఇవి ఇన్‌ఫెక్షన్ తీవ్రతను, ఆసుపత్రిలో చేరే అవసరాన్ని గణనీయంగా తగ్గిస్తాయి. ప్రస్తుతం కరోనా టీకాలపై ప్రభుత్వం నుంచి నిర్దిష్టమైన కొత్త సూచనలు లేనప్పటికీ, భవిష్యత్తులో వచ్చే అప్‌డేట్‌లను గమనిస్తూ, వైద్యుల సలహా మేరకు నడుచుకోవడం ముఖ్యం.

లక్షణాలు కనిపిస్తే: జ్వరం, దగ్గు వంటి లక్షణాలు కనిపిస్తే, వెంటనే వైద్యుడిని సంప్రదించి, అవసరమైతే పరీక్ష చేయించుకోవాలి. ముఖ్యంగా ఆరోగ్య ప్రమాదంలో ఉన్న రోగుల పట్ల అశ్రద్ధ చేయకూడదు.

ముగింపు

కరోనా వైరస్ మన జీవితంలో ఒక భాగమైంది. ఇది ఇప్పుడు నిర్లక్ష్యం చేయదగిన సాధారణ జలుబు కాదు, అలాగని అనవసరంగా భయపడాల్సిన తీవ్రమైన ఆరోగ్య ముప్పు కాదు. ఇది ఒక నిరంతర ఆరోగ్య సవాలు. వ్యక్తిగత బాధ్యతతో, సరైన జాగ్రత్తలు తీసుకుంటూ, మన సమాజంలోని బలహీన వర్గాలను రక్షించుకోవడం మనందరి సమష్టి బాధ్యత. అప్రమత్తతే మనకు రక్షణ కవచం.

-డాక్టర్ యనమదల మురళీకృష్ణ, ఎండి
సాంక్రమిక వ్యాధుల నిపుణులు, కాకినాడ

డిసెంబరు 5న 'రాజా సాబ్'

ప్రభాస్ నటిస్తున్న 'రాజా సాబ్' చిత్రం, మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతోంది. టీజీ విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. నిధి అగర్వాల్, మాళవిక మోహనన్ నాయికలు. ఈ పాటికే విడుదల కావాల్సిన ఈ చిత్రం అనివార్య కారణాల వల్ల షూటింగ్ ఆలస్యం అవుతూ వస్తోంది. అయితే తాజాగా చిత్రబృందం ఈ సినిమా విడుదల తేదీని ప్రకటించారు. మంగళవారం ప్రభాస్ లుక్‌తో ఓ పోస్టర్ విడుదల చేసి డిసెంబర్ 5న సినిమాను ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలోకి తీసుకు వస్తున్నట్లు ప్రకటించారు. అదేవిధంగా జూన్ 16న మూవీ టీజర్ రిలీజ్ చేయనున్నట్లు ప్రకటించారు.

శైలేష్‌తో రోషన్!

శ్రీకాంత్ కుమారుడు రోషన్, డా. శైలేష్ కొలను దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రానికి సంబంధించిన ఇతర నటీనటులు, టెక్నీషియన్ల వివరాలు త్వరలోనే బయటకు రానున్నాయి.

అఖిల్ పెళ్లికి చంద్రబాబుకు ఆహ్వానం

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఆయన నివాసంలో సినీనటుడు అక్కినేని నాగార్జున మంగళవారం నాడు కలిశారు. తన కుమారుడు అఖిల్ వివాహానికి హాజరు కావాలని ఆహ్వానించారు. గతేడాది నవంబర్‌లో అఖిల్ నిశ్చితార్థం జైనబ్ రవ్జీతో జరిగిన విషయం తెలిసిందే. వీరి వివాహం ఈనెల ఆరో తేదీన జరగనుంది. ఈ వేడుకలో పాల్గొనాలని సినీ, రాజకీయ ప్రముఖులను నాగార్జున దంపతులు కలిసి వివాహ ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఈనెల 8న రిసెప్షన్ కూడా ఏర్పాటు చేసినట్లుగా సమాచారం. తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డిని కలిసి శుభలేఖ అందించిన విషయం తెలిసిందే.

ప్రమోషన్స్‌లో 'చెన్నై లవ్‌స్టోరీ'

కిరణ్ అబ్బవరం, శ్రీ గౌరి ప్రియ జోడీగా నటించిన చిత్రం 'చెన్నై లవ్‌స్టోరీ'. ఈ సినిమా ప్రచార కార్యక్రమాలను చిత్ర యూనిట్ ప్రారంభించింది. దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా చేతుల మీదుగా ఈ సినిమా టైటిల్, గ్లింప్స్ విడుదల చేసిన విషయం తెలిసిందే. కలర్‌ఫొటో, బేబి వంటి విజయవంతమైన చిత్రాలను నిర్మించిన దర్శక నిర్మాత సాయిరాజేష్, ప్రొడ్యూసర్ ఎస్‌కెఎన్ కాంబినేషన్‌లో ఈ సినిమా తెరకెక్కింది. అమృత ప్రొడక్షన్స్, మాస్ మూవీ మేకర్స్ బ్యానర్స్‌పై నిర్మాణం జరుగుతోంది. ఈ చిత్రానికి రవి నంబూరి దర్శకత్వం వహిస్తున్నారు. తొలి ప్రేమేం తోపు కాదు, ఫస్ట్ లవ్ ఫెయిలైతే బెస్ట్ లవ్ ఎక్కడో మొదలవుతుందని చెబుతూ సాగిన గ్లింప్స్ ఆకట్టుకుంటోంది. ఈ గ్లింప్స్ లో హీరో కిరణ్ అబ్బవరం ఫ్రెష్ లుక్‌లో కనిపించారు. శ్రీ గౌరి ప్రియ కూడా ఆకట్టుకున్నారు. సముద్రపు ఒడ్డున ఈ జంట ఫస్ట్ లవ్, బెస్ట్ లవ్ గురించి మాట్లాడుకున్న సంభాషణ ఆసక్తికరంగా సాగింది.

ఆ డిమాండ్ సరైనదే

'నటీనటులు 8 గంటలు మాత్రమే షూటింగ్‌లో పాల్గొంటామని డిమాండ్ చేయడంలో తప్పు లేదన్నా'రు మణిరత్నం. ఆయన తెరకెక్కించిన 'థగ్ లైఫ్' సినిమా ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఆయన ఈ అంశం గురించి మాట్లాడారు. గత కొన్ని రోజులుగా వర్కింగ్ అవర్స్ విషయంపై ఇండస్ట్రీలో చర్చ నడుస్తోంది. దీని కారణంగా దీపికా పదుకొణె ఓ భారీ ప్రాజెక్ట్‌ను వదులుకున్నారని వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో మణిరత్నం దీని గురించి మాట్లాడారు. 'ఇది సరైన డిమాండే అని నేను భావిస్తాను. ఇంకా చెప్పాలంటే అలా అడిగే స్థితిలో నటీనటులు ఉన్నందుకు సంతోషిస్తున్నాను. ఒక దర్శకుడిగా నేను ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకుంటాను. అలా అడగడంలో తప్పు లేదు. అది అవసరమైన విషయమే. దానికి ప్రాధాన్యం ఉండాలని భావిస్తున్నా. అందరూ దాన్ని అంగీకరించాలి. అర్థం చేసుకోవాలి' అని అన్నారు.

ఆర్‌సిబికి ఐపిఎల్ కిరీటం

• 18 ఏళ్ల నిరీక్షణకు తెర • ఫైనల్లో పంజాబ్‌పై 6 పరుగుల తేడాతో బెంగళూరు గెలుపు

ఈ ఒక్క విజయం 18 ఏళ్ల ఆశలకు బహుమానంగా నిలిచింది. ఈ ఒక్క గెలుపు వేల అవమానాలకు సమాధానం ఇచ్చింది. ఇది కేవలం ట్రోఫీ గెలిచిన కథ కాదు... నమ్మకాన్ని నిబద్ధతగా మార్చిన ఓ యాత్ర... ఎన్నో ఏళ్ల ఆశల గాథ... కొన్ని కోట్ల మంది తృప్తి. మూడుసార్లు చివర్లో ఆగిపోయిన ఈ కథకు ఈసారి ముగింపు లభించింది. తొలి గెలుపు కోసం 18 ఏళ్లుగా ఎదురుచూస్తూ 'ఈ సాలా కప్ నమ్దే' అని నినదించిన ప్రతి అభిమానికి ఇది వ్యక్తిగత గెలుపు. వేలాది బాధలు భరించి, ఎన్నో విమర్శలు తట్టుకుని చివరికి కలను నిజం చేసుకుంది రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు. తొలిసారి ట్రోఫీని ముద్దాడింది. ఐపిఎల్-2025 కిరీటాన్ని దక్కించుకుంది. గుజరాత్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో మంగళవారం జరిగిన ఫైనల్లో పంజాబ్ కింగ్స్‌పై బెంగళూరు ఆరు పరుగుల తేడాతో గెలిచి తన చిరకాల స్వప్నాన్ని సాకారం చేసుకుంది.

ఐపిఎల్ 2025 ట్రోఫీతో బెంగళూరు జట్టు ఆటగాళ్లు (ఇన్‌సెట్‌లో రుషి సునాక్ దంపతులు)

అహ్మదాబాద్: ఐపిఎల్ సీజన్-18 టైటిల్‌ను రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్సిబి) జట్టు కైవసం చేసుకుంది. పంజాబ్ కింగ్స్‌తో మంగళవారం జరిగిన ఫైనల్లో బెంగళూరు జట్టు ఆరు పరుగుల తేడాతో గెలిచింది. మూడుసార్లు ఫైనల్‌కు చేరినా.. రన్నరప్‌తోనే సంతృప్తి పడిన బెంగళూరు జట్టు ఈసారి పట్టు వదలని విక్రమార్కుడిలా పోరాడి తన చిరకాల కలను సాకారం చేసుకుంది. క్వాలిఫయర్-1లోనూ పంజాబ్‌ను చిత్తుచేసిన బెంగళూరు... ఫైనల్లోనూ ఆ స్థాయి ప్రదర్శనను కనబర్చి టైటిల్‌ను ఎగరేసుకుపోయింది. మరోవైపు పంజాబ్ జట్టు గ్రూప్ టాపర్‌గా నిలిచి, క్వాలిఫయర్-2లో ఐదుసార్లు ఛాంపియన్ ముంబయి చిత్తుచేసి తుదిపోరుకు సిద్ధమైనా.. టైటిల్‌కు ఆరు పరుగుల దూరంలో నిలిచి మరోసారి రన్నరప్‌తోనే సంతృప్తి పడాల్సి వచ్చింది. ఈ మ్యాచ్‌ను ప్రత్యక్షంగా వీక్షించేందుకు ఇంగ్లండ్ మాజీ ప్రధాని రుషి సునాక్ భార్య అక్షతా మూర్తితో కలిసి ఐపిఎల్ ఫైనల్‌ను వీక్షించారు. అలాగే బిసిసిఐ అధ్యక్షుడు రోజర్ బిన్నీ, ఐసిసి అధ్యక్షులు జే షాతోపాటు ఐపిఎల్ ఛైర్మన్ రాజీవ్ శుక్లా తదితరులు హాజరయ్యారు.

టాస్ ఓడి తొలిగా బ్యాటింగ్‌కు దిగిన బెంగళూరు జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 9వికెట్ల నష్టానికి 190 పరుగులు చేయగా.. ఆ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో పంజాబ్ జట్టు నిర్ణీత ఓవర్లు ముగిసేసరికి ఏడు వికెట్ల నష్టానికి 184పరుగులే చేయగల్గింది. బెంగళూరు బౌలర్లు భువనేశ్వర్, కృనాల్ పాండ్యాకు రెండేసి, హేజిల్‌వుడ్, యశ్ దయాల్, షెఫర్డ్‌కు ఒక్కో వికెట్ దక్కాయి. పంజాబ్ బ్యాటర్లు శశాంక్ సింగ్(61) మాత్రమే బ్యాటింగ్‌లో రాణించాడు.

అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన బెంగళూరు జట్టును విరాట్ కోహ్లి(43) మినహా.. ఏ ఒక్క బ్యాటర్ మూడు పదుల స్కోర్‌తో ఆదుకోలేకపోయారు. ఓపెనర్ డేంజరస్ ఫిల్ సాల్ట్(16)ను ఔట్ చేసిన జేమీసన్.. ఆ తర్వాత కెప్టెన్ రజత్ పాటిదార్(26)ను ఔట్ చేసి మరో దెబ్బకొట్టాడు. ఓవైపు వికెట్లు పడుతున్నా విరాట్ కోహ్లి(43) కీలక భాగస్వామ్యాలు నెలకొల్పాడు. డెత్ ఓవర్లలో జితేశ్ శర్మ(24), రొమారియో షెపర్డ్(17)లు ధనాధన్ ఆడారు. క్వాలిఫయర్-1లో పంజాబ్ కింగ్స్‌ను చిత్తుగా ఓడించిన ఆర్సీబీ ఫైనల్లో మాత్రం తడబడింది. లీగ్ ఆసాంతం చెలరేగి ఆడిన ప్రధాన బ్యాటర్లు కీలక పోరులో రాణించలేక పోయారు. పంజాబ్ పేసర్ జేమీసన్(3/48), ఆర్ష్‌దీప్ సింగ్(3/40)లు విజృంభించారు.

కోహ్లి ఒంటరి పోరాటం..

సాల్ట్ ఔటయ్యాక విరాట్.. రెండో వికెట్‌కు మయాంక్ అగర్వాల్(24)తో 38 పరుగులు జోడించాడు. మయాంక్‌ను ఊరించే బంతితో వెనక్కి పంపాడు చాహల్. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన రజత్ పాటిదార్ (26)ధనాధన్ ఆడుతూ స్కోర్ బోర్డును ఉరికించాడు.

ఐపిఎల్ సీజన్-18 అవార్డు విజేతలు

ఫైనల్లో అత్యధిక సిక్సర్లు : శశాంక్ సింగ్
అత్యధిక ఫోర్లు : ప్రియాన్ష్ ఆర్యా
బెస్ట్ బౌలర్(గ్రీన్ డాట్‌బాల్స్) : కృనాల్ పాండ్యా
ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ : కృనాల్ పాండ్యా
ఎమర్జింగ్ ప్లేయర్ ఆఫ్ ది సీజన్: సాయి సుదర్శన్
సూపర్ స్ట్రయికర్ ఆఫ్ ది సీజన్ : వైభవ్ సూర్యవంశీ
ఫాంటసీ ప్లేయర్ ఆఫ్ ది సీజన్: సాయి సుదర్శన్
సూపర్ సిక్సెస్ ఆఫ్ ది సీజన్ : నికోలస్ పూరన్ (40)
అధిక ఫోర్లు : సాయి సుదర్శన్ (88)
గ్రీన్ డాట్‌బాల్స్ ఆఫ్ ది సీజన్ : మహ్మద్ సిరాజ్
క్యాచ్ ఆఫ్ ది సీజన్ : కమిందు మెండీస్(సన్‌రైజర్స్)
ఫెయిర్ ప్లే అవార్డు : చెన్నై సూపర్‌కింగ్స్
పర్పుల్ క్యాప్ : ప్రసిధ్ కృష్ణ(25)
ఆరెంజ్ క్యాప్ : సాయి సుదర్శన్ (729పరుగులు)
మోస్ట్ వ్యాల్యుబుల్ ప్లేయర్: సూర్యకుమార్
రన్నరప్ : పంజాబ్ కింగ్స్(రూ.13కోట్లు)
విజేత : బెంగళూరు (రూ.20కోట్లు)

స్కోర్‌బోర్డు...

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఇన్నింగ్స్: సాల్ట్ (సి)శ్రేయస్ (బి)జేమీసన్ 16, కోహ్లి (సి అండ్ బి)అజ్మతులా 43, అగర్వాల్ (సి)ఆర్ష్‌దీప్ (బి)చాహల్ 24, రజత్ పటీధర్ (ఎల్‌బి)జేమీసన్ 26, లివింగ్‌స్టోన్ (ఎల్‌బి)జేమీసన్ 25, జితేశ్ శర్మ (బి)వ్యాషక్ 24, షెఫర్డ్ (ఎల్‌బి)ఆర్ష్‌దీప్ 17, కృనాల్ పాండ్యా (సి)శ్రేయస్ (బి)ఆర్ష్‌దీప్ 4, భువనేశ్వర్ (సి)ప్రియాన్ష్ ఆర్యా (బి)ఆర్ష్‌దీప్ 1, యశ్ దయాల్ (నాటౌట్) 1, అదనం 9. (20ఓవర్లలో 9వికెట్ల నష్టానికి) 190పరుగులు. **వికెట్ల పతనం:** 1/18, 2/56, 3/96, 4/131, 5/167, 6/171, 7/188, 8/189, 9/190 **బౌలింగ్:** ఆర్ష్‌దీప్ 4-0-40-3, జేమీసన్ 4-0-48-3, అజ్మతుల్లా 4-0-35-1, వ్యాషక్ 4-0-30-1, చాహల్ 4-0-37-1.

పంజాబ్ కింగ్స్ ఇన్నింగ్స్: ప్రియాన్ష్ ఆర్యా (సి)సాల్ట్ (బి)హేజిల్‌వుడ్ 24, ప్రభ్‌సిమ్రన్ (సి)భువనేశ్వర్ (బి)కృనాల్ పాండ్యా 26, ఇంగ్లిస్ (సి)లివింగ్‌స్టోన్ (బి)కృనాల్ పాండ్యా 39, శ్రేయస్ అయ్యర్ (సి)జితేశ్ శర్మ (బి)షెఫర్డ్ 1, వధేరా (సి)కృనాల్ పాండ్యా (బి)భువనేశ్వర్ 15, శశాంక్ సింగ్ (నాటౌట్) 61, స్టొయినీస్ (సి)యశ్ దయాల్ (బి)భువనేశ్వర్ కుమార్ 8, అజ్మతుల్లా (సి)మనోజ్ (బి)యశ్ దయాల్ 1, జేమీసన్ (నాటౌట్) 0, అదనం 11. (20 ఓవర్లలో 7వికెట్ల నష్టానికి) 184పరుగులు. **వికెట్ల పతనం:** 1/43, 2/72, 3/79, 4/98, 5/136, 6/142, 7/145 **బౌలింగ్:** భువనేశ్వర్ కుమార్ 4-0-38-2, యశ్ దయాల్ 3-0-18-1, హేజిల్‌వుడ్ 4-0-54-1, కృనాల్ పాండ్యా 4-0-17-2, సుయాశ్ శర్మ 2-0-19-0, షెఫర్డ్ 3-0-30-1.

అట్టహాసంగా ముగింపు వేడుకలు

ఐపిఎల్ 2025 సీజన్ ముగింపు వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఫైనల్ మ్యాచ్‌కు ముందు జరిగిన ఈ వేడుకల సందర్భంగా స్టేడియం మొత్తం త్రివర్ణ శోభితమైంది. 'ఆపరేషన్ సిందూర్'కు ప్రతీకగా గగనతలంపై వైమానిక దళాలు మువ్వన్నెల జెండాను ప్రదర్శిస్తూ అభిమానుల్లో జోష్ నింపాయి. స్వరమాంత్రికుడు శంకర్ మహదేవన్ బృందం దేశభక్తి పాటలతో స్టేడియాన్ని హోరెత్తించారు. మహదేవన్, ఆయన కుమారులు భారత సైనికుల కీర్తిని చాటే గేయాలను ఆలపిస్తూ ఫ్యాన్స్‌ను ఫిదా చేశారు. నృత్యకారులు త్రివర్ణ దుస్తులు ధరించా రు. మరోవైపు గ్యాలరీలో కూర్చున్న అభిమానులు సైతం జాతీయ పతాకాన్ని చేతబూని.. జైహింద్, జైభారత్ నినాదాలతో సందడి చేశారు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68